ఆదివారం సంచిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
24-7-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 174, పేజీలు : 10+4 వెల : 6.50


మణిపూర్ ఘటనలో ఆరో నిందితుని అరెస్టు 5లో

కొండచరియలు విరిగిపడి 27 మంది మృతి

# ఇక భారీగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు



## ● సౌర విద్యుత్ కేంద్రాలలో పెట్టుబడులకు ముందుకు వస్తున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ● పవన విద్యుత్‌కు కూడా ప్రోత్సాహం : సిఎం జగన్

**విజయవాడ, జులై, 23,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగానికి అవసరమైన విద్యుత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏపీలో భారీ సూర్యరశ్మి ఆధారిత సోలార్ ఎనర్జీ ఉత్పాదక ప్లాంట్లును ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.ఇందులో భాగంగా 10వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేస్తుంది.అంతేకాకుండా జాతీయ,అంతర్జాతీయ స్థాయి ఉత్పాదక పరిశ్రమలకు రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశం కల్పిస్తుంది. ఆ దిశలో ముందుకు వస్తున్న పలు కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది.దీంతో పాటు గాలి ఆధారిత విద్యుత్తు ఉత్పాదక ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుంది. ప్రభుత్వం వ్యవసాయరంగానికి తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును నిరాటంకంగా అందజేస్తోంది.

ఈ క్రమంలో విద్యుత్తు ఉత్పత్తికి అవసరమైన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్ ప్రకటించారు. ఇదే సందర్భంలో డోమెస్టిక్ అవసరాలకు విద్యుత్తు అందించడానికి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. విద్యుత్తు సరఫరాతో పాటుగా వ్యవసాయరంగానికి పలు సదుపాయాలు, రైతులకు అవసరతలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు భరోసా కేంద్రాలతో పాటుగా వారికి మార్కెటింగ్,యాంత్రీకరణంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్ల బిగింపు, రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు.క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు,గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు.

వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు.దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిది గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు, ఆతరువాత రైతులు అదేనగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు.ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారం పడదన్నారు. ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు. నాణ్యమైన విద్యుత్తునుపగటిపూట తొమ్మిది గంటల పాటు సరఫరా చేయడానికే మీటర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు ముఖ్యంగా రైతులకు మెసెజ్ క్లియరుగాఉండాలన్నారు.ఎక్కడా అపోహలకుఅవకాశం ఇవ్వకూడదన్నారు. ట్రాన్స్ ≫2



కృష్ణానదికి వచ్చి చేరుతున్న వరద నీరు

# కృష్ణకు భారీగా వరద

## ప్రకాశం బ్యారేజి 17 గేట్లు కొంత మేర ఎత్తివేత

## పంటకాల్వలకు నీరు విడుదల

**విజయవాడ, జులై23,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణానదికి వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది. ఆంధ్రా, తెలంగాణా ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వరద నీరు భారీగా దిగువకు తరలివస్తుంది.దాంతో కృష్ణానది పరవళ్లు తొక్కుతుంది.విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్దకు వరద నీటి ప్రవాహం క్రమంగా వచ్చి చేరుతుంది.వరద ఉధృతి అధికంగా లేనప్పటికి ఆనకట్ట గేట్లు కొంత మేరకు ఎత్తి దిగువకు వదులుతున్నారు.దిగువకు నీరు వదులుతున్న నదిలో అంత ఉధృతి కన్పించడంలేదు. బ్యారేజీకి ఎగువన వానలకు పొంగుతున్న వాగులు,వంకలు, కట్టలేరు, మున్నేరు. పాలేరు, వైరా ఉపనదుల నుంచి వచ్చి కలుస్తున్న వరద నీటితో నది ఉప్పొంగుతుంది.ఇదే సందర్భంలో ప్రకాశం బ్యారేజీకి ≫2



# అవసరమైతే స్వతంత్రంగా పోటీ

## -సుభాష్ చంద్రబోస్

**రామచంద్రాపురం,జులై 23, ప్రభాతవార్త :** గత ముప్పైఏళ్లుగా తన విజయంలో భాగం పంచుకుంటూ, తన వెంట ఉండే పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే సహించనని, వైఎస్సార్సీ అధిష్ఠానం సహకరించకపోతే రామచంద్రాపురం నియోజకవర్గంలో స్వతంత్రంగానే పోటీ చేసేందుకు వెనుకాడనని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తేల్చిచెప్పారు. వైఎస్సార్సీ ఆవిర్భావం నుండి తన వెంట ఉన్న పార్టీ కేడర్‌ను మంత్రి వేణుగోపాలకృష్ణ నాలుగేళ్లుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బోస్ ఆగ్రహం వ్యక్తం చేసారు.మంత్రి వేణు,రాజ్యసభ సభ్యుడు బోస్‌ల మధ్య సఖ్యత కుదిర్చేందుకు సిఎం జగన్మోహన్‌రెడ్డి చేసిన ప్రయత్నాలకు సహకరించనని చెప్పానన్నారు. పార్టీ శ్రేణులతో మంత్రి వేణు ఎన్ని రోజులు ≫2



కృష్ణాయపాలెం, వెంకటపాలెంలో సిఎం పర్యటన ఏర్పాట్లను ఆదివారం పరిశీలించిన మంత్రులు ఆదిమూలపు సురేష్, రజనీ,జోగి రమేష్, చిత్రంలో కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు

# సిఆర్‌డిఎ పరిధిలో పేదలకు ఇళ్ల నిర్మాణం

## నేడు సిఎం శంకుస్థాపన

## కృష్ణాయపాలెం, వెంకటపాలెం గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తి: మంత్రి ఆదిమూలపు

**అమరావతి,జూలై 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఆర్డీఏ పరిధిలో పేదలందరికీ ఇళ్ల పథకం లేఅవుట్లలో సిఎం జగన్‌మోహన్ రెడ్డి ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, బహిరంగ సభ కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం మంత్రులు ఆదిమూలపు సురేష్, విడదల రజనీ, జోగి రమేష్, బాపట్ల ఎంపి నందిగం సురేష్, సిఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, రాష్ట్ర గృహనిర్మాణ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీషా, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ పరిశీలించారు. తుళ్లూరు మండలం వెంకటపాలెంలో సిఎం బహిరంగ సభావేదిక, గ్యాలరీల నిర్మాణాలను పరిశీలించి, ఇతర ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.. మంగళగిరి మండలంలోని కృష్ణాయపాలెం లేఅవుట్ 3లోఇళ్ల శంకుస్థాపనకు సంబంధించి సిఎం ఆవిష్కరించనున్న పైలాన్, లేఅవుట్‌లో ≫2

# సంక్షేమం, అభివృద్ధి ప్రధాన లక్ష్యం



## ప్రత్యేక హోదా విషయంలో బిజెపి స్పష్టమైన వైఖరితో ఉంది

## రాయలసీమ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నాం

## పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

**ప్రొద్దుటూరు జులై 23, ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో అందరికీ సంక్షేమం... అభివృద్ధే భారతీయ జనతాపార్టీ ప్రధాన లక్ష్యమని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఆదివారం రాయలసీమ పరిధిలోని ఏడు జిల్లాల ప్రతినిధులతో ప్రొద్దుటూరులో ఏర్పాటు చేసిన బిజెపి జోనల్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నందమూరి తారక రామారావు రాయలసీమ ప్రాంతం నుండే ఎన్నికల శంఖారావం పూరించిన సంగతి గుర్తు చేశారు. రాయలసీమ ప్రాంతం ఎంతో వెనుకబడి ఉందనీ, కర్మభూమిగా భావిస్తున్నానని అన్నారు.

కేంద్రప్రభుత్వం ఇస్తున్న సంక్షేమం, సహకారం రాష్ట్రంలో అన్ని వర్గాలకు చేరుతుందా లేదా అన్న దానిపై బిజెపి శ్రేణులు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. దేశంలో 4 కోట్ల మందికి ఇళ్లులు మంజూరుచేస్తే ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే 22లక్షల మందికి మంజూరు చేశామని చెప్పారు. ప్రతి ఇంటి నిర్మాణానికి లక్షా 80వేలు కేంద్రం అందిస్తుందనీ, ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇళ్లులు నిర్మించిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో మద్య నిషేధం దశలవారీగా చేస్తానన్న ముఖ్యమంత్రి అదే మద్యాన్ని తమ జేబులు నింపుకునేందుకు మాధ్యమంగా వాడుకోవడం శోచనీయమని చెప్పారు. రాష్ట్రంలోని మైనింగ్ యజమానులను రకరకాల కేసులతో వేధిస్తూ వారికి అనుకూలమైన వారికి మైనింగ్‌లను కేటాయిస్తూ ఆదాయ వనరుగా మార్చుకోవడం ఆమోద యోగ్యం కాదని తెలిపారు. 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీ సర్పంచులకు నిధులను మంజూరు చేస్తే వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం పక్కదోవ పట్టించడం సరికాదన్నారు. దీని వల్ల సర్పంచులు ఎలాంటి అభివృద్ధి చేయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితి నెలకొందో అర్థమవుతుందని తెలిపారు.

పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీలోని తూములను వెడల్పు చేయడం, గాలేరు నగరి హంద్రీనీవా వెలుగొండ ప్రాజెక్టుల మరమ్మతులు చేయడం, గుండ్రేవుల ప్రాజెక్టు, సిద్ధేశ్వరం అలుగు, వేదవతి బ్యారేజీ రాయలసీమ ప్రాంత ప్రజల చిరకాల కల అని వీటిని కూడా నిర్వర్తించే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేకపోవడం బాధాకరమనిచెప్పారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం కింద నిధులు మంజూరుచేసినా అక్కడ పనులు 18శాతం జరగడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీని నిర్మిస్తామని చెబితే లేదు రాష్ట్ర ప్రభుత్వమే నిర్మిస్తుందని ప్రగల్భాలు పలికి యువతకు ఉద్యోగ ఉపాధి ≫2

# హీరో బ్యానర్ కడుతూ విద్యుద్ఘాతానికి ఇద్దరు యువకులు మృతి

## పల్నాడు జిల్లాలో విషాదం

**నరసరావుపేట (పల్నాడుజిల్లా), జూలై 23 ప్రభాతవార్త :** మండలంలోని కోటప్పకొండ వద్ద ఉన్న యక్కలవారిపాలెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. సినీహీరో సూర్య పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ బ్యానర్ కడుతున్న ముగ్గురు యువకులు విద్యుద్ఘాతానికి గురయ్యారు. వీరిలో ఇరువురు మృతిచెందగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. కట్టుబడివారిపాలెం గ్రామానికి చెందిన నక్కా వెంకటేష్ (19), జె.పంగులూరు గ్రామానికి చెందిన పాలూరి సాయి (20) మృతిచెందారు. మృతిచెందిన విద్యార్థులు డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. కాగా జె.పంగులూరు గ్రామానికి చెందిన సాయి ఒక్కడే కుమారుడు కావడం, తండ్రి సైతం లేకపోవడంతో విద్యార్థి తల్లితోపాటు వారి కుటుంబసభ్యులు విషాదంలో ఉన్నారు. తమ కుమారుడు చదువుకొని తమను బాగా చూసుకుంటాడని ఆశించామని తల్లి వాపోయింది. అదే విధంగా నక్కా వెంకటేష్ కళాశాలలో ఉత్సాహంగా ఉండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఈ వ్యవహారానికి సంబంధించి కొందరు ప్రజా సంఘాల నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కళాశాలల యాజమాన్యాలు న్యాయం చేయాలంటూ కార్యక్రమంలో నాయకులు డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనపై ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పందించారు. మృతి చెందిన కుటుంబాల వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విద్యార్థుల మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# కొత్తగా 'బిసివైపి' ఆవిర్భావం

## రాష్ట్రానికి పట్టిన గ్రహణాన్ని వదిలించడానికే కొత్తపార్టీ

## ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట ప్రజా సింహాగర్జన

## భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన లక్షలాది మంది జనం

## -బోడే రామచంద్రయాదవ్



పార్టీ ఆవిర్భావ సభలో ప్రసంగిస్తున్న పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్

**మంగళగిరి, జులై 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో దశాబ్దాలుగా పట్టిన పీడ వదిలించేందుకు జూలై 23వ తేది రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని రామచంద్రయాదవ్ అన్నారు.ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట ఆదివారం సాయంత్రం ప్రజా సింహాగర్జన బహిరంగ సభ నిర్వహించారు.పారిశ్రామికవేత్త పుంగనూరుకు చెందిన బోడే రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భారత చైతన్య యువజన పార్టీగా నామకరణం చేసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం రామచంద్రయాదవ్ మాట్లాడుతూ ఘనచరిత్ర ఉన్న ఆంధ్రరాష్ట్రం ఏస్థితిలో ఉంది. రాష్ట్రంలో రైతులు, యువకులు, మహిళల పరిస్థితి ఎలా ఉంది.ఎలా ఇబ్బందులు పడుతున్నారు.రైతుల వలసలు పెరిగి ఆత్మహత్యలు పెరిగాయి.పార్టీలు వస్తున్నాయి,నాయకులు వస్తున్నారు కానీ రైతుల వలసలు ఆపే పరిస్థితులు పాలకులు లేరని ఆవేదన వ్యక్తంచేశారు.రైతులు నీటి ప్రాజెక్టు పేర్లు వేలకోట్ల దోపిడి చేస్తున్నారని ఆరోపించారు.ఎర్రచందనం దోపిడి జరుగుతుందన్నారు.దీర్ఘకాలం రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్,టిడిపి పార్టీలు రాష్ట్రానికి చేసింది కానీ శూన్యం అన్నారు.విజయవాడ,గుంటూరు నగరాల మధ్య రాజధాని అభివృద్ధిచేసే అవకాశం ఉన్న టిడిపి తన సొంత సామాజిక వర్గ అభివృద్ధి కోసం టిడిపి పనిచేసిందని ఆరోపించారు. వైఎస్సార్సీ ≫2



# ఇక తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీలు!

## బ్రహ్మోత్సవాలకు ముందే భక్తులకు ఊరట

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలకొండపై భక్తులు ట్యాక్సీడ్రైవర్ల చేతిలో నిలువుదోపిడీకి గురికాకుండా చర్యలు తీసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం చర్యలు చేపడుతోంది. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తిరుమల యాత్ర చేస్తున్న భక్తులు తిరుమలకు చేరుకోవడానికి, తిరుమలలో పలుప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీడ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చయితే తిరుగుప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధికశాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. దేశవిదేశాలనుంచి తిరుమలకు వస్తున్న భక్తులు ఎక్కువశాతం మంది తిరుపతిలో ప్రైవేట్ ట్యాక్సీలను ఆశ్రయిస్తుంటారు. ఇంకా 20శాతంమంది వరకు భక్తులు దేశంనలుమూలల నుండి తిరుమలకు తమ తమ సొంత వాహానాల్లో వస్తున్నట్లు తెలుస్తోంది. మరో 10శాతంమంది భక్తులు రైళ్లు, బస్సుల్లో తిరుపతికి చేరుకున్న తరువాత వారివారి స్థోమత, వీలునుబట్టి ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడుతున్నారు. దాదాపు 40శాతంమంది యాత్రికులు తిరుపతి-తిరుమల,తిరుమల-తిరుపతి మధ్య ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నట్లు అంచనా. ఈ లెక్కన బస్సుల్లో తిరుమలకు చేరుకున్న భక్తులు బాలాజీ ప్రధాన ఆర్టీసి బస్టాండ్, ఆలయం సమీపంలోని రాంభగీచా బస్టాండ్‌ల నుంచి అద్దె గదుల కోసం సిఆర్ఓ, పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి విచారణ కార్యాలయాలకు చేరుకోవాలంటే ఉచిత బస్సులు నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలను వినియోగిస్తుంటారు. ఇక బసచేసిన కాటేజీ ప్రాంతాల నుంచి ఇష్టదైవమ్ గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం.

ఈ నేపథ్యంలో తిరుమలలో ఏకంగా ఒక భక్తునికి 50రూపాయలు లెక్కన జీపు,కార్లు,ఇతరత్రా వాహానాల్లో 200 రూపాయల నుండి 500 రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారనేది భక్తుల ఫిర్యాదులు. ఉచిత బస్సులు (ధర్మరథాలు) తిరుగుతున్నా చాలా వరకు భక్తులకు అందూబాటులో ఉండవనేది ఆరోపణలు. ఇక తిరుమల నుంచి తిరుపతికి ఆర్టీసి బస్సుల్లో 90 రూపాయలు టిక్కెట్ వసూలుచేస్తున్నారు. విద్యుత్ ఆర్టీసి బస్సుల్లో 100 రూపాయలు టిక్కెట్ ధరగా నిర్ణయించారు. బస్టాండుల్లో దిగితే భక్తులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ట్యాక్సీలపైనే ఆధారపడాల్సి వస్తుంది.

**ధరల నియంత్రణకే ప్రీపెయిడ్‌ట్యాక్సీలు!:** తిరుమల కొండపై భక్తులు గదులు పొందడానికి విచారణ కార్యాలయాల వద్దకు వెళ్ళాలన్నా, దర్శనానికి చేరుకోవాలన్నా ప్రైవేట్ ట్యాక్సీలే .భక్తులకు సేవల పేరుతో,బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా 4వేల వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలోనే 1,500వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి. ఇక తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం,శ్రీవారిపాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతు ≫2

# మరోసారి ఢిల్లీకి 'యమున' ముప్పు 5లో



ఆదివారం బాలగంగాధర తిలక్ జయంతి సందర్భంగా పార్లమెంట్ హౌస్‌లోని ఆయన చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా తదితరులు

# కొత్తగా 'బిసివైపి' ఆవిర్భావం

≫ఆవిర్భావమే దౌర్భగ్యం కాగా, 2019లో రాక్షస పరిపాలనకు ప్రజలు మద్దతు ఇవ్వడం బాధాకరం అన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో రాక్షస పాలనను ప్రజలు అనుభవిస్తున్నారు. దుర్మార్గపు దోపిడి, దౌర్జన్యపు ప్రభుత్వం అని తీవ్రంగా దుయ్యబట్టారు. హత్యలు, మానభంగాలు, పెరిగిపోగా ప్రభుత్వ భూములు దోచుకుంటున్నారు.

**లిక్కర్ స్కామ్ ప్రభుత్వం:**

ఇసుక, లిక్కర్ పేరు చెప్పి దోచుకుంటున్నారు. రాష్ట్రంలో ఇసుక తర్వాత లిక్కర్ స్కామ్ ప్రధాన మైందన్నారు. లిక్కర్ స్కామ్ నగదు తాడేపల్లి లోని సిఎం నివాసానికి వెళ్తుందని ఆరోపించారు. సినిమా రిలీజ్‌కు 20శాతం కమీషన్ కప్పం కట్టాల్సి న దారు ణమైన పరిస్థితులు నెలకొనా న్నయని ఆరోపించారు. బిసి ఎస్సీ, ఎస్టీ మైనార్టీల అభివృద్ధి జరగాలంటే దోపిడి కుటుంబ, హత్య, వెన్నుపోటు రాజకీయ పార్టీలకు చరమగీతం పాడాల్సి న అవసరం ఉంద న్నారు. జూలై 23వ తేది రాష్ట్ర చరిత్రలో నిలిచి పోతుందన్నారు. పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ పార్టీ ద్వారా చేపట్టే కార్యా చరణ, మ్యానిఫెస్టోను తెలియజేశారు. రాష్ట్ర ప్రజలకు, ఆరోగ్యవైద్య పరీక్షలు నిర్వహించడం, యువతకు ఉచిత విద్య, ఉపాధి కల్పించేందుకు బిసివైపి పనిచేస్తుందన్నారు. కుల, మత, రాజకీ యాలకు అతీతంగా ప్రైవేటు వైద్య ఆరోగ్య రంగా లను ఒకత్రాటి కిందకు తీసుకొచ్చి ఉచిత వైద్యం అందించేందుకు పార్టీ తీసుకుంటుందన్నారు. యువతకు ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగభృతి రూ.2500లు ఇస్తామని ప్రకటించారు. త్వరలో విజయవాడ ప్రాంతంలో 500కంపెనీలతో 50వేల మంది యువతకు ఉపాధికి మెగా జాబ్ మేళా నిర్వహిస్తామని ప్రకటించారు. ఉచిత వైద్యం, విద్యా, రైతులకు రుణమాఫీ, కౌలు రైతులకు మేలు చేసేలా కొన్ని పథకాలను ప్రకటించారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి, యువతీ యువకు లకు ఉద్యోగ అవకాశాలు కల్పించ డమే లక్ష్యంగా తమపార్టీ పని చేస్తుందని చెప్పారు.

# ప్రధాన లక్ష్యం

≫అవకాశాలు కోల్పయేలా యువతను మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో బిజెపి బలోపే తానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారన్న ప్రశ్నకు ఆమె సమాధానం దాటవేశారు. బిజెపి కార్యకర్తలను ఏకం చేసి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రణాళిక రూపొందించి రాబోయే ఎన్నికలోల నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతామని ఆమె తెలిపారు. దేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, ఎంపీ సిఎం రమేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివ నారాయణ, రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్ణాటక ఎల్లారెడ్డి జిల్లా ఉపా ధ్యక్షుడు గొర్రెశ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు.

# భారీగా వరద

≫వరదనీరు క్రమంగా పెరుగుతుంది. ప్రకాశం బ్యారేజీ రిజర్వాయర్ దగ్గరకు కీసర మున్నేటి నుంచి 18,939 క్యూసెక్కుల నీరు తరలివస్తుంది. బ్యారేజీకి నీటి ప్రవాహం పెరిగే అవకాశాలుం డటంతో నేటి తెల్లవారు జాము సమయానికి 17గేట్లును ఇరిగేషన్ అదికారులు కొంత మేరకు పైకి ఎత్తారు. దిగువకు బ్యారేజీ నుంచి 11,760 క్యూసె క్కుల నీటిని విడుదల చేయడంతో పాటుగా కృష్ణా డెల్టా పరిధిలోని పంట కాల్వలకు 5510 క్యూసె క్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరో వైపు పులిచింతల రిజర్వాయర్‌లో నీటిని నిల్వలు పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటు న్నారు. కృష్ణా నదికి వరద నీరు చేరుతుండటంతో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వారిని అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఇప్పటికి దిగువ ప్రాంతాలపై వరద ఉధృతి ప్రభావం పెద్దగా లేదు, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పేర్రీ, విజయవాడ వద్ద ఘాట్‌ల వద్దకు జనాన్ని అనుమతించడం లేదు. భవానీ ద్వీపానికి బోట్లు నిలిపివేసారు. కృష్ణానదిలోకి రామన్నపేట, కాసరబాదా ప్రాంతాల్లో వరద బాగా ఉండటంతో తీరంలో ఉండే జాలర్లను అధికారులు సురక్షిత ప్రాంతాలకు పంపించారు. చేపలు పట్టేందుకు మత్స్యకారులను వేటకు వెళ్లేందుకు అధికారులు అనుమతించడం లేదు.

# స్వతంత్రంగా పోటీ

≫నటిస్తారని బోస్ ప్రశ్నించారు. రామచంద్రా పురంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశానికి తనను, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను పిలవొద్దని మంత్రి వేణు చెప్పిన నాడే, వచ్చే ఎన్నికల్లో రామచంద్రాపురంలో మంత్రి వేణు వైఎస్సార్సీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తే అతనిపై తాను గాని, తన కుమారుడుగాని స్వతంత్రంగానే పోటీ చేయాలని నిర్ణయించుకున్నానని బోస్ తెలిపారు. మంత్రి వేణు వ్యవహార శైలిపై సుబాష్ చంద్రబోస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. తనవెంటే పార్టీ కార్యకర్తలను, నాయకులను మంత్రి వేణు సమక్షం లోనే దాడి చేయడం సబబుగా లేదని, ఇలాంటి పనులు చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. పార్టీ కార్యకర్తల శ్రేయస్సే తనకు ముఖ్యమని, అవసరమైతే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని సుభాష్ చంద్రబోస్ తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డితో పాటు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనను ఆదరించారని బోస్ తెలిపారు.





శ్రీరాముని ఆలయం భూమిపూజలో పాల్గొన్న మంత్రాలయ పీఠాధిపతిసుబుధేంద్రతీర్థ స్వామి, టిజి వెంకటేష్ తదితరులు. 108 అడుగుల శ్రీరాముని విగ్రహం నమూనా

# మంత్రాలయంలో భారీగా శ్రీరాముని విగ్రహం

## వర్చువల్‌గా భూమిపూజ చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**మంత్రాలయం, జులై 23, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో మరో కలికితురాయి వచ్చిచేరింది. ప్రపంచంలోనే అతి ఎత్తయిన 108 అడుగుల శ్రీ రాముని పంచలోహ విగ్రహ నిర్మాణానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదివారం వర్చువల్‌గా ప్రారంభించారు. సుమారు రూ.300 కోట్లతో ఈ పంచలోహ శ్రీరాముని విగ్రహాన్ని నిర్మించనున్నారు. రెండేళ్ళ కాలంలో ఈ విగ్రహ నిర్మాణం పూర్తి చేస్తారు. అనంతరం ఈ విగ్రహాన్ని ప్రతిష్టాపన చేస్తారు. ఈ విగ్రహానికి ముందు భాగంలో రామాలయం నిర్మిస్తారు. మంత్రా లయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి కిలోమీటర్ దూరంలో సుమారు పది ఎకరముల విస్తీర్ణంలో ఈ ఆలయాన్ని నిర్మిస్తారు. భక్తుల కొంగుబంగారంగా విరజిల్లుతున్న శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధ్యదైవం శ్రీ రాముడు అయినందున శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్రతీర్థులు శ్రీ రాముని విగ్రహ నిర్మాణానికి పది ఎకరముల స్థలాన్ని కేటాయించారు.

జైశ్రీరామ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాము, శ్రీధర్‌ల ఆధ్వర్యంలో ఈ శ్రీరాముని విగ్రహాన్ని నిర్మించనున్నారు. అంతకుముందు శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విగ్రహ నిర్మాణానికి పునాదిరాయి వేసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖమంత్రి గుమ్మనూరు జయరాం, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు, వైసిపి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇక భారీగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు

≫ఫార్మర్లు, మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మనం ఒక పని చేసామంటే అది కచ్చితంగా అమలు కావాలన్నారు. మన కార్యక్రమంలో నాణ్యాత ప్రమాణాలతో కూడిన ప్రయోజనం అత్యవసరమన్నారు. మీటర్లు, ట్రాన్స్ ఫోర్మర్ల ఏర్పాటుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు. అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజెన్సీ (ఇఇఎస్‌ఎల్)తో మాట్లాడాలన్నారు. రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కలి ్పంచాలన్నారు. అదే విధంగా కెపాసిటర్లు కుడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. రైతులకు గత ప్రభుత ్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెలి ్లంచిందన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు, నాలుగ దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. వ్యవసాయ రంగానికి అపరిమితంగా నిధులు కేటాయించే దిశలో ప్రభుత్వం కీలక కార్యాచరణ చేపట్టింది. పంటల సాగుకు పెట్ ్టబడిని పెట్టడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వమే గిట్టుబాటు ధరను కల్పిస్తోంది. ఆ దిశలో రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడిని మూడు విడుతల అందిస్తు ప్రభుత్వం ఆర్బీకేల దా ్వరా పలు సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.

# పేదలకు ఇళ్ల నిర్మాణం

≫నిర్మించనున్న సామాజిక మౌలిక సౌకార్యాల భవనాల శంకుస్థాపన శిలాఫలకం, మోడల్ హౌస్, ఇంటి నిర్మాణాలకు భూమి పూజ చేసే ప్లాట్, మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించి ట్యాంక్‌బండ్, హెలిప్యాడ్ వద్ద ఏర్పాటు పనులను పరిశీలించి అధికారులతో చర్చించి సూచనలు అందించారు.. ఈసందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్ సిఆర్డీఏ పరిధిలో పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా 25 లేఅవుట్‌లలో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన దాదాపు 50వేల మందికి ఇళ్లపట్టాలు పంపిణీ చేసిన సమయంలో లబ్దిదారులకు మాట ఇచ్చిన ప్రకారం సోమవారం ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. కృష్ణాయపాలెం లేఅవుట్‌లో సిఎం జగన్ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజతోపాటు, సామాజిక మౌలిక వసతులకు సంబంధించి అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, డిజిటల్ లైబ్రరీ, ఈహెల్త్ సెంటర్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. గ్రీన్ సోషల్ ఫారెస్ట్‌లో భాగంగా లేఅవుట్‌లో అభివృద్ధి చేసిన చెరువు వద్ద, ఇతర ప్రాంతాల్లో 30 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించటం జరుగుతుందన్నారు. సిఆర్డీఏ పరిధిలోని 25 లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలను అతిత్వరలోనే పూర్తిచేసేందుకు అత్యంత నాణ్యత ప్రమాణాలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానమైన షేర్‌వాల్ టెక్నాలజీతో ఇళ్లను శరవేగంగా నిర్మించేందుక ప్రణాళికలు రూపొందించటం జరిగిందన్నారు. సిఆర్డీఏ పరిధిలోని దాదాపు 35వేల వరకు ఇళ్లు షేర్ వాల్ టెక్నాలజీతోనే నిర్మించటం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికీ నీరు, విద్యుత్ సౌకర్యంతోపాటు పూర్తిస్థాయిలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేసిన గేటడ్ కమ్యూనిటీలుగా లేఅవుట్‌లను ఆరునెలల్లో తీర్చిదిద్దటం జరుగుతుందన్నారు. సీఆర్డీఏ పరిధిలో పేదలు నివసించటానికి వీలులేదని ఎందరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా బలమైన సంకల్పంతో పనిచేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు మంచి చేయాలన్న ఆశయం తప్పక విజయం సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిఆర్డీఏ అడిషినల్ కమిషనర్ అలీంబాషా, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డ్వామా పిడి యుగంధర్ కుమార్, హౌసింగ్ పిడి వేణుగోపాల్, ఎంటిఎంసి కమిషనర్ శారద పాల్గొన్నారు.

# ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నిలకడగా గోదావరి వరద

**ధవళేశ్వరం, జులై 23, (ప్రభాతవార్త):** అఖండ గోదావరి నది ఉధృతి ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నిలకడగా 10.10 అడుగుల వద్ద స్థిరంగా కొనసాగుతోంది. నిన్న శనివారం సాయంత్రం నుంచి ఆదివారం సాయంత్రం 6గంటల వరకు కూడా ఇదేవిధంగా నీటి ఉధృతి కొనసాగుతూ వస్తుంది. నది ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, పేరూరు, దుమ్ముగూడెంలలో, గత 24 గంటలు ఒక అర మీటరు వరకు నెమ్మది, నెమ్మదిగా పెరుగుతూ వచ్చిన వరద ఆదివారం మద్యాహ్నం నుంచి తగ్గుతూ వస్తుంది. భద్రాచలం వద్ద శనివారం ఉదయం నుంచి కాస్తంత నెమ్మదిగా పెరుగుతూ ఆదివారం ఉదయం నాలుగు గంటల సమయానికి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగులకు పెరిగింది. అనంతరం ఆదివారం ఉదయం 10గంటల నుంచి తగ్గుతూ వస్తో ంది. సాయంత్రం 6గంటలకు 40 అడుగులకు చేరుకుంది. ఎనిమిది లక్షల ఏడువేల. 047 క్యూసెక్కులు వరద నేరుగా సముద్రంలోకి ప్రవహిస్తోంది. ఆదివారం సాయంత్రం తగ్గుతూ వచ్చింది. గోదావరి నది ఎగువ ప్రాంతాలైన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో గరిష్ట నీటిమట్టం 10.90 అడుగులు కాగా ప్రస్తుతం 8.20 అడుగులుగా ఉంది. అలాగే నిజాంసాగర్‌లో పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 17.80 టిఎంసిలు కాగా 11 టిఎంసిలే ఉంది. ఇదేకాకుండా ఎల్లంపల్లి, సింగూరు, ప్రాజెక్టులకు వరద వచ్చి చేరుతోంది. ఈ ప్రాజెక్టులు ఇంకా పూర్తిగా నిండక పోవడంతో చాలా వరకు వరద ఈ ప్రాజెక్టులలోకి వెళ్తుంది. గోదావరి ఉపనదులు ప్రాణహిత, ఇంద్రావతి, శబరి, మంజీరా వార్ధా ఉపనదులకు వరద తగ్గిపోవడంతో అఖండ గోదావరి నదిలోకి ఉపనదుల ప్రవాహం తగ్గిపోయింది. గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో కూడా ఉపరితల ఆవర్తనం ప్రభావం లేకపోవడంతో వర్షాభావ పరిస్థితుల వల్ల గోదావరికి ఎగువ ప్రాంతాల్లో కనిపించిన స్వల్ప వరద ఉధృతి దిగువ బ్యారేజ్ వద్ద కనిపించడం లేదు.

# తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీలు!

≫న్నారు. ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ 120 రూపాయలుగా నిర్ణయించారు. ట్యాక్సీడ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి 150 రూపాయలు వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500నుండి 2వేల రూపాయల వరకు అద్దె వసూలుచేస్తుంటారు. ఇక తిరుమల నుండి తిరుపతికి ఒక్కో భక్తునికి 110 రూపాయలు ఛార్జీలెక్కన ఐదుమంది, ఆరుమంది, పదిమంది వరకు ప్రయాణించే వారికి ట్యాక్సీల ధరలు వసూలుచేస్తున్నారు. ఇవన్నీ కూడా భక్తులకు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్‌సెంటర్‌కు, తిరుపతి జిల్లా పోలీసు అధికారులకు అందాయి. దీనిపై రెండు విభాగాలు కూలంకుషంగా చర్చించి త్వరలోనే భక్తులకు ఇతోధికంగా సేవలందించేందుకు తిరుమలకొండపై "ప్రీపెయిడ్ ట్యాక్సీ"లు నడిపే దిశగా ఆలోచన చేశారు. ఇందుకు త్వరలోనే టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చొరవతో టిటిడి విజిలెన్స్, తిరుమల ట్రాఫిక్, రవాణా విభాగం అధికారులు ట్యాక్సీ యజమానులు, డ్రైవర్ల సంఘం నాయకులతో సమావేశమై ధరలు నిర్ణయించనున్నారు. ఇప్పటికే తిరుపతి నగరంలో తిరుపతి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్ద 'ప్రీపెయిడ్ ట్యాక్సీ' స్టాండ్‌లు విజయవంతంగా నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇదే తరహాలో రానున్న బ్రహ్మోత్సవాలలోపు కొండపై ప్రీపెయిడ్ ట్యాక్సీలు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

# పొంగిపొర్లుతున్న పెన్‌గంగ

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పెన్‌గంగా ఉగ్రరూపం దాల్చింది. జైనథ్ మండలం డోలారా వద్ద రహదారిని ఉంచెత్తింది. తెలంగాణ నుంచి మహారాష్ట్రకి రాకపోకలు స్థంభించాయి. పెన్‌గంగా వరదనీరు 50 అడుగులు ఎత్తున ఉన్న వంతెనను తాకి ప్రవహిస్తోంది.

దీంతో 44వ నెంబర్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. వరద ఉధృతి తగ్గిన తర్వాత మహా రాష్ట్ర తెలంగాణ రాష్ట్రాలమధ్య రాకపోకలు పున రుద్ధరిస్తామని అధి కారులు తెలిపారు. పెన్‌గంగా ఉధృతికి భీంపూర్, జైనథ్, బేలమండలానికి చెందిన 10 గ్రామాలు జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వేల ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. రాకపో కలు నిలిపి వేయడంతో అంతరాష్ట్ర టోల్‌ప్లాజా పిప్పర్‌వాడ వద్ద దాదాపు 20 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ టోల్‌ప్లాజా ఊరికి దూరంగా ఉండడం, రాకపోకలు స్థంభించడంతో ప్రయాణీ కులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. భోజనం చేద్దామన్న సరైన హోటళ్లు అందు బాటులో లేవు.

## వారం - వర్జ్యం

**24-7-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
షష్ఠి ఉ.08-52; హస్త సా.06-32
వర్జ్యం రా.02-59 ల 04-40
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సంయమనంతో ఉండండి.

**మిథునం:** గౌరవ మర్యాదలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి.

**కర్కాటకం:** పనుల్లో వ్యతిరేకతలుంటాయి. అకారణంగా ఆందోళన చెందుతారు.

**సింహం:** దూర ప్రాంత ప్రయాణ సూచన లున్నాయి. సంతానాభివృద్ధి తృప్తికరం.

**కన్య:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** విద్యార్థులకు అధిక శ్రమ. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెరుగు తుంది. ప్రముఖులను సందర్శిస్తారు.

**ధనుస్సు:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** ఉద్యోగం లభిస్తుంది. వాహన యోగం. మానసిక వత్తిడికి లోనవుతారు.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు.

**మీనం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంగా ఎదుర్కొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:23/07/23

| DAY - SINGAM SERIES Dr No:196 | DAY - KUIL SERIES Dr No:196 |
|---|---|
| 1st Prize Rs.100000/- 152185 | 1st Prize Rs.100000/- 631504 |
| 2nd Prize Rs.7000/- 54590 | 2nd Prize Rs.7000/- 97236 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05264 10414 11824 26631 33247 | 04852 10494 11966 13031 22765 |
| 35842 39613 46047 54891 81113 | 33950 36501 43766 70990 99172 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0223 0225 1178 1454 1467 3107 4498 | 0584 3016 3396 5202 5421 6274 7775 |
| 7805 8128 8296 | 8390 8493 8688 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0566 1861 2209 2667 3822 3851 4408 | 0012 0041 0677 1284 1631 1696 3658 |
| 4954 7900 8088 | 7391 8429 8439 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 1571 2905 4345 5812 7497 9151 | 0219 1724 3602 4644 6198 7631 9331 |
| 0187 1617 2949 4359 5897 7507 9245 | 0239 2000 3810 4711 6212 7697 9434 |
| 0214 1679 2976 4634 6003 7548 9341 | 0325 2149 4054 4733 6226 7716 9503 |
| 0366 1735 2995 4915 6094 7631 9380 | 0525 2200 4070 4737 6242 7778 9630 |
| 0386 1775 3025 4922 6108 7654 9385 | |
| 0393 1829 3130 4953 6122 7788 9565 | 0585 2299 4137 4785 6335 7872 9735 |
| 0400 1834 3144 4958 6423 7918 9706 | 0846 2324 4169 4819 6475 8074 9769 |
| 0457 1945 3263 4995 6536 8025 9728 | 0873 2431 4181 5298 6587 8254 9789 |
| 0473 1953 3270 5040 6603 8276 9883 | 0935 2474 4273 5377 6750 8373 9804 |
| 0519 2181 3492 5180 6841 8478 9914 | 0944 2665 4329 5552 6785 8392 9828 |
| 0523 2268 3638 5191 7073 8497 9970 | 0965 2682 4417 5621 6934 8427 9957 |
| 0548 2314 3818 5268 7110 8608 | 1113 2898 4459 5633 7013 8702 |
| 1228 2520 4161 5306 7169 8739 | 1399 3070 4472 5671 7307 8876 |
| 1474 2557 4171 5562 7261 8768 | 1441 3300 4490 6047 7495 8889 |
| 1516 2675 4183 5633 7263 8857 | 1619 3319 4525 6096 7519 8935 |
| 1535 2682 4299 5739 7419 9069 | 1707 3588 4604 6167 7617 9032 |

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:23/07/23

| DAY - ROSA SERIES Dr No:196 | DAY - DEAR SERIES Dr No:196 |
|---|---|
| 1st Prize Rs.100000/- 873926 | 1st Prize Rs.100000/- 326679 |
| 2nd Prize Rs.7000/- 06914 | 2nd Prize Rs.7000/- 49910 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14251 18846 24900 28171 57660 | 05856 22499 41677 44637 55126 |
| 64521 71093 82992 83557 84542 | 56117 66247 78132 83664 92499 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1532 2014 3629 3748 6455 6981 8214 | 1009 1892 2096 4616 5153 5616 7069 |
| 9198 9600 9937 | 8850 9084 9412 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0978 1810 3811 4022 4544 4599 5347 | 0377 0814 1615 3505 3797 3952 4872 |
| 6827 8387 9395 | 5333 6171 6654 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0284 2487 3193 5459 6415 7970 9007 | 0308 2230 3654 5188 6974 7902 9294 |
| 0450 2512 3459 5487 6492 8109 9091 | 0352 2314 3674 5289 7134 7921 9309 |
| 0465 2603 3460 5507 6592 8290 9098 | 0382 2322 3733 5403 7148 8306 9344 |
| 0588 2651 3465 5770 6718 8313 9387 | 0466 2431 3815 5430 7237 8309 9495 |
| 0950 2698 3543 5772 6861 8426 9663 | 0720 2614 4025 5800 7266 8338 9560 |
| 1143 2762 3553 5827 6957 8431 9723 | 0868 2615 4038 5815 7352 8400 9589 |
| 1232 2776 4143 5881 7135 8519 9750 | 0994 2733 4149 5834 7450 8584 9662 |
| 1259 2810 4210 5883 7199 8771 9774 | 1059 2813 4234 6137 7538 8643 9727 |
| 1555 2818 4235 5898 7238 8815 9802 | 1065 3044 4263 6185 7554 8765 9809 |
| 1571 2833 4359 5997 7383 8853 9818 | 1257 3057 4552 6337 7592 8813 9828 |
| 1863 2836 4509 6088 7599 8879 | 1351 3104 4633 6476 7741 8820 |
| 2196 2857 4580 6091 7762 8920 | 1632 3131 4652 6772 7753 9053 |
| 2261 2867 5148 6229 7767 8925 | 1693 3412 4657 6833 7775 9065 |
| 2290 3031 5293 6254 7799 8982 | 2006 3422 4954 6896 7792 9119 |
| 2466 3038 5363 6406 7831 8994 | 2012 3509 5041 6897 7849 9277 |

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:23/07/23

| DAY - THANGAM SERIES Dr No:196 | DAY - VAIRAM SERIES Dr No:55 |
|---|---|
| 1st Prize Rs.100000/- 795438 | 1st Prize Rs.50000/- 922821 |
| 2nd Prize Rs.7000/- 39968 | 2nd Prize Rs.7000/- 24367 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05370 15799 34143 40839 50304 | 13713 21717 26343 34793 42439 |
| 61794 63747 71049 73194 79492 | 60943 78042 79968 81648 85639 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1482 3118 3729 3825 5290 7003 7594 | 1441 1866 1980 3432 3705 4607 7192 |
| 8460 8794 9075 | 8152 8629 9913 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1852 2409 2745 4207 6782 6849 7488 | 1387 2532 2674 2797 5892 6405 6824 |
| 8421 8726 8745 | 8019 9105 9487 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0149 1594 3139 4644 6163 7496 8659 | 0094 1419 2995 5353 6559 7603 8801 |
| 0175 1604 3222 4804 6216 7589 9101 | 0120 1446 3094 5451 6630 7662 8850 |
| 0222 1728 3354 4910 6309 7726 9150 | 0250 1598 3231 5458 6640 7755 9017 |
| 0230 1827 3365 5045 6346 7747 9199 | 0288 1823 3433 5605 6758 7763 9106 |
| 0240 2201 3418 5080 6378 7772 9223 | 0514 1875 3589 5679 6759 7806 9162 |
| 0390 2390 3441 5276 6382 7783 9289 | 0651 1930 3644 5699 6842 7981 9246 |
| 0459 2474 3534 5307 6401 7836 9304 | 0803 1945 3736 5746 6931 8057 9275 |
| 0485 2496 3614 5338 6466 7992 9666 | 0865 2003 3798 5899 6952 8156 9564 |
| 0537 2525 3651 5365 6503 7994 9690 | 1000 2074 4179 5984 6953 8197 9591 |
| 0864 2709 3718 5452 6580 8287 9947 | 1009 2189 4230 6117 6998 8221 9905 |
| 0946 2786 3958 5558 6650 8304 | 1047 2191 4283 6148 7167 8340 |
| 0960 2837 4058 5637 6812 8361 | 1076 2352 4666 6153 7358 8415 |
| 1058 2844 4220 5661 6892 8465 | 1116 2459 4955 6417 7380 8499 |
| 1132 2874 4361 5873 6934 8513 | 1349 2515 5176 6449 7484 8637 |
| 1221 2952 4394 5979 7462 8653 | 1396 2524 5224 6546 7507 8732 |

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:23/07/23

| DAY - NALLANERAM SERIES Dr No:196 | DAY - MANI SERIES Dr No:55 |
|---|---|
| 1st Prize Rs.50000/- 136478 | 1st Prize Rs.50000/- 941629 |
| 2nd Prize Rs.7000/- 32219 | 2nd Prize Rs.7000/- 77150 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12335 19641 23285 23562 29751 | 05477 14305 14368 30451 35807 |
| 47414 48326 74453 79204 80437 | 49202 50972 62701 68774 86951 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0299 1653 1914 3363 4645 6561 7955 | 0441 1112 3202 3758 4010 4411 4554 |
| 8032 8176 8605 | 5934 6026 6483 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0078 0100 0801 0918 1510 2244 2643 | 1236 1621 1951 2130 4502 4706 7132 |
| 2775 3269 7529 | 7313 7979 9496 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1542 2934 4400 6118 7593 8866 | 0081 1152 2659 4249 5195 7544 9076 |
| 0077 1573 2986 4432 6207 7595 8868 | 0146 1194 2673 4251 5212 7729 9100 |
| 0344 1734 3071 4637 6331 7660 8883 | 0209 1739 2767 4280 5301 7743 9240 |
| 0482 1740 3305 4654 6433 7735 9016 | 0419 1761 2882 4310 5608 7874 9277 |
| 0500 1763 3459 4725 6494 7902 9290 | 0463 1793 3078 4540 5654 7881 9412 |
| 0544 1844 3461 4846 6618 7974 9436 | 0488 1822 3120 4559 5772 7990 9528 |
| 0583 1911 3610 4952 6639 8069 9505 | 0510 1970 3205 4622 6149 8037 9565 |
| 0723 2119 3619 4967 6843 8143 9507 | 0570 1994 3247 4628 6157 8176 9630 |
| 0833 2189 3680 4968 7048 8239 9545 | 0654 2165 3281 4659 6425 8286 9952 |
| 0916 2382 3898 5051 7180 8332 9572 | 0666 2251 3339 4715 6452 8311 9992 |
| 1058 2541 3935 5281 7226 8346 | 0706 2363 3392 4731 6516 8605 |
| 1091 2675 3943 5332 7270 8362 | 0762 2496 3637 4803 6536 8649 |
| 1234 2800 3945 5399 7343 8510 | 0872 2641 3838 5139 6726 8871 |
| 1336 2846 3988 5408 7438 8717 | 1070 2643 3917 5150 6981 8967 |
| 1373 2870 4045 6074 7444 8784 | 1137 2647 4195 5180 7353 9050 |

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:23/07/23

| DAY - KUMARAN SERIES Dr No:196 | DAY - VISHNU SERIES Dr No:196 |
|---|---|
| 1st Prize Rs.50000/- 232232 | 1st Prize Rs.50000/- 153709 |
| 2nd Prize Rs.7000/- 37768 | 2nd Prize Rs.7000/- 64522 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16090 28695 39185 49747 51895 | 03194 08686 13082 16039 28037 |
| 52747 53216 63340 68214 89321 | 44277 44298 71385 83712 92832 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1576 4101 4712 5185 5550 5575 6830 | 0342 2477 2840 3328 3976 4014 4457 |
| 8342 9243 9547 | 6525 8814 9380 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0527 0637 2380 4655 5128 6048 8677 | 0845 1120 3550 4331 4373 4432 5341 |
| 8845 9561 9913 | 7412 8049 8329 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 1973 3462 5368 7181 7921 9048 | 0127 1569 3071 4301 6155 7174 8624 |
| 0081 2052 3771 5369 7276 8017 9078 | 0181 1803 3108 4411 6156 7175 8797 |
| 0134 2134 3777 5634 7283 8038 9103 | 0305 1817 3152 4544 6229 7219 8845 |
| 0470 2188 4141 5869 7311 8064 9384 | 0577 1896 3213 4869 6239 7297 8909 |
| 0473 2233 4204 6115 7327 8192 9617 | 0620 1956 3281 4936 6251 7370 9158 |
| 0474 2357 4248 6132 7423 8259 9665 | 0658 1980 3309 4988 6260 7389 9590 |
| 1060 2613 4262 6169 7448 8472 9700 | 0677 2046 3375 5172 6280 7638 9707 |
| 1090 2724 4319 6214 7451 8506 9741 | 0727 2104 3582 5187 6373 7641 9762 |
| 1126 2729 4734 6244 7457 8525 9763 | 0767 2222 3593 5499 6383 7954 9799 |
| 1161 2781 4859 6767 7530 8586 9873 | 0829 2223 3653 5653 6394 8004 9948 |
| 1186 2807 4878 6922 7547 8599 | 0866 2413 3666 5727 6542 8186 |
| 1208 3162 4926 6954 7569 8753 | 0879 2821 3944 5820 6666 8292 |
| 1237 3319 4971 7017 7761 8784 | 0944 2833 3997 5832 6682 8344 |
| 1262 3360 5002 7034 7767 8929 | 1160 3015 4071 5950 7095 8519 |
| 1685 3429 5220 7085 7816 9032 | 1344 3065 4169 6124 7169 8568 |

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:23/07/23

| SWARNALAXMI SERIES Dr No:196 | DAY - LION SERIES Dr No:55 |
|---|---|
| 1st Prize Rs.50000/- 241518 | 1st Prize Rs.50000/- 638985 |
| 2nd Prize Rs.7000/- 52987 | 2nd Prize Rs.7000/- 62108 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17325 28525 39747 41930 52440 | 16881 27434 38324 49835 51397 |
| 63600 74131 85742 96230 96410 | 62680 73597 84391 84875 95424 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1352 1545 1834 1872 2394 3844 5097 | 0037 0556 2018 2938 3350 5319 6007 |
| 6285 7074 8079 | 6690 8554 9867 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0590 3469 5396 5749 7112 7160 7273 | 1730 6580 6920 6923 7532 7656 7898 |
| 7365 7476 9745 | 8518 9228 9410 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0131 1126 2501 4372 6100 7528 9171 | 0063 1545 2755 4812 6183 7803 9185 |
| 0209 1146 2621 4564 6113 7560 9342 | 0101 1644 2885 4906 6465 7808 9194 |
| 0251 1181 2651 4570 6298 7620 9379 | 0416 1676 2889 4909 6534 7948 9239 |
| 0273 1232 2835 4888 6351 7763 9420 | 0425 1702 3577 4910 6620 8132 9305 |
| 0292 1256 3019 5092 6376 8036 9442 | 0478 1714 3689 4938 6663 8496 9336 |
| 0296 1469 3461 5126 6385 8154 9467 | 0531 1716 3824 5041 6797 8502 9398 |
| 0333 1900 3466 5135 6527 8169 9835 | 0574 1719 3875 5128 6842 8520 9405 |
| 0337 1966 3472 5360 6604 8415 9842 | 0775 2176 3983 5191 6859 8789 9492 |
| 0363 2000 3517 5545 6692 8520 9887 | 0795 2293 4392 5334 7304 8794 9820 |
| 0500 2132 3527 5546 6728 8645 9960 | 0936 2307 4434 5363 7345 8841 9887 |
| 0701 2134 4056 5641 6790 8768 | 1046 2445 4442 5484 7456 8857 |
| 0838 2248 4219 5812 6872 8884 | 1097 2546 4505 5712 7511 8933 |
| 0911 2412 4312 5905 7038 8912 | 1203 2550 4527 5835 7624 8945 |
| 1030 2469 4319 5990 7098 8943 | 1235 2578 4537 5969 7786 9016 |
| 1110 2473 4346 6083 7249 9078 | 1258 2700 4797 6083 7800 9025 |

# పూజలు, పొంగళ్లను అడ్డుకున్న సెక్యూరిటి, ఆగ్రహించిన చైర్మన్



లోబావిలో సంప్రదాయబద్ధంగా పొంగళ్లు నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్ ఫోటో)

## జంతుబలులకు కూడా అనుమతి కోసం కమిషనర్‌కు అభ్యర్థన

**శ్రీకాళహస్తి,జూలై 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా యుగాలనుంచి నిర్వహిస్తున్న లోబావిలో నిర్వహిస్తున్న కుల దేవతల పూజలు, పొంగళ్లకు ఇటీవల ఆలయ సెక్యూరిటి అభ్యంతరాలు విధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం పట్టణానికి చెందిన కుటుంబాల వారు కులదేవతలకు పొంగళ్లు పెట్టుటకు వెళ్లగా మార్గ మధ్యంలో ఆలయసెక్యూరిటి అభ్యంతరం చెప్పటం లోపలకు వెళ్లటాన్ని అడ్డుకోవటంతో మరో సారి వివాదం చోటు చేసుకుంది. ఇక్కడ కొన్ని దశాబ్దాలుగా కాటేరి, మునీశ్వరుడు, గుర్రప్ప దేవుళ్లకు పొంగళ్లు నిర్వహిస్తున్నారు. నాలుగుసంవత్సరాల క్రితం వరకు ఇక్కడ కాటేరి, మునీశ్వరులకు జంతు బలులు ఇచ్చేవారు. గుర్రప్ప స్వామికి మాత్రం పాలపొంగళ్లు నిర్వహించే వారు. అయితే ఈ ప్రాంతం పవిత్రమైనదని ఇక్కడ జంతు బలులు ఇవ్వరాదని ఓ ఇఒ అభ్యంతరం చెప్పారు. దాంతో ఇక్కడ కేవలం పూజలు మాత్రమే జరిపించే వారు.

**ఇటీవల సెక్యూరిటి రాజ్యం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన సెక్యూరిటి సిబ్బంది ఇటీవల పేట్రేగి పోతున్నారు. 15రోజుల క్రితం ఇలాంటి అభ్యంతరమే చెప్పారు. వారికి ఎంఎల్ఏ పిఎ ఫోన్ చేసినా, చైర్మన్ ఆదేశించినా సెక్యూరిటి సిబ్బంది లెక్క చేయక ఇఒ సిసి అనుమతిస్తేనే తప్ప తాము అనుమతించమని స్పష్టం చేయటంతో తగాదా ఏర్పడింది. ఆదివారం మళ్లీ సెక్యూరిటి సిబ్బంది అడ్డుకున్నారు. దాంతో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, హిందూ ధార్మిక మండలి సభ్యులు గరికపాటి రమేష్ బాబులు కలుగజేసుకున్నారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటి తీరును అధికారుల దృష్టికి తెచ్చారు. పురాతన కాలం నాటి సంప్రదాయాలను, ఆచార వ్యవహాల పట్ల దేవస్థానం జోక్యం, సెక్యూరిటి దురుసు ప్రవర్తనపై చైర్మెన్ అసహనం వ్యక్తం చేసారు.

**ఆచార వ్యవహారాలకు విఘాతం కల్గనివ్వం: చైర్మన్**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న లోబావిలో కులదేవతల పూజలపై చోటు చేసుకున్న వివాదాలకు సంబంధించి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఆచార వ్యవహారాలకు సంప్రదాయాలకుఎలాంటి విఘాతం కల్గనివ్వమని స్పష్టం చేసారు. తాను పురాతన కాలం నాటి సంప్రదాయాలను పెద్దలద్వారా తెలుసుకున్నామన్నారు. పానగల్‌లో నివాసముండేవారికి ఎపి సీడ్స్ ఆవరణలో, పట్టణంలోని వారికి భరద్వాజ తీర్థంలో తమ ఇంటి దైవాలు, కులదైవాలకు పుట్టు వెంట్రుకలు సమర్పించటం, వివాహాది శుభకార్యాల యాల సందర్భంగా కులదేవతలకు పొంగళ్ళు పెట్టుకొవటం జంతు బలి ఇవ్వటం జరుగుతుందని చైర్మెన్ వివరించారు. అటువంటి వాటికి ఎవ్వరు ఎక్కడ అభ్యంతరం చెప్పరాదన్నారు. అయితే కుల దేవతలకు జంతు బలులుఇచ్చే ఆచారం ఉండటంతో ధార్మికమండలి అయిన ఇక్కడ అనుమతిని గతంలో నిరాకరించారన్నారు. పొంగళ్లు పెట్టుకొనుటకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.


**జంతు బలులకు అనుమతి కోరుతున్నాము:**

శ్రీకాళహస్తిలో తర తరాల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలపై గతంలో ఇక్కడ పని చేసిన ఓ ఇఓ వివాదం లేవనెత్తి వెళ్ళారని ఈ అంశానికి సంబంధించి తాము ఇక్కడి ఆచార వ్యవహారాలకు సంబందించి వివరిస్తూ దేవాదాయశాఖ అనుమతిని కోరామన్నారు. హిందూ ధార్మిక మండలి నిబంధనల ప్రకారం పూజా కార్యక్రమాలను ప్రోత్సహించాలి తప్ప అభ్యంతరం చెప్పరాదని అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన సెక్యూరిటి ఓవర్‌యాక్షన్ చేస్తే చర్యలు తప్పవన్నారు. స్థానికుల మనోభావాలకు అనుగుణంగా వారి ఆచారవ్యవహారాలకు అనుగుణంగా లోబావిలో కులదేవతలు పూజలకుఎలాంటి ఆక్షేపణలు లేదని స్పష్టం చేసారు.



# తిరుపతి గంగమ్మకు కేంద్రమంత్రి పాటిల్ సారె

**తిరుపతి,జులై 23ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర పంచాయతిరాజ్‌శాఖ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర పాటిల్ ఆదివారం ఉదయం తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మకు సారె సమర్పించారు. తిరుపతి పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి పాటిల్ ఆదివారం ఉదయం తిరుపతిజిల్లా బిజెపి నాయకులు సామంచి శ్రీనివాస్, గుండాల గోపీనాథరెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, న్యాయవాది రాజశేఖర్, కవిత, చంగారెడ్డి, మస్తాన్‌తో కలసి పట్టు వస్త్రాలు, పండ్లు, పూలతో సారెను తలపై పెట్టుకుని భక్తితో గంగమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ మునికృష్ణయ్య, అర్చకులు స్వాగతం పలికి సారెను గంగమ్మకు సమర్పించారు. అనంతరం గంగమ్మకు కుంకుమ అర్చన చేయించి దర్శనం చేసుకున్నారు. అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వెయ్యి సంవత్సరాల క్రిందటనుంచే గంగమ్మ మహిమాన్వితమైన దేవత అని, అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులందుకోవడం మనసు సంతోషంగా ఉందని మంత్రి తెలిపారు.



# మన పిఎస్‌ఎల్‌వి ద్వారా మరోసారి సింగపూర్ ఉపగ్రహ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), జులై 23 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ కమర్షియల్ లాభాల కోసం విదేశీ ఉపగ్రహాలను శ్రీహరికోట నుంచే ప్రయోగిస్తున్నారు. ఈనెల 30న పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్న ఏడు ఉపగ్రహాలు కూడా విదేశాలకు చెందినవే. అయితే ఇందులో సింగపూర్ దేశానికి చెందిన ఉపగ్రహాలను ఇటీవల ఇస్రో ఎక్కువగా ప్రయోగిస్తోంది. ఆ దేశ ప్రయోజనాల కోసం మనం ప్రయోగిస్తున్న ఉపగ్రహాలు కొన్ని చిన్నవి, మరికొన్ని పెద్దవి ఉంటున్నాయి. ప్రస్తుతంప్రయోగిస్తున్న ఏడింటిలో డిఎస్-ఎస్ఎఆర్ ఉపగ్రహం ఒక ప్రత్యేకత గలది. అంతరిక్షంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో చేరి ఈ ఉపగ్రహం తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటుంది. ఈ ఉపగ్రహంలోని సోలార్ ప్యానళ్లు విచ్చుకున్న తర్వాత అంతరిక్షంలో పరిభ్రమణం చెందే దృశ్యాలను సింగపూర్ వారు డిజిటల్ టెక్నాలజీతో ఇప్పటికే విడుదల చేశారు. గొడుగు లాంటి ఆకారంలో ఉన్న ఈ ఉపగ్రహం పరిభ్రమణం కూడా అత్యంత ఆసక్తిగా ఉంటుందని ఈ ఛాయాచిత్రాల ద్వారా తెలుస్తుంది.

# ఒకేరోజు రెండు రాజకీయ ప్రారంభోత్సవాలు

## ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో బడుగు, బలహీన వర్గాల కోసం పాదయాత్రలు, పార్టీలు

**తడ, జులై 23 ప్రభాతవార్త:** ఒకేరోజు రెండుచోట్ల బడుగు, బలహీన వర్గాల కోసం రాష్ట్రంలో రాజకీయ ప్రారంభోత్సవాలు జరిగాయి. ఇవి రెండు ఉమ్మడి చిత్తూరు జిల్లా, ఉమ్మడి నెల్లూరు జిల్లాల వారు ఏర్పాటు చేయడం విశేషం. చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన రామచంద్ర యాదవ్ ప్రజా సింహగర్జన పేరుతో నూతన రాజకీయ పార్టీని స్థాపించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని సమీపంలో గుంటూరు వద్ద పార్టీ ఆవిర్భావ సభను ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఇదిలావుంటే రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అందరికీ తెలిసిన విజయకుమార్ ప్రస్తుతం తిరుపతి జిల్లా తడలో బడుగు, బలహీన వర్గాల బాగు కోసమంటూ పాదయాత్ర మొదలుపెట్టారు. ఈ రెండు కార్యక్రమాలు ఒకేరోజు ప్రారంభంకావడం, దాదాపు లక్ష్యం కూడా ఒకటే కావడం విశేషం. ఇందులో తడలో జరిగిన కార్యక్రమాన్ని ఐక్యతా విజయపథంగా పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో 30 సంవత్సరాలకు పైగా డిప్యూటీ కలెక్టర్, ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా కలెక్టర్, రాష్ట్రస్థాయి కమిషనర్, మేనేజింగ్ డైరెక్టర్, ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేసిన ఉన్నత అధికారి విజయకుమార్ తడ టు తునిల మధ్య పాదయాత్ర ప్రారంభించారు. ఐక్యత ద్వారా బలం వస్తుంది, బలం ద్వారా బేరమాడే శక్తి వస్తుంది, బేరమాడే శక్తి ద్వారా అధికారం వస్తుంది.. అంటూ పేదలు, నిరుపేదలు, యువత, మహిళలు, విద్యావంతులు, రైతులను కలుపుకొని పోతామని ఈ విజయపథంలో పలువురు పేర్కొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఐక్యత విజయరథం పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో పాదయాత్ర చేపట్టినట్లు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి జిఎస్ఆర్‌కెఆర్ విజయకుమార్ పేర్కొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రాజెక్టు డైరెక్టర్‌గా, కలెక్టర్‌గా గతంలో పనిచేసిన విజయకుమార్ తడ నుంచి తుని వరకు ఆదివారం పాదయాత్రను ప్రారంభించారు. ఐక్యత విజయరథం ఆవిష్కార సభ పేరుతో తడ ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్న ఈ సభలో విజయకుమార్ ప్రసంగించారు. తాను ప్రభుత్వ ఉన్నతాధికారిగా ఉన్నప్పుడు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా మహిళాభివృద్ధికి ఎన్నో వినూత్న కార్యక్రమాలు తీసుకొచ్చానని, మహిళలకు ఆసరాకల్పించి వారి అభివృద్ధికి సహాయపడినట్లు చెప్పారు. బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించి తడ వంటి మారుమూల ప్రాంతాలలోనూ సంక్షేమ కార్యక్రమాలను విరివిగా అమలు చేసినట్లు చెప్పారు. ఈ కారణంగానే తడ నుంచి తాను పాదయాత్ర ప్రారంభించినట్లు విజయకుమార్ పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యాలతో పేదరికం నిర్మూలన అవుతుందని, వీటిని పూర్తిగా ఉచితంగా అందుకున్నప్పుడే పేద బడుగు, బలహీన వర్గాల వారు అభివృద్ధి సాధిస్తారని చెప్పారు. మద్యం తాగడం వంటి మానసిక వ్యసనాల నుంచి బయటపడి తాము బాగుపడే విధానాలను బడుగు, బలహీన వర్గాల వారు ఆచరించాలన్నారు. బానిసత్వం నుంచి బయటపడి తనతో కలిసి వస్తే అభివృద్ధి అంటే ఏమిటో మరోసారి చూపిస్తానని విజయకుమార్ చెప్పారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జైభీమ్ నినాదాలతో తన యాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఐక్యత విజయపథం కార్యక్రమాన్ని ఆర్గనైజింగ్ చేసిన విజయశ్రీ, కర్నూలు జిల్లాకు చెందిన డాక్టర్ గోపీనాథ్, అంబేద్కర్ సేవాసమితికి చెందిన త్యాగరాజ్, జగద్ ప్రకాష్, కడియం సాంబశివుడు, శంకర్‌రావు, రాఘవ తదితరులు పాల్గొని ప్రసంగించారు. బహిరంగ సభ అనంతరం జాతీయ రహదారిపై వీరి పాదయాత్ర కొనసాగింది.




ఆదివారం తడలో జరిగిన ఐక్యతా విజయపథం ఆవిష్కార సభలో మాట్లాడుతున్న విజయకుమార్

## రాష్ట్ర ప్రణాళిక సొసైటీ సిఇఒగా గిరిజా శంకర్‌కు

# అదనపు బాధ్యతలు అప్పగింత

**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రణాళిక సొసైటీ ముఖ్య కార్యనిర్వాహక అధికారి(సీఈవో)గా రాష్ట్ర పన్నుల శాఖ ప్రధాన కార్యదర్శి గిరిజాశంకర్ అదనపు బాధ్యతలపై నియమితులయ్యారు., ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రణాళిక సొసైటి సీఈవో విజయకుమార్ విశ్రాంత ఐఏఎస్ వ్యవహరించారు. ఇటీవల విజయకుమార సామాజిక చైతన్య ఉద్యమాల దిశలో పని చేసేందుకు, ఆయా వర్గాలను జాగృతం చేసేందుకు నిర్ణయించుకున్నారు. దాంతో ఆయన పదవికి రాజీనామా చేసారు. ఈ రాజీనామాను ప్రభుత్వం ఆమోదించింది. ఆయన స్ధానంలో అదనపు బాధ్యతలపై గిరిజా శంకర్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రణాళిక సొసైటీ ముఖ్య కార్యనిర్వాహక అధికారి(సీఈవో)గా పని చేసిన విజయకుమార్ సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితు ఐఏఎస్ అధికారుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. అందుకే ఆయన రిటర్ అయినప్పటికి కీలక బాధ్యతలు అప్పగించారు. ఆ బాధ్యతల నుంచి తప్పుకున్న విజయకుమార్ సామాజిక సేవారంగాల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ అంశాలపైనే ఆయన తుని నుంచి పాదయాత్ర చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం!

# సీమలో ముగిసిన రైల్వే విద్యుదీకరణ తనిఖీలు

## 25న గుంతకల్లు-మల్లప్పగేట్-మద్దికెర డబ్లింగ్ మార్గంలో రైల్వే భద్రతా కమిషనర్ తనిఖీలు..



**గుంతకల్లు రైల్వే, జులై 23 ప్రభాతవార్త :** సీమాంధ్రలో, దక్షిణ మధ్యరైల్వే జోన్ పరిధిలోని గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో అంతర్భాగమైన డోన్-గుతకల్లు-డోన్ సెక్షన్‌లోని గుంతకల్లు-మల్లప్పగేట్-మద్దికెరల మధ్య విద్యుదీకరణ పనులు పూర్తి కావడంతో రైళ్ల నిర్వహణ చేపట్టేందుకుగాను ఆదివారం సంబంధిత ఉన్నతాధికారులు విస్తృతంగా ఎలక్ట్రికల్ ఇన్స్‌సెక్షన్ ఆఫ్ జనరల్ (ఇఐజి) తనిఖీలను నిర్వహజంచారు. గుంతకల్లు-మల్లప్పగేట్‌ల మధ్య కొత్తగా నిర్మించిన 4.5 కిలోమీటర్ల ద్వియాంశిక (బై డైరెక్షన్) రైలు మార్గంతోపాటు, మల్లప్పగేట్-మద్దికెరల మధ్య నూతనంగా నిర్మించిన 7.2 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గంపై వెరసి మొత్తం 11.7 కిలోమీటర్ల మేర నిర్మించిన విద్యుత్ రైలు మార్గాన్ని జోనల్ ప్రిన్సిపాల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ పిడి మిశ్రా, సిఇడిఇ ఇహెచ్ సంజయ్‌రెడ్డి, సిఇఎల్ఇ దౌర్యా, సిఎంపిఇ డీజిల్ ధర్మేంద్రకుమార్, సిఇఇ గోపాల్, గుంతకల్లు అదనపు డిఆర్ఎం సుధాకర్ తదితరులు ప్రత్యేక వాహనాల్లో పూర్తి అయిన విద్యుదీకరణ పనులో లోటుపాట్లను పరిశీలించడంతోపాటు, వేగ నిర్ధారణ పరీక్షలను సైతం నిర్వహించారు. ఈ తనిఖీలు కార్యక్రమంలో సీనియర్ డిఇలు సుదర్శన్ రెడ్డి, వీరయ్య, గంగరాజు సీనియర్ డిఎంఇ డీజిల్ మంగాచార్యులు, సీనియర్ సబార్డినెట్లు తదితరులు పాల్గొనానరు.

**25న, రైల్వే భద్రతా కమిషనర్ తనిఖీలు :**

కేంద్ర పౌర విమానయాన శాఖ సికింద్రాబాద్ సర్కిల్‌కు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ రంజీవ్ సక్సెనా ఈ నెల 25న, గుంతకల్లు రైల్వే డివిజన్‌లో పర్యటించనున్నారు.

గుంటూరు- గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో అంతర్భాగమైన డోన్-గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో తాజాగా పూర్తి అయిన గుంతకల్లు- మల్లప్పగేట్-మద్దికెరల మధ్య పూర్తి అయిన డబ్లింగ్, విద్యుదీకరణ రైలు మార్గాలను ఈ సందర్భంగా ఆయన విస్తృతంగా తనిఖీలు నిర్వహించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# శ్రీవారి ఆశీస్సులు అందరిపై కలగాలి

## హైకోర్టు తాత్కాలిక సిజె జస్టిస్ దుర్గాప్రసాదరావు

**తిరుమల, జులై 23ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై కలగాలని ప్రార్థించినట్లు రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు తెలిపారు. ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఆయన ఉదయం ఆలయం వద్దకు విచ్చేయడంతో టిటిడి అధికారులు ఆలయ సాంప్రదాయంతో స్వాగతం పలికారు. తోలుత ధ్వజస్తంభానికి మొక్కి అనంతరం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

# పుణ్యక్షేత్రం భక్తుల శివనామస్మరణతో పునీతం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనానికి నిరీక్షిస్తున్న భక్తులు

## సామాన్యభక్తులకు దర్శనం ప్రశ్నార్థకం

**శ్రీకాళహస్తి, జులై 23 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహ లాడుతారు. కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు, పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగుపయనమౌతున్నారు. ఇక్కడ పలుకుబడికే ప్రాధాన్యతఇస్తున్నారు. దేవాదాయశాఖ స్పష్టంగా విఐపిలకు ప్రత్యేకంగా దర్శనం టైమింగ్స్ కేటాయించాలని ఆదేశించారు. ధర్మకర్తల మండలి తీర్మానాలు, ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడ దిగదుడుపుగా మారింది. దాంతో పలుకుబడి, దళారులకు ఉన్నంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు, ఆలయానికి విరాళాలు అందించే భక్తులకు లభించటం లేదు.

**వారాంతపు రద్దీ:వేల సంఖ్యలో పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయం వారాంతపు రద్దీ చోటు చేసుకుంటుంది. ఆదివారం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సాయంత్రానికి 26 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం నుంచి సన్నిధి వీధిలోని మూడవ, నాల్గవ గేట్‌వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. రాహుకేతుదోష నివారణ పూజలకుసంబందించి భక్తులు తీవ్ర నిరీక్షణ చేయాల్సి వచ్చింది. ఆలయంలో అంతరాలయ దర్శనాలను అనుమతించవద్దని కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలందాయి. అడ్డదారి దర్శనాలకు బ్రేక్ వేయాలని ఆదేశాలందాయి. అయితే దళారులుఅడ్డదారుల్లో తీసుకెళ్లె వారికి ఎలాంటి ఆంక్షలు వర్తించవు అన్నట్లు మారింది. రూ.200దర్శన టిక్కెట్లు 1583 రూ.50ల టిక్కెట్లు 749 విక్రయించినట్లు సమాచారం గతంలో ఈ ఆదాయం కూడా దళారుల జేబుల్లో పోయేది. చైర్మెన్ అంజూరు తారక శ్రీవాసులు దీనిని కట్టడి చేసారు. విఐపిల పేరుతో దళారుల దోపిడికి చెక్ పెట్టారు. దాంతో దళారులు కూడా టిక్కెట్లు కొనుగోలు చేసి వెళ్లటం వల్ల ఆలయ ఆదాయం పెరుగుతుంది. ఉదయం నుంచి ఆయన కంచుగడప వద్ద తిష్ట వేసి పర్యవేక్షించారు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. ఆదివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2847 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1203, రూ.1500ల టిక్కెట్లుతో 321మంది., రూ.2500ల టిక్కెట్లు 271, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 71 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 84 మహాన్యాసపూర్వక ఏకాదశరుద్రాభిషేకం 21. రికార్డుస్థాయిలోనిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిడితో కిట కిట లాడింది.

# రాష్ట్రంలో మెడికల్, డెంటల్ పీజీ కోర్సుల్లో కన్వీనరు కోటా సీట్లలో ప్రవేశానికి ఆహ్వానం


**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్,డెంటల్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరానికి కన్వీనరు కోటా కింద అందుబాటులో ఉన్న మెడికల్‌లో ఎండి/ఎంఎస్ పీజీ కోర్సులకు,డెంటల్‌లో సీట్లుకు ప్రవేశానికి నోటిఫికేషన్‌ను విడుదల చేసారు. నీట్‌లో పీజీలో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 31వ తేది సాయంత్రం 6గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని విజయవాడలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికా రెడ్డి మీడియాకు విడుదల చేసిన సమాచారంలో తెలిపారు. జనరల్ కేటగిరి అభ్యర్థులకు 291 కటాఫ్ మార్కులు, ఎస్సీ,ఎస్టీ,బీసీ కేటగిరి అభ్యర్థులకు 257అన్‌రిజర్వుడు కేటగిరిలో 274 కటాఫ్ మార్కులుగా నిర్ణయించారు.

ఈ పరిధిలో ఉన్న వారు పీజీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఇందుకు సంబంధించిన ఏమైనా సందేహాలుంటే వారు 89787 80501, 79977 10168కు ఫోన్ చేసి తెలుసుకోవడానికి వీలు కల్పించారు. టెక్నికల్ అంశాలకు సంబంధించి 74165 63063, 74162 53073 నెంబర్లుకు ఫోన్ చేయవచ్చును. ఫీజు చెల్లింపుకు సంబంధించి సమస్యలుంటే 83338 83934 నంబరుకు ఫోన్ చేయ వచ్చు. నీట్, ప్రభుత్వ నిబంధనలను అనుసరించే అడ్మిషన్లు ఉంటాయని రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి స్పష్టం చేసారు.

# బైజూస్ కంటెంట్‌కు ఎవరు డబ్బు కడతారు?: పవన్

**విజయవాడ, జులై23, ప్రభాతవార్తప్రతినిధి:** జెఎస్పీ అధినేత పవన్‌కల్యాణ్ తన ట్విటరు ఖాతా వేదికగా ఏపీ ప్రభుత్వంపై పలు విమర్శలు సందిస్తున్నారు. తాజాగా ఆదివారం ఆయన విద్యాంశాలకు సంబంధించి ఆరోపణలు చేసారు. ఏపీ ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలు తెచ్చినట్లు చెప్పుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బైజూస్ కంటెంట్ లోడ్ చేసిన ట్యాబ్‌ల కోసం దాదాపు రూ.580 కోట్లు ఖర్చు చేస్తోంది. బహిరంగ మార్కెట్లో ఒక్కో ట్యాబ్ విలువ రూ.18 వేల నుంచి రూ.20వేల వరకు ఉంటుంది. బైజూస్ సీఇవో రవీంద్రన్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్)లో భాగంగా 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా కంటెంట్ లోడ్ చేసి ఇస్తామని అంగీకరించారు. వచ్చే ఏడాది మళ్లీ ప్రభుత్వం రూ.580కోట్లు ఖర్చు చేసి ట్యాబులు కొననుందా ? అని ట్విటరులో పవన్ కల్యాణ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

జైజూస్ కంటెంట్ కోసం వచ్చే ఏడాది నుంచి ఖర్చు ఎవరు భరిస్తారు?, కంపెనీ వారు ప్రతి ఏడాది ఉచితంగా ఇస్తారా?, ఈ విషయంలో క్లారిటీ లోపించింది. 8వ తరగతి విద్యార్థులకు ప్రతీ సంవత్సరం బైజూస్ కంటెంట్ లోడ్ చేసి ట్యాబ్‌లు ఉచితంగా ఇస్తారని ప్రభుత్వం చెప్పింది, అయితే బైజూస్ సంస్థ మాత్రం ఎక్కడా ఇప్పటి నుంచి ఏటా ఉచితంగా కంటెంట్ ఇస్తామని చెప్పలేదు, ఒకవేళ కంపెనీ ఈఖర్చు భరించలేక పోతే ఆఖర్చు ఎవరు భరిస్తారు, ప్రభు త్వమా?, విద్యార్థులా! అని పవన్ అడిగారు. 8వ తరగతి విద్యార్థులు 9వ తరగతికి వస్తే వారి పరిసివితి ఏమీటన్నారు. ఆ తరగతి కంటెంట్ ఖర్చు ఎవరు భరిస్తారు. బైజూస్ సంస్థ ఏ మాధ్యమంలో, ఏలా సీలబస్ అందజేస్తారన్నారు. ఏ ప్రామాణికం తీసుకుంటారన్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి పనులు

## నేటి నుంచి పలు రైళ్ల రద్దు, మరికొన్ని పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, జులై 23 ప్రభాతవార్త:** .తెలుగు రాష్ట్రాల్లోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు, హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్‌ల పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధజంచిన పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున, ఈ డివిజన్లలో తిరిగే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు :**

కాచిగూడ-నిజామాబాద్-యారిగూడల మధ్య తిరిగే నెంబర్ 07596, 09759, 07854 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు, తిరుపతి- విల్లుపురం-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 07581, 07660 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి (ఈ నెల 24 సోమవారం) నుంచి ఈ నెల 30 వరకు, అలాగే నిజామాబాద్ నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07853 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 25 నుంచి 31 వరకు రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :**

డోను నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 11409 ఎక్స్‌ప్రెస్‌ను నేటి నుంచి ఈ నెల 30 వరకు, నిజామాబాద్ నుంచి పంఢార్‌పూర్ వెళ్లే నెంబర్ 01413 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 25 నుంచి 31 వరకు ముద్ఖేడ్-నిజామాబాద్-ముద్దేడ్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

విల్లుపురం- తిరుపతి- విల్లుపురంల మధ్య తిరిగే నెంబర్ 06854/53 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి ఈ నెల 30 వరకు కాట్పాడి-తిరుపతి-కాట్పాడిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈ నెల 26, 27, 30 తేదీల్లో గుంతకల్లు నుంచి బోధన్ వెళ్లే నెంబర్ 07671 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ నిర్ణీత సమయం కంటే రెండు గంటల ఆలస్యంగాను, ఈ నెల 25న కర్నూలు నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17024 తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైలు నిర్ణీత సమయం కంటే గంటన్నర ఆలస్యంగా బయల్దేరుతాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

కాగితం మీద రాసింది చెరపగలం కాని, మాటలను వెనక్కు తీసుకోలేము.

-హార్స్

# దశాబ్దాల పోరాటంతో 'స్వయంప్రతిపత్తి'


శ్రీలంకలోని తమిళులకు అధికారంలో భాగస్వాములయ్యే అవకాశం, స్వేచ్ఛగా జీవించే హక్కులు వంటి వాటిని కల్పించడంతోపాటు అధికార వికేంద్రీకరణకు తావిచ్చే 13వ రాజ్యాంగ అధికరణం అమలుకావాలని బలంగా విశ్వసిస్తున్నారు. సుమారు మూడున్నరదశాబ్దాలుగా ఈ ప్రత్యేక ప్రతిపత్తి అధికరణాన్ని అమలుచేస్తామని చెపుతున్న శ్రీలంక ప్రభుత్వాలు ఇప్పటికీ అక్కడి తమిళులకు స్వేచ్ఛ ప్రసాదించలేదు. తమిళులకు మరింతగా అధికారాలు సంక్రమింప చేయడంలో రాజపక్ష కుటుంబమే జాప్యం చేసిందని చెప్పాలి. సైనిక చర్యలకు పాల్పడి ఆనాటి రక్షణమంత్రి గోటబయ రాజపక్ష నేతృత్వంలోనే భారీ ఎత్తున అణిచివేతకు పాల్పడ్డారు. 2009 నాటి నరమేధంలో సుమారు లక్షమందికిపైగా అక్కడి తమిళులు చనిపోయారు. ఆనాటి భయంకర దృశ్యాలు, అరాచకం, శ్రీలంక సైనికుల హింస వంటివి ఇప్పటికీ వారు మరిచిపోలేదు. తమిళులకు ప్రత్యేకప్రతిపత్తిని కల్పించే పోరాటంపై ఉక్కుపాదంమోపారు. అంతర్జాతీయంగా ఉన్న శ్రీలంక తమిళుల వారసులు సైతం గొంతెత్తి నినదించారు. అయినా కూడా ఐక్యరాజ్యసమితి మార్గనిర్దేశనం మేరకు ఆనాడు శ్రీలంకలోకి భారతశాంతి పరిరక్షకదళం కూడా వెళ్లింది. ఏదిఏమైనా ఆనాటి ఊచకోత గుర్తులు మరిచిపోయేందుకు వీలుగా తమిళులకు అధికారంలో భాగస్వామ్యం కల్పిస్తామంటూ నాటి పాలకులు చెప్పుకొచ్చారు. 1987లో ఈ ఒప్పందం జరిగింది. 36 ఏళ్ల నుంచి ఈ ఒప్పందం అమలు కావడంలేదనే చెప్పాలి. రాజకీయంగా తమిళుల డిమాండ్లను పరిష్కరించడం, ద్వీపకల్ప దేశంలోని తమిళులు ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో అధికార వికేంద్రీకరణ వంటివి ఈ అధికరణంలో పొందుపరిచారు. ఇందుకోసం శ్రీలంక రాజ్యాంగానికి 13వ సవరణను కూడా తెచ్చారు. అయినా ఇప్పటికీ ఈ ఒప్పందం అమలుకాలేదు. సరికదా మొత్తం రద్దుచేయాలని ఓపక్క లంకేయులు పట్టుబడుతుండటం గమనార్హం. తమను ద్వితీయశ్రేణిపౌరులుగా పరిగణించడం, హింసావాదంతో అణిచివేతకు గురవుతున్నట్లు ఇప్పటికీ శ్రీలంక తమిళులు పేర్కొంటున్నారు. దశాబ్దాలుగా లక్షలమంది ఈ స్వయం ప్రతిపత్తికోసం ప్రాణత్యాగం చేసినా ఇప్పటికీ అమలుకు రాకపోవడంపై సింహళ తమిళులు ఆక్రోశంతో ఉన్నారు. భారత్ శ్రీలంక ఒప్పందాన్ని అమలుచేస్తామని పాలకులు ప్రకటనలు చేస్తున్నా ఇప్పటికీ జాప్యం జరుగుతూనే ఉంది. సరికదా పూర్తిస్థాయిలో ఇప్పటికీ అమలుకు రాలేదు. ఆనాటిప్రధాని రాజీవ్‌గాంధీ, అప్పటి శ్రీలంక అధ్యక్షుడు జెఆర్ జయవర్ధనేలు ఈ ఒప్పందంపై సంతకాలు చేసారు. భారత్‌తోపాటే బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుంచి స్వాతంత్ర్యం పొందిన శ్రీలంకలోకూడా 200 ఏళ్లనుంచి తమిళులు నివసిస్తున్నారు. దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో రాజకీయ స్వయంప్రతిపత్తి ఉండాలని వారు డిమాండ్ చేస్తున్నారు. 13వ సవరణద్వారా ప్రాదేశిక మండళ్ల వ్యవస్థ వస్తుంది. వివిధ మతాలకు అనుగుణంగా అధికారాలు బదలాయింపు జరుగుతుంది. పోలీస్, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, హౌసింగ్, ఫైనాన్స్ రంగాల్లో మొత్తం ఈతొమ్మిది ప్రాదేశిక మండళ్లకు ప్రత్యేక ప్రతిపత్తి లభిస్తుంది. కేవలం తమిళులేకాదు సింహాళీయులు మెజార్టీ ఉన్న ప్రాంతాల్లో కూడా జరుగుతుంది. తమిళభాషను అధికారభాషగాను, ఆంగ్లభాషను లింక్ భాషగాను చేర్చాలని కూడా ఈ అధికరణం చెపుతోంది. ఉత్తర, తూర్పు మండళ్లు విలీనమై ఈశాన్య ప్రాదేశిక మండలిగా వచ్చింది. అయితే సుప్రీంతీర్పుతో వీటిని మళ్లీ వేరుచేసారు. ఈ 13వ అధికరణాన్ని మెజార్టీ సింహాళీయులు, ఆపార్టీల నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. శ్రీలంక సార్వభౌమత్వాన్ని ఈ అధికరణం దెబ్బతీస్తుందని చెప్పారు. పోలీస్ అధికారాలు లేకుండా ఇతరత్రా ఇచ్చేందుకు ముందుకువస్తే తమిళులు వ్యతిరేకించారు. సింహాళ పార్టీలు ఈఅధికరణాన్ని రద్దుచేయాలని ఇప్పటికీ డిమాండ్ చేస్తున్నాయి. శ్రీలంకలోని శతాబ్దాలుగా ఉంటున్న తమిళులు తమకు న్యాయం, సమానత్వం, సుస్థిరశాంతి, వ్యక్తిగత హుందాతనంతో జీవించాలని కోరుతున్నారు. ఇందుకు 13వ అధికరణమే మేలని చెపుతోంది. గత మూడేళ్లుగా భారత్‌కూడా శ్రీలంకను 13వ అధికరణం అమలు చేయాలని కోరుతోంది. ఇపుడు శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేను కూడా భారత ప్రధాని మోడీ ఈ అధికరణం అమలుచేసి తమిళులకు స్వయంప్రతిపత్తిని కల్పించాలని కోరారు. శ్రీలంక సంక్షోభంలో వెన్నంటి భారత్ నడిచిన సంగతి తెలిసిందే. ఆర్థికసాయం, రుణాలపై కొనుగోళ్లకు గ్యారంటీ వంటివాటిని ఇవ్వడంతో శ్రీలంక సంక్షోభం నుంచి కోలుకోగలిగింది. మరోవైపు ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజితో ఇపుడు ఆర్థిక పునర్‌వ్యవస్థీకరణతో శ్రీలంక ముందుకువెళుతోంది. వీటన్నింటికీ మూలస్తంభంగా భారత్ నిలిచిందని సింహాళీయులు ఒప్పుకుని తీరాల్సిందే. వాస్తవానికి ఇపుడు శ్రీలంక రుణభారంలో సగానికిపైగా చైనాకే చెల్లింపులు చేయాల్సి వస్తోంది. హంబన్‌తొట్టయి ఓడరేవును ఆధునీకరణ పేరుతో లీజుకిచ్చి చైనాకు రెడ్‌కార్పెట్ వేసింది. ఇపుడు ఆనాటి పాలకుల లోపభూయిష్ట నిర్ణయాలకే ప్రజలు మూల్యం చెల్లించారు. వీటినుంచి బయటపడేందుకు ప్రస్తుత అధ్యక్షుడు సుదీర్ఘ అనుభవంఉన్న రణిల్ విక్రమ్‌సింఘే భారత్‌తో సత్సంబంధాలను మరింత పెంచుకోవాలని చూస్తున్నారు. అందువల్లనే 13వ అధికరణాన్ని యధావిధిగా అమలు చేసేందుకు సైతం వెనుకాడటం లేదు. అయితే సింహాళీయుల నుంచి వస్తున్న వ్యతిరేకతను సర్దుబాటు చేసుకోవడంలోనే ఇపుడు రణిల్ సామర్థ్యం వెల్లడవుతుంది. మొత్తం మీద భారత్ జోక్యంతో ఇపుడు శ్రీలంకలోని తమిళులకు ప్రత్యేకప్రతిపత్తి ఏర్పడుతున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక, కార్యరూపంలో సాధించి చూపెట్టు.



స్వామి వివేకానంద

మాట్లాడటం కంటే అధికంగా వినాలని, అధికంగా చూడాలని భగవంతుడు మనకు రెండు కళ్లు, రెండు చెవులు ఇచ్చి నోరు మాత్రం ఒక్కటే ఇచ్చాడు.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### కనీస సౌకర్యాలు కల్పించాలి!

ప్రతి శుక్రవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ వెళ్లే సుబేదారు గంజు ఎక్స్‌ప్రెస్‌రైలులో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సుమారు ముప్పయి అయిదు గంటలపాటు సాగే ఈప్రయాణంలో రైల్‌లో కిచెన్ సెంటర్ లేకపోవడంతో టీ, కాఫీ, టిఫిన్, భోజనం లేకుండా ప్రయాణికులు వెళ్లే పరిస్థితి ఉంది. మంచినీటి బాటిళ్లు కూడా దొరకని పరిస్థితి. అదే విధంగా స్పెషల్ ట్రైన్ అయిన ఈ రైలుఖచ్చితంగా సమయపాలన పాటించకుండా ఆలస్యంగా బయలుదేరడమే గాక ఆగిన చోట గంటలపాటు నిలిపివేరే రైళ్లను పంపడం ప్రయాణికులు నానా యాతన పడుతూ ఎందుకు ఎక్కాము బాబోయ్ అనే ఫీలింగ్ కలుగుతుంది. రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆలస్యంగా రైళ్లు నడపడంవల్ల శారీరకంగా, మానసికంగా కృంగిపోతున్నారు. ఇకనైనా ట్రైన్‌లో అన్ని వసతులు కల్పించాలి.

-కె. సతీష్,రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అన్ని విపత్తులకు మానవుడే కారణం!

భూమ్మీద మనిషితో సహజీవనం చేసే జీవులు శరవేగంతో అంతరిస్తున్నాయి. గత 50ఏళ్ల నుంచి వెన్నెముక గల ప్రాణులు సగటున 68 శాతం మేరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం 35వేల జాతులు అంతరించేదశలో ఉన్నాయి. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ చెబుతున్న మాట ఇది. పారిశ్రామిక విప్లవం ఆరంభమైనప్పటి నుంచే ఇది మొదలైంది. గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలు, ఓజోన్‌పొర తగ్గటం దగ్గర్నుంచి అడవులనరికివేత, ప్లాస్టిక్‌వ్యర్థాలు, జంతువుల అక్రమ వ్యాపారంవరకూ అన్నీ పర్యావరణానికి హానిచేస్తూనే వస్తున్నాయి. జీవులను ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టేస్తూనే ఉన్నాయి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

### ఆన్‌లైన్ మోసాలను అరికట్టాలి

దేశవ్యాప్తంగా ప్రతీరోజు ఎవరో ఒకరు, ఎక్కడో ఒక దగ్గర ఆన్‌లైన్ మోసానికి బలవుతున్నారు. మోసగాళ్లు ముఖ్యంగా ఇటువంటి మోసాలకు వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలను ఎంచుకుంటున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ సొమ్ము సంపాదించవచ్చని, ఇంటి వద్ద నుండే పని చేసుకుంటూ జీతం తీసుకోండంటూ లింక్ పంపిస్తారు. అది క్లిక్ చేయగానే మనఅకౌంట్ వివరాలన్నీ తెలుసుకొని అకౌంట్‌లో డబ్బులని కొల్లగొడుతున్నారు. అజ్ఞాత వ్యక్తులు పంపించిన లింకులు తెరవరాదని ప్రజలందరినీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారికి అవగాహన కల్పించాలి.

-కె.రామరావు, నల్గొండజిల్లా

### నాణ్యమైన సేవలు అందించాలి

కొన్ని పెట్రోలు బంకులు వాహన వినియోగదారులను వివిధ రకాలుగా మోసంచేస్తున్నాయి. పెట్రోల్‌లోనాప్తా అనే రసాయన మిశ్రమం కలపడం ద్వారా కల్తీకి పాల్పడుతున్నారు. అలాగే ఇంధనం సాంద్రతను చూపకపోవడం, వాస్తవం కంటే ఎక్కువ రీడింగ్‌చూపించేటట్లుగా మీటర్‌లను అమర్చడం, పొడవైన పైపుల ద్వారా వాహనాలలోనికి ఇంధనాన్ని నింపడం ద్వారాను, ఇంధనం కొలత సరిచూడటానికి తగినకొలత పాత్రలను అందుబాటులో ఉంచకపోవడం, ఇంధనం నింపేటప్పుడు మీటర్‌ను జీరో చేయకపోవడం వంటి చర్యలతో వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఇలా చేయడం వలన వాహనాల ఇంజన్ దెబ్బతినడమేకాక వాహనదారుల జేబులు ఖాళీ అవుతున్నాయి. ఫిర్యాదు పుస్తకాన్ని ఇవ్వడానికి కూడా బంకు యజమాన్యాలు నిరాకరిస్తున్నారు. ఇటువంటి వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించే విధంగా చూడాలి.

-డి. మోహన్, శ్రీకాకుళంజిల్లా

### బకాయిలు చెల్లించేదెప్పుడు?

నిత్యవసర, విద్యుత్, రవాణా, గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువులధరలు గతరెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఏ) చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతన సవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ రుణాలు, రవాణా ఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలుగత మూడేళ్లుగా చెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పులపాలై అవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు.

-ఎం. ధర్మరాజు, ధవళేశ్వరం

### నీటి కాలుష్యాన్ని నివారించాలి

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకివదులుతున్నారు. దానివల్ల అనేకప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధం చేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేలా చూడాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి!

*రాజకీయ ఎత్తులు జిత్తులతో విలువైన ప్రజాకాలాన్ని వృధా చేయరాదు. ప్రజాసమస్యలను పరిష్కరించాలి. అలా ప్రజాప్రయోజనాల చట్టాలు రావాలి. చర్చలు జరగాలి. పాలకులు తమకు నచ్చిన విధంగానో, తోచినట్లుగానో పాలించడం కాదు. ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించేలా సాంఘిక, ఆర్థిక, రాజకీయ, లింగపరంగా వివక్ష లేకుండా సమానత్వాన్ని సాధించడం కోసం చట్టాలు రావాలి. దేశ సంపద ఏమైపోతుంది? కొంతమంది ఆస్తులు కొండలుగా పెరిగిపోవడం, మెజార్టీ ప్రజావర్గాలు దరిద్రంలో కొట్టుమిట్టాడడం, అవినీతి, అప్పులభారం, నిరుద్యోగం, ఉపాధి లేమి, రైతుల ఆత్మహత్యలు లాంటి ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యవస్థీకృత లోపాలు ప్రజల పాలిట శాపాలుగా మారినాయి. పార్టీలు మారుతున్నాయి.*



మేకిరి దామోదర్

ప్రజారంజక పాలన అనేది ఒక గొప్ప బాధ్యతతో కూడిన నైపుణ్యం. అందులో ఆరితేరితేనే ప్రజలు ఇచ్చిన అధికార పీఠానికి సార్థకత చేకూర్చిన వారవుతారు. పాలకుడిగా ప్రజలు మోస్తున్నా.. ప్రజలందరినీ తాను మోయాలి. లేకుంటే అధికార పీఠం నుండి పడదోయడం తప్పదు. పాలితుల రక్షణ బాధ్యతలకై కష్టనష్టాల్లో కన్నతండ్రి ఎలా తోడుగా ఉంటాడో, బిడ్డ ఏడ్పు విని తల్లి ఎలా పరుగెడుతుందో ప్రజలు ఆపదల్లో ఉన్నప్పుడు పాలకులు అలా పరుగెత్తాలి. వారే నిజమైన ప్రజాసేవకులు. ప్రజా పాలకులకు మంచి పేరు ప్రతిష్టలు రావాలన్నా, అప్రతిష్ట రావాలన్నా? వారి చేతుల్లోనే ఉంది. నిజాయితీపరులను గౌరవిస్తూ అవినీతిపరులను శిక్షిస్తూ ప్రజలను రక్షిస్తూ ప్రజారంజక పాలన అందిస్తూ శ్రేయో రాజ్యాన్ని నిర్మించాల్సి ఉంటుంది. కానీ నేడిప్పుడు పాలకులు గిట్టనివారైన, మాట వినని వారైనా ప్రశ్నించే వారిపై కఠిన చట్టాలతో శిక్షలు వేస్తూ, దండిస్తూ చెడ్డ పేరు తెచ్చుకుంటున్నారు. తమకు ఇష్టమైన వాళ్ల ఎన్ని తప్పులు, ఎంత అవినీతి చేసినా క్షమించి వదిలేయడం, వారిని చూసి చూడనట్లు ఉండడం జరుగుతుంది. గిట్టనివారు చిన్నతప్పు చేసినా పెద్దపెద్ద శిక్షలు విధించడం లాంటి చర్యల వల్ల మంచి పాలకులు కాలేరు. దీనికితోడు అపకీర్తిని తెచ్చిపెడుతుంది. ప్రజాపాలన అంటే కల్లబొల్లి మాటలు, ఆచరణకాని హామీలు, అరచేతిలో స్వర్గం చూపడం కానేకాదు. పారదర్శకమైన ఆచరణ. అవినీతి, బంధుప్రీతి లేని సచ్ఛీల పాలకులనే ప్రజలు రక్షిస్తారు. లేకుంటే ఎంతటి సమర్థుడైన పాలకుడైనా ప్రజావ్యతిరేక హోరులో కొట్టుకపోక తప్పదు. మనదేశంలో సార్వత్రిక ఎన్నికలు చేరువవుతున్న వేళ దేశంలోని రాజకీయ పార్టీలు రెండు కూటములుగా ఏర్పడ్డాయి. ఎన్డీయే కూటమిలో 38 పార్టీలు, ఇండియా కూటమిలో 26 పార్టీలు చేరాయి. మన దేశంలో బహుళ పార్టీ పాలన విధానంలో రాజకీయ పార్టీలు వస్తూంటాయి, పోతుంటాయి. కానీ ఈ దేశంలోని ప్రజల కోసం ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగ బద్ధంగా పాలన అందిస్తూ ప్రజాసంక్షేమానికి రక్షకులుగా, కాపలాగా పాలకులు నిలబడాల్సి ఉంది. రాజ్యాంగబద్ధమైన స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, వ్యవస్థలను స్వేచ్ఛగా స్వతంత్రంగా పనిచేయనివ్వాలి. వారి స్వేచ్ఛకు ఆటంకం కల్పించరాదు. చట్టసభల్లో చేసే చట్టాలపై ప్రజాస్వామ్యబద్ధంగా చర్చజరగాలి. ఏకపక్ష నిర్ణయాలు, మందబలంతో చట్టాలను ఆమోదించుకోవడం ఎంత మాత్రం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఏర్పడిన 'ఇండియా కూటమి' ఆ లక్ష్యానికి చేరుకుంటుందా! అని విశ్లేషకులు ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. స్వార్థపూరిత అస్థిర కూటమిలతో ఈ దేశానికి అవస్తే అంటున్న ఎన్డీయేను చూస్తున్నారు. నూతన పార్లమెంట్ భవనంలో కొలువు తీరుతున్న వేళ ఇరుకూటముల ప్రవర్తన,



పనితీరును ప్రజలు ఆసక్తిగా వింటుంటారు. రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తుంటారనే విజ్ఞతతో మెలగండి. జులై 20 నుంచి మొదలై ఆగస్టు 11 వరకు జరిగే వర్షాకాల పార్లమెంటు సమావేశాలు 17 రోజుల పనిదినాల కార్యకలాపాలు జరగనున్నాయి. ఇందులో ఆరు పాత బిల్లులతోపాటు 31బిల్లుల జాబితాలను కేంద్ర ప్రభుత్వం సిద్ధంచేసినట్లు తెలుస్తుంది. ఈ బిల్లులతోపాటు అనేక ప్రజా సమస్యలపై ఎన్డీయే, ఇండియా కూటములు అస్త్రశస్త్రాలతో పార్లమెంటులో ఒకరినొకరు నిలదీసుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఈ రెండు కూటములు ప్రజామన్ననను పొందడం కోసం రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఒకరిపై ఒకరు పరస్పరం దూషించుకుంటూ ఇరకాటంలో పెట్టేలా వ్యూహ ప్రతివ్యూహాలు, పథక రచనలతో తలమునకలై ఉన్నారు. ప్రధానంగా మణిపూర్ మారణకాండ, ఢిల్లీ ఆర్డినెన్స్, ఉమ్మడి పౌరస్మృతి (యూసిసి), ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, మహిళా రిజర్వేషన్ల బిల్లు, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, రైల్వే భద్రత, అతివృష్టి, అనావృష్టులు, సరిహద్దుల్లోని పరిస్థితుల వంటి అనేక ఇతర అంశాలను చర్చకు వచ్చేలా చూడాలని 'ఇండియా' కూటమి భావిస్తుంది. వీటిని అన్నింటిని తిప్పికొడుతూ అధికార దర్పంతో ఇండియా కూటమిని ఇరకాటంలో పెట్టడానికి పాలకపక్షం సిద్ధమవుతుంది. అంతేకాకుండా గతంలో రాజకీయ కూటముల విఫల చరిత్రను ఏకరువు పెడుతూ, తామే ఈ దేశానికి సమర్థవంతమైన పాలన అందించగలమని, ఈ పార్లమెంటు సమావేశాలను వేదికగా అధికార ఎన్డీయే కూటమి శతవిధాలా ప్రయత్నిస్తుంది. రాజకీయ ఎత్తులు జిత్తులతో విలువైన ప్రజాకాలాన్ని వృధా చేయరాదు. ప్రజాసమస్యలను పరిష్కరించాలి. అలా ప్రజాప్రయోజనాల చట్టాలు రావాలి. చర్చలు జరగాలి. పాలకులు తమకు నచ్చిన విధంగానో, తోచినట్లుగానో పాలించడం కాదు. ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించేలా సాంఘిక, ఆర్థిక, రాజకీయ, లింగపరంగా వివక్ష లేకుండా సమానత్వాన్ని సాధించడం కోసం చట్టాలు రావాలి. దేశ సంపద ఏమైపోతుంది? కొంతమంది ఆస్తులు కొండలుగా పెరిగిపోవడం, మెజార్టీ ప్రజావర్గాలు దరిద్రంలో కొట్టుమిట్టాడడం, అవినీతి, అప్పులభారం, నిరుద్యోగం, ఉపాధి లేమి, రైతుల ఆత్మహత్యలు లాంటి ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యవస్థీకృత లోపాలు ప్రజల పాలిట శాపాలుగా మారినాయి. పార్టీలు మారుతున్నాయి. మొన్ననే 75 ఏళ్ల స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకున్నాం. కానీ ఈ దేశంలో సమస్త అవ్యవస్థలను ఎవరు బాగుచేయలేకపోతున్నారు. ప్రపంచం లో ఏ రంగాన్ని చూసినా అన్నింటా అధమస్థానంలోనే ఉంటున్న ది మనదేశం. నిజం కాదా! అంతేకాదు మన పొరుగు దేశాలైన మనకన్న చిన్నదేశాల కంటే మనం సమానత్వం, ప్రజాస్వామ్యం, మహిళా స్వేచ్ఛ, ఆర్థికంగా, మత సామరస్యతలోనూ ఇలా ఏ రంగంలోనైనా, ఏ వ్యవస్థలోనైనా స్వేచ్ఛ, సమానత్వంలో మన దేశం దిగజారిపోవడంపై ఈ పార్లమెంటు సమావేశాలలో రెండు కూటములు, ఎన్డీయే, ఇండియాలు ప్రజాసమస్యలపై చర్చ జర పాలి. రాజకీయాలకతీతంగా ప్రజాసమస్యలే అజెండాగా చర్చ జరిగి ప్రజారంజక చట్టాలు రావాలి. అవి క్షేత్రస్థాయిలో రాజకీయాలకు అతీతంగా అమలుజరిగి సమ్మిళిత అభివృద్ధి సాధించబడాలి. కులాలు, మతాలు, ప్రాంతాలు లింగపరంగా వివక్ష చూపుతూ భావోద్వేగాలు, ఆత్మగౌరవాల్ని రెచ్చగొట్టే ఓటు బ్యాంకు రాజకీయాలు ఎంతమాత్రం ఏ కూటమికైనా మంచిదికాదు. ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుల ధన, మాన, ప్రాణ త్యాగాలకు ఇచ్చే గౌరవం ఇదేనా! ఆనాటి సమర యోధుల త్యాగాల స్ఫూర్తితో నేటి ఈ సమాజం గుణపాఠం ఎంతో నేర్చుకోవాల్సిందే. ఒక్కసారి ఆలోచించండి నేటి ప్రజాప్రతినిధుల్లారా. ●

# నాణ్యమైన న్యాయానికి మరోమెట్టు!



తడకమళ్ల మురళీధర్

న్యాయసేవల చట్టం 1987 నవంబర్ 9,1995 నుండి అమల్లోకి తీసుకురాబడింది. ఈ చట్టానికి అనుగుణంగా జాతీయస్థాయిలో నేషనల్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ, రాష్ట్ర స్థాయిలో స్టేట్‌లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఏర్పడ్డాయి. అదే విధంగా జిల్లా, మండల/తాలూకా స్థాయిల్లో న్యాయసేవల ఆథారిటీలు పనిచేస్తున్నాయి. సుప్రీం కోర్టులోని అత్యంత సీనియర్ జడ్జి జాతీయస్థాయిలో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా, రాష్ట్ర హైకోర్టులోని అత్యంత సీనియర్ జడ్జి రాష్ట్ర స్థాయి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా, ప్రధాన జిల్లా జడ్జి జిల్లాస్థాయి ఛైర్మన్‌గా, ఆయా మండల/తాలూకాల్లోని సీనియర్ జడ్జి మండల స్థాయి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఈ చట్టం ముఖ్యఉద్దేశ్యం అందులో నిర్వచించబడిన అర్హతగల అభ్యర్థులకు ఉచిత న్యాయ సేవలను అందించడం ప్రజలకు న్యాయవిజ్ఞాన సదస్సుల ద్వారా చట్టాలపై అవగాహన కల్పించడం, కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్‌లను నిర్వహించి న్యాయవ్యవస్థపై భారాన్ని తగ్గించడం. కేసుల సత్వర పరిష్కారం కోసం, అర్హతగల కక్షిదారులకు ఉచిత, నాణ్యమైన సహాయం అందించే దిశగా నేషనల్ లీగల్‌సర్వీసెస్ ఆథారిటీ ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలతో ప్రయోగాలు చేపడుతుంది. ఇంతకుముందు న్యాయవాదిని నియమించుకోవడానికి ఆర్థిక స్తోమతలేని నిందితుడికి క్రిమినల్‌కేసుల్లో ప్యానెల్ న్యాయవాదిని నియమించేవారు. ఆ విధంగా పార్ట్‌టైమ్‌గా నియమింపబడ్డ ప్యానెల్ న్యాయవాది తన ఇతర కేసుల మూలంగా ఏకాగ్రత చూపించకపోవడం, సాక్షుల విచారణ సందర్భంలో కోర్టు ముందు అందుబాటులో ఉండకపోవడం, తద్వారా నిందితుడు సత్వర న్యాయమే కాకుండా, నాణ్యమైన న్యాయం అందుకోలేక ఇబ్బంది పడేపరిస్థితి ఉండేది. ఈ సమస్యలను అధిగమించడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీకొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టింది. జిల్లా కేంద్రంలోని పార్ట్‌టైమ్ ప్యానెల్ న్యాయవాదుల స్థానంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్



న్యాయవాది, డిప్యూటీ చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది, సహాయ లీగల్ ఎయిడ్‌డిఫెన్స్ న్యాయవాది అనేపేర్లతో కాంట్రాక్టు పద్ధతిని పూర్తిస్థాయిలో నియమించారు. సెషన్స్ కోర్టు, అసిస్టెంట్ సెషన్స్‌కోర్టు, మేజిస్ట్రేట్ కోర్టుల్లో న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని నిందితులు కోరినట్లయితే క్రిమినల్ కేసుల్లో డిఫెన్స్ న్యాయవాదిగా వీరిని నియామకం చేస్తారు. ఇందుకు అర్హతలు వరుసగా పది సంవత్సరాలు, ఏడు సంవత్సరాలు, మూడు సంవత్సరాలపాటు క్రిమినల్ కేసులు చేసిన న్యాయవాదిగా అనుభవం ఉండాలి. ప్రధాన జిల్లా జడ్జితో కూడిన న్యాయమూర్తుల కమిటీ అర్హులైన న్యాయవాదుల నుండి దరఖాస్తులు స్వీకరించి మొదటగా రెండు సంవత్సరాలు పాటు కాంట్రాక్టు నియామకాలు చేస్తుంది. ఉద్యోగంలో వారి కొనసాగింపు పనితనం మీద ఆధారపడి ఉంటుంది. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈపద్ధతి మొదటగా జిల్లా కేంద్రానికి మాత్రమే పరిమితం చేశారు. నియామకం ఉన్నన్ని రోజులువారు ప్రైవేటుగా సివిల్ లేదా క్రిమినల్ కేసులు చేయడానికి అనర్హులు. వీరు అరెస్ట్, రిమాండ్, బెయిల్, సాక్షుల విచారణ, తీర్పు, అప్పీలు, నకళ్లు తీసుకోవడం లాంటి అన్ని పనుల్లో నిందితుడికి తోడ్పడాలి. న్యాయసేవల కార్యదర్శి ఆదేశాల ననుసరించి కారాగారాన్ని సందర్శించి న్యాయవాదులను నియమించుకోలేని నిందితులకు తగిన విధంగా సహకరించాలి. చీఫ్ లీగల్‌ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది, డిప్యూటీ చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది సంవత్సరంలో 15రోజులు, అసిస్టెంట్ లీగల్‌ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది 12రోజులు మించి సెలవు తీసుకునే అవకాశం లేదు. జిల్లాకోర్టులో వీరికి సరైన ఆఫీసు రూములు ఇవ్వాలి. కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇంటర్నెట్, టెలిఫోన్, స్టేషనరీ, ఆఫీసు అసిస్టెంట్, ఆఫీసు సబార్డినేటు సౌకర్యంకల్పించాలి. కేసు విషయంలో క్లయింట్లతో సంప్రదింపుల కొరకు అవసరమైన క్యాబిన్ ఏర్పరచాలి. వీరి వేతనం జిల్లా కేంద్రం జనాభా ఆధారంగా ఏ,బి,సి అనే మూడు తరగతులుగా విభజించి గరిష్టంగా లక్ష రూపాయలు, కనీసంగా ఇరవైవేల రూపాయలుగా నేషనల్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ వారు నిర్ణయించారు. సంబంధిత జిల్లాజడ్జి పరిశీలనలలో డిఫెన్స్ న్యాయ వాది పనితనం ఉంటుంది. అది జవాబుదారీ తనాన్నిపెంచుతుంది. డిఫెన్స్ న్యాయవాది నిందితుడికి, కోర్టుకు అందుబాటులో ఉంటే, కేసుల విచారణలో వేగం పెరుగుతుంది. ప్రైవేట్ కేసుల భారం లేనందున కోర్టుముందున్న క్రిమినల్ కేసుల్లోనే ఏకాగ్రత ఉంటుంది. మరోవంక ఈ స్కీం కింద నియమించబడ్డ పేద న్యాయవాదులకు ఆర్థిక ప్రోత్సాహం, భద్రత భరోసా మాత్రమే కాకుండా క్రిమినల్ కేసుల్లో అనుభవం, విజ్ఞానం పెరుగుతుంది. ●

(రచయిత: జిల్లా జడ్జి (రిటైర్డ్))

# పవన్‌కు బిజెపి తత్వం బోధపడేనా?

కైలసాని శివప్రసాద్

ఈ నెల 18వ తేదీ ఢిల్లీలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీయే సమావేశానికి అందరూ ఊహించినట్లుగానే జనసేనాని పవన్ కళ్యాణ్‌కు ఆహ్వానం అందింది. జనసేన తన మిత్రపక్షమే అని రాష్ట్ర, జాతీయ కమలదళం నేతలు పలు పర్యాయాలు బహిరంగంగా చెపుతున్నా జనసేనాని మాత్రం ఈ విషయంలో ఇప్పటివరకు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తూ వస్తున్నారు. అదే విధంగా రాష్ట్ర, జాతీయ కమల దళం నొచ్చుకునే విధంగా పవన్ కళ్యాణ్ గతంలో అనేక పర్యాయాలు తనమాటలు, తన కార్యాచరణతో ప్రవర్తించారు. తెలంగాణా రాష్ట్రంలో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో ఏకంగా బిజెపి అభ్యర్థిని కాదని టిఆర్‌యస్‌అభ్యర్థిని గెలిపించమని జనసేనాని పిలుపు ఇవ్వడం అప్పట్లో పెద్ద దుమారమే రేగింది. అయినా బిజెపి రాష్ట్ర, జాతీయ నాయకత్వాలు పవన్ కళ్యాణ్ విషయంలో నిగ్రహంతో, అపారమైన పరిణితితో వ్యవహరించాయి. చిత్ర పరిశ్రమలలో పవన్ కళ్యాణ్‌కు అపారమైన అభిమానుల దండు ఉందనేది జగమెరిగిన సత్యం. అదేసమయంలో సినీ పరిశ్రమలో పవన్‌కు ఉన్న చరిష్మా ఎలాగైనా పార్టీకి ఉపయోగించుకోవాలనే బిజెపి నాయకత్వం జనసేనాని విషయంలో ఓర్పుతో వ్యవహరిస్తుంది అనిఎవరైనా అనుకుంటే అదివారి పొరపాటే. నరేంద్రమోడీ, అమిత్‌షాల నాయకత్వంలోని ప్రస్తుత బిజెపిమాట వినని ఉద్ధవ్ థాకరే, శరద్‌పవార్ లాంటి మహామహుల రాజకీయ భవిష్యత్తు ఏవిధంగా పతనమవుతుందో దేశ రాజకీయాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో రాజకీయ నాయకునిగా పరిణితి చెందకపోవడం వలనే రాష్ట్ర, జాతీయ బిజెపి నాయకత్వాలు పవన్ కళ్యాణ్ విషయంలో ఉదాసీనంగా ఉన్నాయనేది నిర్వివాదాంశం. తాను ముఖ్యమంత్రి అవ్వకపోయినా పర్వాలేదు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిపై వై.యస్. జగన్ మోహన్‌రెడ్డిని మాత్రం 2024లో జరగబోయే సాధారణ ఎన్నికల్లో ఎలాగైనా ఓడించాలని జనసేనాని వ్యక్తిగతంగా తీవ్రమైన పట్టుదలతో ఉన్నారనేది బహిరంగ రహస్యం. అదే సమయంలో రాష్ట్రంలో కేవలం జనసేన, బిజెపి రెండు పార్టీల బలం జగన్‌ను ఓడించడానికి సరిపోవని, పవన్ కళ్యాణ్‌గట్టిగా నమ్ముతున్నారు. అందులో భాగంగానే తెలుగుదేశం పార్టీని మళ్లీ బిజెపికి దగ్గర చేసి తెలుగుదేశం, జనసేన, బిజెపి మూడు పార్టీలు కలిసి 2024 ఎన్నికల్లో పోటీ చేసేటట్లు బిజెపి అగ్రనాయకత్వాన్ని ఒప్పించాలని పవన్ కళ్యాణ్ సర్వశక్తులు ఒడ్డడం గమనార్హం. ఈ విషయం పలుసభలలో పవన్ కళ్యాణ్ బహిరంగంగా చెప్పడం జగద్విదితం. ఈ విషయాన్ని బిజెపి జాతీయ అగ్రనాయకత్వానికి కూడా జనసేనాని స్వయంగా తేటతెల్లంచేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. అశేషమైన అభిమానుల బలం కలిగిన ఒక రాష్ట్రపార్టీ అధ్యక్షుని స్థాయిలో ఉన్నవ్యక్తి తననుతాను తక్కువ చేసుకుంటూ తెలుగుదేశం పార్టీ పంచన చేరుదామ్ మీరు రండి అని పిలవడం పవన్ కళ్యాణ్ పరిణితి లేని రాజకీయ పరిజ్ఞానం బిజెపి జాతీయ నాయకత్వానికి తేటతెల్లం అయింది. ఎన్నికల్లో తాము గద్దెనెక్కేందుకు పక్కపార్టీలను ఓడించాలనుకోవడం రాజకీయ పార్టీల సహజ లక్షణం. అందుకు పూర్తి వైవిధంగా జగన్ మోహన్‌రెడ్డిని ఓడించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి పీటంపై కూర్చోపెట్టేందుకు బిజెపి అగ్రనాయకత్వం ఒప్పుకుంటుందని జనసేనాని భావించడం ఖచ్చితంగా అది భ్రమే! చంద్రబాబునాయుడును బిజెపికి దగ్గర చేసేందుకు పవన్ కళ్యాణ్ తోపాటు అనేక మంది ప్రస్తుత, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు ఢిల్లీలో సర్వశక్తులు ఒడ్డుతున్నారనేది నిర్వివాదాంశం. అందులో భాగంగానే ఇటీవల అమిత్‌షా, జెపి నడ్డాలతో చంద్రబాబునాయుడు కలయిక ఏర్పాటుజరిగిందనడంలో ఎటువంటి సందేహంలేదు. జగన్‌మోహన్ రెడ్డి ఎన్డీయే కూటమిలో లేకున్నా ప్రధాని నరేంద్ర మోడీతోపాటూ బిజెపి అగ్ర నాయకత్వానికి మిక్కిలి ప్రీతిపాత్రుడు అని నొక్కివక్కాణించవచ్చు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి జగన్‌మోహన్ రెడ్డి పార్టీ నాయకత్వంలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎగువ, దిగువ సభలలో తన సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఉంది. ఆ సమయంలో కేంద్రం తీసుకునే నిర్ణయాల వలన రాష్ట్రంలో తమపార్టీకి జరిగే చెడును కూడా జగన్‌లెక్కచేయడం లేదు. కనుక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని దూరం చేసుకుని చంద్రబాబు నాయుడుని అందలమెక్కిస్తే బిజెపికి వచ్చే లాభం ఏమీ ఉండదు అని బిజెపి అగ్రనాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుత జగన్ ప్రభుత్వంలో బిజెపి జనసేనలు తమ కార్యక్రమాలు స్వేచ్ఛగా చేసుకుంటూ ఉన్నాయి. గత చంద్రబాబు ప్రభుత్వంలో బిజెపి, జనసేన పార్టీలు మరింత దిగజారాయి. పొత్తుల వలన తమ పార్టీకి జరుగుతున్న నష్టాన్ని గుర్తించిన బిజెపి జాతీయ నాయకత్వం రాష్ట్రంలో బిజెపి సొంతంగా బలపడేందుకే పెద్దపీటవేస్తున్నట్లు తమ కార్యాచరణ ద్వారా ఇటీవల తేటతెల్లం చేసింది. అందులో భాగంగానే విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావలసిన రెవెన్యూలోటు నిధులు, పోలవరం ప్రాజెక్టుకు నిధులతో పాటూ రాష్ట్రానికి ఆర్థికంగా అనేక విధాలుగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తుంది అనేది నిర్వివాదాంశం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలలో ప్రత్యేక హోదా విషయంలో బిజెపి జాతీయనాయకత్వం తీవ్రమైన అపకీర్తి మూటగట్టుకుంది. అందువలన ప్రత్యేకహోదా స్థానంలో ఇస్తామని చెప్పిన ప్రత్యేక ప్యాకేజీకి సంబంధించిన నిధులు కూడా త్వరలో కేంద్రప్రభుత్వం విడుదల చేయనున్నట్లు ఇప్పటికే వార్తలు షికారు చేస్తున్నాయి. ప్రత్యేకహోదా విషయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో జరిగిన వాస్తవ పరిస్థితితో పాటు తాము రాష్ట్రానికి ఇప్పటివరకు చేసిన, భవిష్యత్తులో చేయబోయే మేలును ప్రజలలోకి బలంగా పంపేందుకు వ్యక్తిగత చరిష్మా కలిగి సమర్థవంతమైన నాయకురాలిగా పేరుగడించిన దగ్గుబాటి పురందేశ్వరిని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలిగా జాతీయ నాయకత్వం నియమించారనడంలో ఎటువంటి సందేహం లేదు. దేశంలోని వివిధ రాష్ట్రాలతోపాటు మహారాష్ట్రలో జరిగిన రాజకీయ పరిణామాలే దీనికి నిదర్శనం. 12 సంవత్సరాలుగా ప్రత్యక్ష రాజకీయాలలో ఉన్న పవన్ కళ్యాణ్ ఈ విషయాలు గ్రహించలేకపోవడం ఆశ్చర్యకరం. చిత్రపరిశ్రమలలో తనకు ఉన్న అశేషమైన అభిమానుల బలాన్నిరాజకీయాల్లో తమపార్టీకిఅనుకూల ఓటు బ్యాంక్‌గా మలచుకోవడంలో పవన్ కళ్యాణ్ ఇప్పటివరకు వైఫల్యం చెందారు. అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలోనూ జనసేనాని సఫలీకృతులు కాలేకపోయారు. పవన్‌కళ్యాణ్‌కు బిజెపి అత్యధిక ప్రాముఖ్యత ఇవ్వడం గమనార్హం. బిజెపి తనకుఇస్తున్న గౌరవం నిలబెట్టుకోవాలంటే అది ఖచ్చితంగా జనసేనాని చేతిలోనే ఉంది. కనుక ఇప్పటికైనా బిజెపి జాతీయ నాయకత్వం మనసెరిగి రాష్ట్రంలోని వాస్తవ రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా స్థిరమైన నిర్ణయాలు తీసుకుంటూ దీర్ఘకాలిక రాజకీయాలు చేస్తేనే పవన్ కళ్యాణ్‌కు రాష్ట్రంలో మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుంది. ●

## మణిపూర్ ఇద్దరు మహిళల కేసులో ఆరోనిందితుడి అరెస్టు

**ఇంఫాల్, జులై 23:** మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనకు సంబంధించి మణిపూర్‌పోలీసులు ఆరో నిందితుడిని అరెస్టు చేసారు. శనివారం మరో నిందితుడు అరెస్టు అయ్యాడు. ఐదుగురుప్రధాన నిందితులు ఒక బాల నేరస్థుడితోపాటు మొత్తం ఆరుగురిని అరెస్టుచేసినట్లు మణిపూర్ పోలీసులు ట్వీట్ చేసారు. ఎలాంటి ఉద్రిక్తతలు చెలరేగకుండా మణిపూర్‌పోలీసులు కేంద్ర బలగాలతో రాష్ట్రవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టంచేసారు. పలు అనుమానిత స్థావరాలపై దాడులు నిర్వహించి నిందితులను పట్టుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మే 4న ముగ్గురు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన గుంపునకు చెందిన అరెస్టు అయిన నలుగురు నిందితులను 11 రోజుల పోలీస్ కస్టడీకి ఇచ్చారు. పెద్ద ఎత్తున తరలివెళ్లిన మహిళలు ఈకేసులో ప్రధాన నిందితుడి ఇంటిని తగులబెట్టినట్లు మీడియా సంస్థలు వెల్లడించాయి. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించడం మహిళలన్ని నగ్నంగా ఊరేగించిన నిందితులను చట్టపరంగా శిక్షించడం తమ ముందున్న కర్తవ్యమని ప్రభుత్వం ప్రకటించింది. దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేదిలేదని మణిపూర్ సీఎం ప్రకటించారు.



## ప్రధాని విదేశ పర్యటనలకు 1.79 కోట్ల వ్యయం

**న్యూఢిల్లీ,జులై 23:** ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గడచిన రెండునెలల్లో నిర్వహించిన విదేశీ పర్యటనలకు గాను కేంద్రం 1.79 కోట్లరూపాయలు వ్యయంచేసినట్లు స్పష్టం చేసింది. మే, జులై నెలల్లో ప్రధాన మంత్రి ఏడు దేశాల్లో పర్యటించారు. వీటిలో అమెరికా, ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యాలుకూడా ఉన్నాయి. విదేశాంగశాఖ వివరాలప్రకారం మే 19వ తేదీనుంచి జులై 15 తేదీలమధ్య మోదీ జపాన్, పపువా న్యూగునియా, ఆస్ట్రేలియా, యుఎస్, ఈజిప్టు, ఫ్రాన్స్, యుఎఇ దేశాల్లో పర్యటించారు. ఈ పర్యటనలకుగాను 1,79,389,717 రూపాయలు వ్యయం చేసినట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. ప్రధాని విదేశీపర్యటనలకు ఖర్చులన్నీ కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని, కేబినెట్‌మంత్రుల పర్యటనలకు మాత్రం ఆయాశాఖ మంత్రిత్వ శాఖలనుంచి వ్యయంచేస్తారని తెలిపింది. వివిధ ప్రపంచదేశాలతో మరింత సన్నిహిత సంబంధాలను పెంపొందించుకునేందుకుగాను ప్రధానిస్థాయిలో పర్యటనలు జరుగుతాయి. ద్వైపాక్షిక, ప్రాంతీయ,అంతర్జాతీయ స్థాయిల్లోకూడా ఈ పర్యటనలు, భేటీలు జరుగుతాయి. ఈ పర్యటనలతో భారత్ విదేశీ పాలసీ లక్ష్యాలను అవగాహన చేసుకోవడంతోపాటు భారత విదేశాంగ విధానాన్ని ఇతర దేశాలకు స్పష్టం చేసినట్లవుతుందని విదేశాంగ ప్రతినిధులు చెబుతున్నారు. ఉన్నతస్థాయిలో భారత విదేశాంగ విధానం, వాణిజ్య, దౌత్యసంబంధాలు పెంపొందించుకునేందుకే ఈ పర్యటనలు దోహదం చేస్తాయని విదేశాంగశాఖ ప్రకటించింది.

## చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నా, పార్లమెంటులో చర్చకు రండి : కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్



**న్యూఢిల్లీ, జులై 23:** మణిపూర్‌లో చోటుచేసుకున్న సంఘటనలకు సంబంధించి అనేక దారుణాలు బయటకు వస్తూనే ఉన్నాయి. ఈ విషయంపై పార్లమెంటులో తక్షణ చర్చ జరపాలని విపక్ష పార్టీలు పట్టుబడుతుండటంతో సమావేశాలపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈ క్రమంలో మణిపూర్ అంశంపై జరిగే చర్చలో పాల్గొనాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నా అని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ పేర్కొన్నారు. మణిపూర్‌లో మహిళలపై జరుగుతోన్న దాడుల అంశాన్ని రాజకీయ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం ఏదైనా మహిళలపై దాడులు జరగడం ఎంతో బాధాకరం. ఇటువంటి సంఘటనలను కట్టడి చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. మణిపూర్, పశ్చిమ బెంగాల్, బీహార్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో మహిళలపై జరుగుతోన్న అఘాయిత్యాలపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాజకీయ పార్టీలన్నీ పాల్గొని ఈ అంశంపై మంచి చర్చ జరపాలని ఆశిస్తున్నాం. విపక్ష పార్టీలకు చేతులెత్తి విజ్ఞప్తి చేస్తున్నా చర్చ నుంచి ఎవరు కూడా పారిపోవద్దు. దయచేసి పార్లమెంటులో జరిగే చర్చలో పాల్గొనండి అని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ అంశంపై చర్చ జరపాలని ఎన్నో ప్రయత్నాలు చేసిన విపక్షాలు చర్చలో మాత్రం పాల్గొనేందుకు వెనకడుతున్నాయని విమర్శించారు. మణిపూర్ అంశంపై పార్లమెంటులో సోమవారం సంయుక్తంగా నిరసన చేపట్టాలని విపక్ష పార్టీలు ప్రణాళిక సిద్ధం చేసుకున్నాయి. ఈ విషయంపై చర్చ జరగడం కంటే ముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీ దీనిపై పార్లమెంటులో ఓ ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే దీనిపైహోంశాఖ మంత్రి అమిత్ షా మాత్రమే మాట్లాడుతారని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.



## కొండచరియలు విరిగిపడిన ఘటనలో 27కి పెరిగిన మృతులు

**ముంబయి, జులై 23:** మహారాష్ట్రలో కొండచరియలు విరిగిపడిన విషాద ఘటనలో మృతుల సంఖ్య 27కి చేరింది. రాయ్‌గఢ్‌జిల్లాలో కొండప్రాంతమైన ఇర్షల్ వాడిలో కొండచరియలు విరిగిపడి పెనువిషాదం సంభవించింది. ఈ ఘటనలో ప్రాణనష్టంకూడా భారీగానే ఉంది. 81 మంది ఏమయ్యారోకూడా ఆచూకీ తెలియడంలేదు. గల్లంతైనా వారికోసం నాలుగోరోజు ఎన్డీఆర్ఎఫ్ ఇతర సహాయక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. నిన్నరాత్రి సరిగా వెలుతురు లేకపోవడం వాతావరణ ప్రతికూలతల నేపథ్యంలో సహాయక చర్యలు నిలిపివేసిన అధికారులు ఆదివారం మళ్లీ ముమ్మరం చేసారు. ఇప్పటివరకూ ఎవరినీ గుర్తించలేదని తెలిసింది.కొండ చరియల కారణంగా కూలిన ఇళ్ల శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుని ఉంటే వారు బతికే అవకాశం తక్కువేనని అధికారులు పేర్కొంటున్నారు. ఈఘటనలో మృతులసంఖ్య 27గా ఉండగా గల్లంతయిన వారి సంఖ్య 81గా ఉందని ఎన్డీఆర్ఎఫ్ అధికారులు చెప్పారు. ముంబయికి 80 కిలోమీటర్లదూరంలో ఖాలాపూర్ తహసీల్‌పరిధిలోని గిరిజన గ్రామం అయిన ఇర్షల్‌వాడిలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ సమయంలో 17 మంది మృతిచెందగా 48 ఇళ్లు ధ్వంసం అయ్యాయి. మృతుల్లో నలుగురుచిన్నారులుతోపాటు 12 మంది మహిళలు 10 మందిపురుషులు ఉన్నట్లు తెలిపారు. మరో వ్యక్తి మృతదేహాన్ని గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఈ దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ఇర్షల్‌వాడి గ్రామస్తులను శివసేన చీఫ్ మాజీ సిఎం ఉద్దవ్‌ఠాక్రే శనివారం పరామర్శించారు. మహారాష్ట్రలో కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.కేవలం ఇర్షల్‌వాడిమాత్రమేకాకుండా ఇలాంటి అన్ని ప్రాంతాల్లోని ప్రజలను సమీప గ్రామాలు లేదా ప్రాంతాల్లో పునరావాసం కల్పించాలని కోరారు.

# మరోసారి ఢిల్లీకి యమున వరదముప్పు

**న్యూఢిల్లీ, జులై 23:** దేశవ్యాప్తంగా ఎగువరాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. ఈ క్రమంలో దేశరాజధాని ఢిల్లీలో యమునా నదిప్రవాహం ఆదివారం మరోసారి ప్రమాదకరస్థాయిని దాటింది. 205.33 మీటర్లకు చేరింది. మరోసారి ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వరదలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హత్నికుండ్ బ్యారేజినుంచి నదిలోకి నీటిని విడుదలచేసారు. దీనితోయమునా నదిలో నీటిమట్టం ప్రమాదకరస్థాయికి చేరింది. ఢిల్లీలోని వరద ప్రభావితప్రాంతాల్లో చేపడుతున్న సహాయక పునరావాస కార్యక్రమాలపై ఇది ప్రభావంచూపించే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. హత్నికుండ్ బ్యారేజినుంచి రెండు లక్షల క్యూసెక్కుల నీటిని విడుదలచేయడం వల్ల ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకూ లోతట్టుప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాం. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని ఢిల్లీమంత్రి అతిషీ వెల్లడించారు. గడచిన



**ప్రమాదకర స్థాయికి హత్నికుండ్ బ్యారేజ్**

**ఏడు రాష్ట్రాలకు వాతావరణశాఖ భారీ వర్షాల హెచ్చరిక**

కొన్నిరోజులుగా నీటిమట్టం 205.02 మీటర్లుగా ఉంది. ఇపుడు హ్నికుండ్ బ్యారేజినుంచి నీటిని విడుదల చేయడంతో ఆదివారం ఉదయం 206.07మీటర్లకు చేరింది. మరోవైపు జులై 25వరకూ ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కేంద్ర వాతావరణశాఖ అంచనా వేసింది. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్; హరియాణా సహా యమునా ఎగువ పరీవాహక ప్రాంతాల్లోకురిసిన భారీ వర్షాల కారణంగా వరదలు తలెత్తాయి. వరదలకారణంగా 27 వేలమందికి పైగా ప్రజలు తమ ఇళ్లను ఖాళీచేసారని సహాయకఅధికారులు తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ ప్రాంతంలో భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. గుజరాత్‌లోని దక్షిణగుజరాత్; సౌరాష్ట్ర ప్రాంతాలు, జునాగఢ్ ప్రాంతాలు పూర్తిగా వరద ముంగిట ఉన్నాయి. పట్టణప్రాంతాలు గ్రామాలతో సంబంధాలు తెగిపోయాయి. గుజరాత్‌కు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. భారీ నుంచి అతిభారీ వర్షాలు ఉంటాయని హెచ్చరించింది. అలాగే పంజాబ్‌లోని 1485 గ్రామాల్లో భారీ వర్షాల ముప్పు ఇప్పటికీ కొనసాగుతోంది. వాగులు వంకలు పొంగి పొర్లుతుండటంతో అన్ని నీటమునిగాయి. తక్షణమే సహాయక చర్యలు జరుగుతున్నాయని పంజాబ్‌ప్రభుత్వం ప్రకటించింది. హోంమంత్రి అమిత్‌షా గుజరాత్ సిఎం, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్లతో వరదల పరిస్థితిపై ఫోన్‌లో సమీక్షించారు. వాతావరణ శాఖ రానున్న 48 గంటలలోఏడు రాష్ట్రాలకు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్నాయని ప్రకటించింది. ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, హిమా చల్‌ప్రదేశ్ గుజరాత్ రాష్ట్రాలకు వర్షసూచనలున్నాయని హెచ్చరించింది. ఉత్తరప్రదేశ్‌లోకూడా హిందోన్ నదికి వరదలు వచ్చాయి. యమునానది ఉపనది అయిన హిందోన్‌నది ప్రామదకరస్థాయికి చేరింది. ఒడిశాలో కూడా మల్కాన్ గిరి, కోరాపుట్, రాయగడ, గజపతి, గంజామ్, కంధమాల్, బౌధ్, బోలంగిర్, సోనేపూర్, బార్గర్, సంబల్‌పూర్ జిల్లాలకు భారీ వర్షసూచనలున్నట్లు ప్రకటించింది.

## లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికలకు బిజెపితోనే వెళతాం

### ఎల్జేపీ అధ్యక్షుడు చిరాగ్‌పాశ్వాన్



**పాట్నా,జులై 23:** బీహార్ ఎంపి చిరాగ్‌పాశ్వాన్ తమ పార్టీ లోక్‌జనశక్తిపార్టీ వచ్చే లోక్‌సభ ఎన్నికలకుగాను ఎన్‌డియేతో భాగస్వామ్యం కావడమేకాకుండా బిజెపితో ఒప్పందం కూడా చేసుకుందని, లోక్‌సభ ఎన్నికలతోపాటు 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోకూడా బిజెపితో కలిసి నడుస్తామని ప్రకటించారు. తన బాబాయి పశుపతికుమార్ పరాస్ కూడా ఢిల్లీలోఎన్డీయే పెద్దలను కలిసి ఆశీస్సులు తీసుకుని ధీమా ప్రకటించడంతో పాశ్వాన్ సైతం తనదైన శైలిలో వ్యూహం నడిపాడు. తమపార్టీతో బిజెపి నిరంతరం టచ్‌లోనే ఉందని హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ తమను అనేకసార్లు కలిసారని అన్నారు. మా ఆందోళనలను ఆయన గౌరవించారని, ఆ తర్వాతనే హోంమంత్రి అమిత్‌షాను కలిసామని, బిజెపి చీఫ్ జెపినడ్డాతో కూడా చర్చలుజరిపామన్నారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకుగాను తమ అజెండాను ముందే సిద్ధంచేసామని ఆయన ప్రకటించారు. ఎన్డీయేనుంచి వేరుపడినా కూడా తమ పార్టీ ఇతర ఏపార్టీలతోను కూటమిలోకి వెళ్లదని ఆయన స్పష్టంచేసారు. ఎన్డీయే ఈసారి 40సీట్లకుగాను 39 స్థానాలు గెలుస్తుందని ఆయన ధీమా ప్రకటించారు. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌పట్ల రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. హాజిపూర్ లోక్‌సభ స్థానంపై చిరాగ్ పాశ్వాన్ ఆయన బాబయి పశుపతి పరాస్‌తో నెలకొన్న వివాదం పరిష్కరించుకునేందుకు ఢిల్లీకి సైతం వెళ్లారు. హాజీపూర్‌నుంచి ఎల్జేఈ వ్యవస్థాపకుడు రామ్‌విలాస్ పాశ్వాన్ పోటీ చేసారు. ఈసారి జాముయి స్థానం నుంచి కాకుండా హాజీపూర్‌నుంచే తాను పోటీకి దిగుతానని చిరాగ్ తెలిపారు. పరాస్‌కు మొత్తం ఆరుగురు ఎంపిల్లో ఐదుగురి మద్దతు ఉన్నప్పటికీ చిరాగ్ పాశ్వాన్ ఇటీవల నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త యాత్ర దళితులఓటు బ్యాంకును ప్రభావితంచేసిందని బిజెపి విశ్వసిస్తోంది. ఇద్దరూ ఒక్కటవుతారా అన్న ప్రశ్నపై చిరాగ్ మాట్లాడుతూ మా కుటుంబంలో పెద్దలే నిరంతరం నిర్ణయాలు తీసుకుంటారని, ఇది కేవలం రాజకీయ అంశం కాదని, కుటుంబ సమస్య అనికూడా చెప్పారు. మా తండ్రి చనిపోయిన తర్వాత పారస్ వేరుచేసారని ఇపుడు ఆయనపైనే నిర్ణయం ఆధారపడిఉందని కుటుంబం ఒక్కటవడంపై పశుపతిపరాస్ మాత్రమే చెప్పాలన్నారు. చిరాగ్‌పాశ్వాన్ తన బాబాయి పాదాలను తాకి ఎన్డీయే సమావేశంలో ఆశీస్సులుపొందారు.వెనువెంటనే పశుపతికూడాచిరాగ్‌ను హత్తుకున్నారు.



## జునాగఢ్‌ను తుడిచిపెట్టేసిన భారీ వర్షాలు!

**జునాగఢ్, జులై 23:** గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాలు భారీ వరద తాకిడికి గురయ్యాయి. అనేక ప్రాంతాల్లో మోకాలిలోతుకుపైగా వరదనీరుపేరుకునిపోయింది. భారీ వరద పరిస్థితిని తలపిస్తోంది. వాతావరణశాఖ తీవ్రస్థాయినుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. 241 మిల్లీమీటర్ల వర్షపాతంతో జునాగఢ్ భారీగా దెబ్బతిన్నది. నగరంలో అనేకప్రాంతాలు వర్షపునీటిలో ఉన్నాయి.నగరంలో కార్లు కూడా ఒకదానిపై ఒకటి చేరుకుని పేరుకుని పోయాయి.వాహనాలు, పశువులు కూడా కొన్ని వరద తాకిడికి కొట్టుకుని పోయాయి. రెండు జాతీయ రహదారులు, పది రాష్ట్ర హైవేలు, 300 గ్రామీణ రోడ్లు మొత్తం మూసివేసారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు యుద్ధప్రాతిపదికన రక్షణ చర్యలుచేపట్టాయి.లోతట్టు వాసులందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటివరకూ 3వేల మందిని తరలించినట్లు తెలిపారు. వాహనాలను తొలగించేందుకు క్రేన్లను వినియోగిస్తున్నారు. ఇవన్నీ కూడా వరద ముంపునకు గురయి భారీగా దెబ్బతిన్నాయి. కొన్ని వాహనాలయితే ఇతరప్రాంతాలకు కొట్టుకొనిపోయాయి. నివాసిత సముదాయాల్లో పేరుకుపోయిన వర్షపునీటిని తొలగించేందుకు అధికారులు డీవాటరింగ్ పంపులు ఏర్పాటుచేసారు. నగరం పరిశుభ్రతకు ప్రధాన పీటవేస్తున్నట్లు తెలిపారు. జునాగఢ్ నగరంలో 600 మంది పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటుచేసామని, మరో 400 మందిని ఇతర జిల్లాలనుంచి రప్పిస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్యం మెరుగుపడితే నగరం సాధారణస్థాయికి వస్తుందని జునాగఢ్ కలెక్టర్ అనిల్ రాణావాసియా తెలిపారు.

## మిజోరమ్‌లో తలదాచుకున్న మైతీలకు పూర్తి రక్షణ

### రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లాలెంగ్మియా



**ఇంఫాల్, జులై 23:** మణిపూర్‌నుంచి వలసలు వస్తున్న మైయితీ తెగ ప్రజలకు మిజోరమ్ ప్రభుత్వం పూర్తిభద్రత కల్పిస్తుందని ప్రకటించింది. మాజీ మిలిటెంట్లు రాష్ట్రంలో కల్లోలం సృష్టిస్తుండటంతో మిజో ప్రభుత్వం మైయితీ ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. మణిపూర్, దక్షిణ అస్సాంల నుంచి భారీ ఎత్తున మైయితీ ప్రజలు మిజోరమ్‌కు వలసలు పోతున్నారు. దీనితో ప్రభుత్వం వారి భయాందోళనలను గుర్తించి పూర్తిభరోసా ఇచ్చింది. రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి హెచ్ లాలెంగ్మియా మైయితీ తెగకు చెందిన నాయకులతో చర్చలుజరిపారు. వారికిపూర్తిభద్రత కల్పించడంతోపాటు వారికి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. సుమారుగా 1500 మైయితీ కుటుంబాలు మిజోరమ్ వెంబడి నివసిస్తున్నారు. మైయితీ తెగకు చెందినవారు మిజోరమ్ రాజధాని ఐజ్వాల్‌ను విడిచి వెళ్లిపోతున్నట్లు వార్తలు వచ్చాయని, ఎలాంటి భయాందోళనలు అవసరం లేదని వారికి భరోసా కల్పించారు. సెంట్రల్ యంగ్‌మిజో ఆసోసియేషన్ కూడా మైయితీలను శాంతియుతంగా జీవించాలని ప్రోత్సహించింది. మిజో స్టూడెంట్స్ యూనియన్ మిజోరమ్‌లో ఉన్న మైయితీ కులస్తున్న డేటాను సేకరించే కార్యక్రమాన్ని నిలిపివేసింది. ఇద్దరు మహిళలను మణిపూర్‌లో వివస్త్రలనుచేసి ఊరేగించి ఆపై సామూహిక అత్యాచారంచేసిన సంఘటనతో మిజోరమ్ ప్రజానీకం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తంచేసింది. పరిస్థితి మరింతగా క్షీణిస్తే మైయితీ తెగ ప్రజలను ఛార్టర్డ్ విమానంలో సురక్షిత రాష్ట్రానికితరలిస్తామని ప్రభుత్వం కూడా హామీ ఇచ్చింది. మిజోరమ్‌కు చెందిన మిజోలకు మణిపూర్‌లోని కుకిజోమిస్‌తో మంచి సంబంధాలున్నాయి. వీరే మిజోరమ్‌లో కుకీ తెగకు చెందిన 12వేల మందికి ఆశ్రయం ఇచ్చారు. వీరంతా మణిపూర్‌నుంచి మిజోరమ్‌కు తరలి వచ్చారు. అయితే కొందరు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు,మానవహక్కుల సంఘాల ప్రతినిధులు మిజోరమ్‌లో పరిస్థితి కూడా ఉద్రిక్తంగా మారుతోందని, మైయితీతెగ ప్రజలు ఇక్కడ ఉండటం ఎంతమాత్రం శ్రేయస్కరం కాదనిమిజోరమ్‌నుంచి వెళ్లడమేమంచిదని పామ్రాఅనే సంఘం ప్రకటించింది.



## కుంభవృష్టితో 26 మంది మృతి,40 మంది గల్లంతు

### అఫ్ఘానిస్థాన్‌లో వరదలతో జనజీవనం అతలాకుతలం

**కాబూల్, జులై 23:** కుండపోత వర్షంతో మధ్య అఫ్ఘానిస్థాన్‌లో భారీ ఎత్తున వర్షపునీరు వచ్చిచేరింది. రాత్రికి రాత్రే కురిసిన కుంభవృష్టితో మధ్య అఫ్ఘనిస్తాన్‌ప్రాంతం మొత్తం వరదనీట మునిగింది. 26 మంది ఇప్పటివరకూ చనిపోయారని అధికారికంగా వెల్లడించారు. మరో 40 మంది ఆచూకీ గల్లంతయినట్లు ఉపద్రవ నివారణశాఖ ప్రతినిధి షైఫుల్లా రహిమి వెల్లడించారు. మొత్తం 31 మంది దేశవ్యాప్తంగా వరదల కారణంగాచనిపోయారని హోం మంత్రిత్వశాఖప్రతినిధి వెల్లడించారు. అలాగే వ్యవసాయ క్షేత్రాలకు భారీ నష్టం వాటిల్లింది. ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ ఎక్కువ నష్టపోయిన ప్రాంతానికి అత్యవసర సాయం అవసరమని మైదాన్ వార్డక్ ప్రాదేశిక ప్రాంతంలోని జాల్‌రెజ్ జిల్లాకు ఎక్కువ నష్టం జరిగింది. అఫ్ఘనిస్థాన్‌కు నిరంతరం ఆసియా రుతుపవనాల ప్రభావం ఎక్కువ ఉంటుంది. మొత్తం 604 ఇళ్లు దెబ్బతిన్నాయని, వందలాది ఎకరాల వ్యవసాయ భూమి, పంటక్షేత్రాలు దెబ్బతిన్నాయని ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు. దేశవ్యాప్తంగా డచిన నాలుగునెలల్లో వరదలు ప్రకృతి వైపరీత్యాలకు 214 మంది చనిపోయారని ఉపద్రవ నివారణశాఖ ప్రతినిధి రహిమి వెల్లడించారు.

## నియంత్రణ లేకుంటే యుఎస్ నుంచి కొవిడ్ తరహా మహమ్మారి



**న్యూఢిల్లీ, జులై 23:** చైనాలో పుట్టినట్లు భావిస్తోన్న కొవిడ్ 19 మహమ్మారి యావత్ ప్రపంచాన్ని అల్లకల్లోలం చేసిన విషయం తెలిసిందే. దీన్నుంచి ప్రపంచదేశాలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నప్పటికీ మరో మహమ్మారిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ వంటి సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ఈ క్రమంలో కరోనా తరహా తదుపరి మహమ్మారి అమెరికా మాంసం సరఫరా నుంచే వ్యాపించవచ్చని తాజా అధ్యయనం హెచ్చరించింది. అమెరికాలో జంతు మార్కెట్లు, జంతుకారక వ్యాధులు పేరుతో హార్వర్డ్ లా స్కూల్స్, న్యూయార్క్ యూనివర్సిటీలు చేపట్టిన తాజా అధ్యయనం నివేదికలో ఈ విషయాన్ని పేర్కొంది. జంతువుల నుంచి మానవులకు సంక్రమించే వ్యాధులనే జూనోటిక్ వ్యాధులంటారు. గాలి, నీరు, ఆహారం, వస్తువుల ద్వారా కూడా ఇవి సంక్రమిస్తాయి. ఎబోలా, జికాతో పాటు ఇతర ప్రాణాంతక వ్యాధులు ఎక్కువగా ఇలాగే వ్యాపించాయి. ఈ క్రమంలోనే అమెరికాలో జంతువుల నుంచి మానవులకు సంక్రమించే వైరస్‌లు తేలికగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని ఇవే మహమ్మారి తరహాలో వ్యాప్తికి దారితీసే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరించారు. జంతువులకు అత్యంత సన్నిహితంగా మెలిగే ఫార్మ్‌లు, వాటి చర్య వాణిజ్యం వంటివి వ్యాధి వ్యాప్తికి ఆస్కారం ఉన్న ప్రాంతాలని తాజా అధ్యయనంలో ఒకరైన యాన్ లిండర్ అనే పరిశోధకురాలు పేర్కొన్నారు. వివిధ అవసరాల కోసం ఏటా 22 కోట్ల జంతువులు అమెరికాలోకి దిగుమతి అవుతున్నాయని వివిధ ఖండాల్లోని జంతువులను, వ్యాధికారకాలను కలుపుతూ అత్యంత వేగంగా వాటిని వ్యాప్తి చేస్తున్నామని అన్నారు. సిడిసి ప్రకారం అమెరికాలో బర్డ్ ఫ్లూ మానవులకు సంక్రమించడమనేది అత్యంత అరుదు అని నేషనల్ చికెన్ కౌన్సిల్‌కు చెందిన ఆష్లే పీటెర్‌సన్ వెల్లడించారు. అయితే పంది, పౌల్ట్రీ ఫారాల్లో పనిచేసే కార్మికులకు వీటి నుంచి ముప్పు ఎక్కువగా ఉందని మరో నిపుణుడు డెల్సియన్నా వినిడెర్స్ స్పష్టం చేశారు. ఇటువంటి సమయంలో కోళ్లు, పంది ఫారాలతో పాటు కబేళాలపై నియంత్రణ పెంచాల్సింది ఉండగా అమెరికా ప్రభుత్వం మాత్రం నియంత్రణను తగ్గిస్తోందని విమర్శించారు.



## ఫిర్యాదుతో వచ్చిన వృద్ధుడికి కొత్త బూట్లు తొడిగిన పోలీసు

**లక్నో, జులై 23:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పుర్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన 80 యేళ్ల వృద్ధుడి దీనస్థితిని చూసి ఓ కానిస్టేబుల్ కొత్త బూట్లుకొని ఆయనకు స్వయంగా తొడిగాడు. సాఢ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజ్‌బహదూర్ తన ఇంటిని కొందరు ఆక్రమించుకోవాలని చూస్తున్నారన్న ఫిర్యాదుతో వెళ్లాడు. కమిషనరేటులో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నిశాంత్ తోమర్‌జీర్ణావస్థలో ఉన్నవృద్ధుడిచెప్పులను చూసిచలించిపోయాడు. సమీపంలోని దుకాణంలోకొత్తబూట్లు కొనితెచ్చి రాజ్‌బహదూర్‌కు తొడిగాడు. తనతండ్రిగా భావించిఇలాచేశానని నిశాంత్‌చెప్పగా వృద్ధుడు ఆశీర్వదించాడు.

## ఎసి సమస్యతో వెనక్కుమళ్లిన ఎయిరిండియా విమానం

**తిరువనంతపురం, జులై 23:** కేరళ రాజధాని తిరువనంతపురం నుంచి దుబాయికి వెళ్లే ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఎసి సమస్యతో వెనక్కి వచ్చేసింది. టేకాఫ్ అయిన రెండు గంటలకే విమానంలో ఎసి లోపం ఉన్నట్లు గుర్తించిన సిబ్బంది తిరిగి తిరువనంతపురం ఎయిర్‌పోర్టుకే తీసుకువచ్చారు. ఐఎక్స్ 539 విమానం 174 మందితో మధ్యాహ్నం 1.19 గంటలకు టేకాఫ్ అయింది. రెండు గంటలకే అంటే 3.52 గంటలకు వెనక్కి వచ్చి సురక్షితంగా ల్యాండ్ అయిందని అధికారులు తెలిపారు. ప్రయాణీకులు, క్రూసిబ్బంది సురక్షితంగా ఉన్నారని సంస్థ ప్రకటించింది.

## దొంగను పట్టుకుని తెస్తే డబ్బుకోసం వదిలేసారు


### పోలీసుల తీరుపై రోడ్డుమీద పడుకుని హోంగార్డు నిరసన

**చండీగఢ్, జులై 23:** పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌ప్రధాన రహదారిపై వింతసంఘటన చోటుచేసుకుంది. ఒక హోంగార్డు రోడ్డుమధ్యలోపడుకుని నిరసనకు దిగాడు.తాను కష్టపడి దొంగను పట్టుకుని అప్పగిస్తే పోలీసులు డబ్బుతీసుకుని ఆతడిని వదిలేసారంటూ ఆరోపించాడు. నిరసన తెలుపుతున్న హోంగార్డ్‌ను ఆపేప్రయత్నంలో ఓపోలీస్ అధికారి ఆతడిని కాలితో నెట్టాడు. ఈఘటనకు అక్కడున్న ఒక వ్యక్తి కెమేరాలో బంధించి సామాజిక మాధ్యమాల్లో విడుదలచేసాడు.ప్రస్తుతం ఆ విడియో వైరల్ అవుతోంది.తాను ఒక దొంగను పట్టుకుని భోగాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించానని ఆ హోంగార్డు చెప్పాడు. అయితే మరుసటిరోజు స్టేషన్‌కువెళ్లి ఆ దొంగగురించి ప్రశ్నిస్తే అక్కడిపోలీసులు సరైన సమాధానం ఇవ్వలేదన్నాడు. దీనితో ఆ హోంగార్డు ప్రధాన రహదారిపై నిరసనకు దిగాడు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇనుప చువ్వలకు తాళ్లుకట్టాడు. వెంటనే ఓపోలీస్ అధికారి ఆతడిని మందలించి ఆ తాళ్లను విప్పడంతో రోడ్డుపైనే పడుకుని నిరసన తెలిపాడు. దీనితో ఆ రహదారిపై పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ ఘటనపై పోలీసులు స్పందించారు. గొడవపడుతున్న ఓ వ్యక్తిని హోంగార్డు పోలీస్‌స్టేషన్ తెచ్చాడని, ఆ వ్యక్తి బెయిల్‌పై బయటకు వెళ్లా డని భోగ్‌పూర్ స్టేషన్ ఇన్‌ఛార్జి సుఖ్‌జీత్ సింగ్ తెలిపారు. అయి తే హోంగార్డును ఎవ్వరూ కాలితో నెట్టలేదని సమర్థించు కున్నారు.



## పోలండ్ వైపు వాగ్నర్ దళాల చూపు

### పుతిన్‌తో భేటీ సందర్భంగా లుకషెంకో వ్యాఖ్య!



**మాస్కో, జులై 23:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకోతో భేటీ అయ్యారు. ఇటీవల రష్యాలో వాగ్నర్ గ్రూపు తిరుగుబాటు తర్వాత వీరి భేటీ జరగడం ఇదే తొలిసారి. తిరుగుబాటు సమ యంలో రష్యా నాయకత్వానికి, వాగ్నర్ గ్రూప్ మధ్య దౌత్యం నిర్వహించింది. లుకషెంకోనే అన్న విషయం తెలిసిందే. తాజాగా సెయింట్ పీటర్స్ బర్గ్‌లో వీరు భేటీ అయిన వీడియోను బెలారస్ ప్రెస్ సర్వీస్ పోస్టు చేసింది. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ ఉక్రెయిన్ ఎదురుదాడులు పూర్తిగా విఫలమ య్యాయని పేర్కొన్నారు. అసలు ప్రతిఘటనే లేదని బెలారస్ అధ్యక్షుడు లుకషెంకో కూడా వ్యాఖ్యానించగా పుతిన్ స్పందిస్తూ ప్రతిఘటన ఉండేది కానీ ఇప్పుడు పూర్తిగా విఫలమయింది అని పేర్కొన్నారు. గత నెల నుంచి ఉక్రెయిన్ స్వల్పస్థాయిలో ఎదురుదాడులు మొదలుపెట్టింది. ఇప్పటివరకు చిన్న విజయా లు మాత్రమే సాధించింది. దీనిపై అమెరికా సైనికాధికారి మార్క్ మిల్లీ గత వారం స్పందిస్తూ ఉక్రెయిన్ ఎదురు దాడులు విఫలం కాలేదు. కానీ నిదానంగా రక్తపాతంతో కొనసాగుతున్నాయి అని వ్యాఖ్యానించారు. ఈ భేటీలో లుకషెంకో మరికొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. బెలారస్ సైన్యానికి శిక్షణ ఇస్తున్న వాగ్నర్ దళాలు పోలాండ్ సరిహద్దుల్లో నాటో దళాలను వెనక్కు వెళ్లగొట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయని పేర్కొన్నారు. పశ్చిమదిశగా దాడులు చేద్దా మని వాగ్నర్ సైనికులుచాలా ఒత్తిడి చేస్తున్నారు. వర్సా, రెజస్జోకు వెళదామని చెబుతున్నారు అని వెల్లడించారు. వాగ్నర్ దళాలు బెలారస్‌లో అడుగుపెట్టా యని తెలియగానే పోలాండ్ తమదళాలను బెలారస్ సరిహద్దులకు తరలించింది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# దాచారం వరద తీవ్రత పై అధికారుల అప్రమత్తత

## కుక్కునూరు మండలంలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఐటిడిఏ పిఓ సత్యనారాయణ




కుక్కునూరు/ఏలూరు: జులై, 23: ప్రభాత వార్త : కుక్కునూరు మండలంలో ఆదివారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సత్యనారాయణ విస్తృతంగా పర్యటించి వరద పరిస్థితిని పరిశీలించారు. మంచినీటి బోర్లు పనితీరుని పరిశీలించారు. వైద్య శిబిరాలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. దాచారం గ్రామంలో వరద ముంపు గ్రామాలలోని ప్రజలను పూర్తిగా ఆదుకుంటామన్నారు. త్రాగునీటికి ఎటువంటి కొరత లేకుండా మంచినీటి బోర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బోరు నీటి ని వినియోగించుకోవాలన్నారు. వరద సమయంలో ఎటువంటి అంటువ్యాధులు ప్రభుత్వ ప్రబలకుండా ఉండేందుకు పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్య సేవలు అందించేందుకు గాను మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ వైద్య శిబిరాల వద్ద 20 రోజులకు సరిపడా మందులు నిల్వ ఉంటాయని, ముఖ్యంగా పాముకాటు నివారణకు మందులు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కుక్కునూరు మండలం దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటుచేసిన వరద పునరావాస కేంద్రంలో మంచినీటి బోర్లా పనితీరును పరిశీలించారు. అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య శిబిరం వద్ద ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. మందుల నిల్వలను కూడా సత్యనారాయణ పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వైద్య సేవలను అందించడానికి 108 వాహనములు సిద్ధం చేశామని తెలిపారు. వైద్య శిబిరాలలో టైఫాయిడ్,మలేరియా, డెంగు అత్యవసర మందులు కూడా శిబిరాల్లో ఉంచామన్నారు. వరద ముంపు ప్రాంతాలలో ఉన్న గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు తెలిపారు. పీఓ వెంట రెవిన్యూ, పంచాయతీ రాజ్, తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కాపురం లో మేము సైతం అంటున్న మద్దిపాటి



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మార్కాపురం సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న యువగలం పాదయాత్ర సంఘీభావం తెలుపుతూ ఆదివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జ్ మద్దిపాటి వెంకటరాజు యువ నాయకులు లోకేష్ పాదయాత్రలో పాల్గొటం జరిగింది,ఈ కార్యక్రమంలో గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గం 4 మండలాల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఒక్కపంటే.... ఉప్పొంగిన వరద....



- దూసుకొస్తున్న వాయుగుండం
- సార్వాపంటకు సగంమంది గుడ్‌బై
- డెల్టాలో ఉపాధి సమస్య



ముప్పై నలభై సంవత్సరాల క్రితం మాట డెల్టా అప్పటికింకా నీటి వనరుల్లో అభివృద్ధిచెందలేదు. అందుకే అక్కుళ్ళు ధాన్యం పండించే రోజుల్లో ఒక పంటే ఉండేది. ఆ తరువాత స్వర్ణకీ అదేదారి. నెమ్మదిగా వచ్చిన మార్పులతో డెల్టా రెండు పంటలకు నిలిచింది. నీటి వనరులు కూడా అభివృద్ధి చెందాయి. పంటకాలువలు, మురుగు కాలువలను, లాకులను ఏటిగట్లను ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేసేవారు. చంద్రబాబు, వైఎస్సార్ హయాంలో నీటి వనరులు బాగా మెరుగుపడ్డాయి. కాలువల ఆధునీకరణకు వైఎస్సార్ పెద్దపీట వేసారు. అదంతా గతం. ఇప్పుడు సార్వాపంట ఖచ్చితంగా మునిగిపోతోంది. 5 సెం.మీ. వానకే మూన తిరిగిన వరి కనబడడంలేదు. వరదలు వచ్చి గాలివాన విసిరితే అదిగో ఇదిగో అంటే నవంబర్ నెలకు గానీ చేను తాలూకు నేల కనబడని పరిస్థితి. ఇలాంటి దుస్థితి డెల్టాలో ప్రధానంగా గోదావరి సముద్రం పరీవాహక మండలాల్లో ఎక్కువగావుంది. డెల్టాలోని 10 మండలాలకు పైగా ఈ మునకకు గురౌతున్నాయి. గత సంవత్సరం సార్వాకు నరసాపురం మండలంలో 7 వేల హెక్టార్లుకు గానూ కేవలం 500 ఎకరాల్లో మాత్రం వరిసాగైంది. మొగల్తూరు, యలమంచిలి, ఆచంట, పోడూరు, వీరవాసరం, భీమవరం, ఆకివీడు మండలాల్లో కూడా ఇదే పరిస్థితి. దీంతో 10 నుండి 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రావల్సినచోట సగానికి సగం తగ్గిపోతోంది. పంట పండించడం కన్నా మానివేస్తేనే మంచిదనే ధోరణిలో రైతులున్నారు. ప్రస్తుతం ఈ దిశగా డెల్టాలో రైతులు సార్వాకు ఉత్సాహం చూపడంలేదు. వ్యవసాయశాఖ లెక్కల ప్రకారం జూన్ మొదటి పక్షంలో సార్వాకు వరినారు పోయాలి. అలాంటి పరిస్థితిలో ఇప్పుడు వరినారు పోసే రైతులు కూడావున్నారు. వరద వస్తే మురుగు కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. నీరు వెనక్కి లాగడానికి పూర్తిగా పొడి వాతావరణం పక్షం రోజులుంటే తప్ప చేలల్లో నీరు తగ్గడంలేదు. గత సంవత్సరం అనుభవాన్ని గమనంలోకి తెచ్చుకుంటే జూన్ నెల నుండి నవంబర్ నెల వరకు వరి క్షేత్ర భూములు కనబడితే ఒట్టు. మాగాణీలు ముంపులోనే మగ్గిపోయాయి. ఇక వరిపండే పరిస్థితిలేదని రైతులు నిర్ణయించుకున్నారు. అదే ఇప్పుడు కూడా కొనసాగుతోంది. రెండు పంటలు వేసి నష్టపోయే కన్నా ఒక్క పంటతో సరిపెట్టుకుంటే దాళ్వా పంట లాభాల్లోపడుతుందని రైతుల అభిప్రాయం. అందుకు తగ్గట్టుగానే వాతావరణం కూడా నెలకొంది. ఈ పక్షంలో వరదలు వర్షాలు ఒకేసారి మొదలయ్యాయి. వాయుగుండం హెచ్చరిక కూడా వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో 5 రోజులపాటు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. అంటే ఇప్పుడున్న ఆకుమడులు కనబడవనే భయం రైతుల్లో నెలకొంది. వరికి వరదలు వర్షాలు ముంపు వణుకు పుట్టిస్తున్నాయి. ఫలితంగా ప్రధానమైన ఉపాధిరంగం వెలవెలబోయి ఆర్థికరంగం కుదేలౌతోంది. **నరసాపురం - ప్రభాతవార్త**



## ఓటు హక్కు నమోదు బ్రోచర్ ను ఆవిష్కరించిన ఆర్డీవో, డిఎస్పీ

### ఓటు నమోదు - ఓటు ప్రాముఖ్యతపై అవగాహన ప్రచారం



భీమవరం జులై 23 ప్రభాతవార్త : ఓటు హక్కును నమోదు చేసుకోండి .. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి .. అంటూ భీమవరం పట్టణంలో స్వచ్ఛంద సంస్థలు రెవెన్యూ శాఖ సహకారంతో అవగాహన ప్రచార కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం బ్రోచర్లను ఆనంద్ ఇన్ లో ఆర్డీవో దాసి రాజు, డిఎస్పీ శ్రీనాథ్ లు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఇటువంటి ప్రభుత్వ కార్యక్రమాలకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఒక వజ్రా ఆయుదామని, నిర్లక్ష్యరాసుల్లో అవగాహన లేక ఓటును నమోదు చేసుకోలేకపోతున్నారని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడుతుందని అన్నారు. కొన్ని కొన్ని మారుమూల ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలను భారత ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రశాంతి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరం ప్రాంతంలోని స్లమ్ ఏరియాలో పల్లె గ్రామాల్లో కూడా అవగాహన ప్రచార కార్యక్రమాలను రెవెన్యూ శాఖ సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రచార కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, సిఐ కృష్ణకుమార్, ఎస్సై అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విజయవంతంగా జగనన్న సురక్ష

### కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని, కార్యక్రమంలో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న 11 రకాల సర్టిఫికెట్లలో ప్రజలు కోరుకున్న సర్టిఫికెట్లను సకాలంలో అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలియజేశారు. జిల్లాలో ఈ నెల 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు 531 సచివాలయాల పరిధిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలలో 3,67,376 సర్వీసులకు నమోదు చేయగా 3,44,802 సేవలు అందజేసినట్లు వివరించారు. అలాగే 1516 అర్జీలు సరైన ఆధారాలు లేనందున తిరస్కరించినట్లు తెలిపారు. అలాగే 20,758 సేవలు అధికారుల పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. జూలై 1 నుంచి 22వ తేదీ వరకు జిల్లాలో జరిగిన జగనన్న సురక్ష శిబిరాల్లో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు 1,70,843, ఆదాయ ధృవీకరణ సర్టిఫికెట్లు 1,35,442, ఆధార్ కు మొబైల్ నెంబర్ అప్డేషన్ 11,588, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు 616, కొత్త రేషన్ కార్డులు, రైస్ కార్డుల స్ప్లిట్టింగ్ కు 880, మ్యూటేషన్లు 172, హౌస్ హోల్డ్ నుంచి వివాహమైన వారిని వేరు చేయుటకు 334, వివాహ ధ్రువీకరణ సర్టిఫికెట్లు 91, సిసిఆర్ కార్డులు 612, జనన ధ్రువీకరణ మరియు మరణ ధ్రువీకరణ పత్రాలు 194 జారీ చేసినట్లు తెలిపారు. వాలంటీర్ల ద్వారా సర్వే చేయించి ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను సచివాలయాల ద్వారా సకాలంలో అందిస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి ఆధారాలు లేని, అర్హత లేని సర్టిఫికెట్లను విచారించి అర్హత ఉంటే అందిస్తున్నామని, లేకపోతే లబ్ధిదారుడికి కారణాలు చెప్పి తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈనెల చివరి వరకు జరిగే సురక్ష శిబిరాల్లో 11 రకాల సర్టిఫికెట్లను అందించేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు.

## జంగారెడ్డిగూడెం పాస్టర్ల ర్యాలీ



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఆదివారం జంగారెడ్డిగూడెంలో పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు బీజేపీ స్పందించి మణిపూర్‌లో శాంతి నెలకొల్పేలా చూడాలని డిమాండ్ చేశారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్యామ్‌బాబు, మల్లవరపు సత్యనారాయణ, ఆలీ, ముస్తఫా, జొన్నకూటి వెంకటేశ్వరరావు, ఘంటా రామారావు, ఎల్ఆర్.కృష్ణబాబు, పాస్టర్లు కిషన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదోడి కష్టాల్లో భాగం పంచుకునే నాగబాబు

**ముదినేపల్లి జులై 23( ప్రభాతవార్త). సేవ దృక్పథం లో నియోజకవర్గం లో పేద బడుగు బలహీన వర్గాల యువతలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న నియోజకవర్గ నాయకుడు ముదినేపల్లి మండలం ఈదేపల్లి గ్రామానికి చెందిన అబ్బిశెట్టి నాగబాబు( ఏఎన్ బాబు) పుట్టినరోజు వేడుకలు ఆదివారం మండలంలో అన్ని గ్రామాలలో జనసేన యువత ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా కొత్తపల్లి గ్రామంలో కాపు నాయకులు మదన్ ఆధ్వర్యంలో భారీ కేకులు కట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా పేదవాడు కష్టాల్లో ఉన్నాడంటే ముందుగా నాగబాబు నేనున్నానంటూ సాయం చేసి ప్రజల పట్ల ఉన్న మానవత్వాన్ని చాటుకోవడంలో ముందుంటారని అటువంటి**



**నాయకుడు ఎప్పుడు ప్రజల మధ్యనే ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శొంఠి కుమారస్వామి, జనసేన పార్టీ నాయకులు వేల్పూరి నానాజీ, బాసినశెట్టి కిషోర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.**

## జిల్లాలో విజయవంతంగా జగనన్న సురక్ష

### - జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి

భీమవరం జూలై 23 ప్రభాతవార్త : జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం ఉచితంగా అందజేస్తున్న 11 రకాల సర్టిఫికెట్లలో ప్రజలు కోరుకున్న పి.ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈనెల 1వ స్వీకరించిన అర్జీలలో 4,52,675 సర్వీసులకు నమోదు చేయగా, లేనందున తిరస్కరించినట్లు తెలిపారు. అలాగే 7,389 సేవలు అధికారుల వరకు జిల్లాలో జరిగిన జగనన్న సురక్ష శిబిరాల్లో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు మొబైల్ నెంబర్ అప్డేషన్ 5,168, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు 325, 204, హౌస్ హెూల్డ్ నుంచి వివాహమైన వారిని వేరు చేయుటకు 297, ధ్రువీకరణ పత్రాలు 297, మరణ ధ్రువీకరణ పత్రాలు 377 జారీ చేసినట్లు సర్టిఫికెట్లను సచివాలయాల ద్వారా సకాలంలో అందిస్తున్నట్లు తెలిపారు. ఉంటే అందిస్తున్నామని, లేకపోతే లబ్ధిదారుడికి కారణాలు చెప్పి వరకు జరిగే సురక్ష శిబిరాల్లో 11 రకాల సర్టిఫికెట్లను అందించేందుకు చేపడుతున్నట్లు ఆమె ఆ ప్రకటనలో వివరించారు.



విజయవంతంగా కొనసాగుతుందని, కార్యక్రమంలో ప్రభుత్వం సర్టిఫికెట్లను సకాలంలో అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ శ్రీమతి తేదీ నుంచి ఇప్పటి వరకు 476 సచివాలయాల పరిధిలో ప్రజల నుండి 4,44,787 సేవలు అందజేసినట్లు, 499 అర్జీలు సరైన ఆధారాలు పరిశీలనలో ఉన్నట్లు ఆమె తెలిపారు. జూలై 1 నుంచి 22వ తేదీ 1,66,031, ఆదాయ ధృవీకరణ సర్టిఫికెట్లు 1,62,364, ఆధార్ కు కొత్త రేషన్ కార్డులు, రైస్ కార్డుల స్ప్లిట్టింగ్ కు 1,924, మ్యూటేషన్లు వివాహ ధ్రువీకరణ సర్టిఫికెట్లు 93, సిసిఆర్ కార్డులు 5,270, జనన తెలిపారు. వాలంటీర్ల ద్వారా సర్వే చేయించి ప్రజలకు అవసరమైన ఎటువంటి ఆధారాలు లేని, అర్హత లేని సర్టిఫికెట్లను విచారించి అర్హత తిరస్కరిస్తున్నట్లు ఆమె తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈనెల చివరి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు చర్యలు

## కలపర్రు టోల్ ప్లాజా వద్ద డివైడర్ను కారు ఢీకొన్న ప్రమాదంలో ఇరువురు దుర్మరణం

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలోని పెదపాడు మండలం కలపరు టోల్ గేట్ వద్ద ప్రమాదవశాత్తు కారు డివైడర్ను ఢీకొనడంతో ఇరువురి వ్యక్తులు అక్కడే మృతి చెందగా మరో ఇరువురు తీవ్రగాయాల పాలై ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన సంబంధించి వివరాలు ఎలా ఉన్నాయి. ఏలూరు నగరంలోని పవర్ పేట ప్రాంతానికి చెందిన గండికోట శారద (66), సన్నిధానం కామేశ్వరి, గరిమెళ్ళ లలిత, డ్రైవర్ శ్రీను(45) లు కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆదివారం ఏలూరు నుండి కారులో బయలుదేరి గుడివాడ వెళ్తున్నారు. ఈ తరుణంలో వీరందరూ ప్రయాణిస్తున్న కారు ఏలూరు జిల్లా పెదపాడు మండలం కలపర్రు టోల్ ప్లాజా వద్దకు వచ్చేసరికి కారు అదుపుతప్పి డివైడర్ ఢీ కొట్టింది. దీంతో ఈ ప్రమాదంలో ముందు భాగంలో కూర్చున్న డ్రైవర్ శ్రీను శారదలు సంఘటనా స్థలంలోనే మృతి చెందగా వెనక సీట్లలో కూర్చున్న కామేశ్వరి లలితాలకు తీవ్ర గాయాలు కావడంతో వారిరువురిని హుటాహుటిన 108 అంబులెన్స్ లో ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించగా కేసును పెదపాడు పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# గ్రామ సచివాలయాలే ప్రజలకు దేవాలయాలు



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామసచివాలయాలు రాబోయే రోజుల్లో ప్రజలకు దేవాలయాలుగా మారతాయని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మండలంలోని గుర్వాయిగూడెంలో ఆదివారం రూ.40లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ఎలీజా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు గుబ్బల సత్యవేణి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ప్రతీ గ్రామంలోని సచివాలయాలు ప్రజలకు కావలసిన అన్ని రకాల సేవలు ఒక చోట లభించాలనే సదుద్దేశ్యంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి సచివాలయాల వ్యవస్థను రూపొందించారని తెలిపారు. సచివాలయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా స్థానిక ప్రజాప్రతినిధులు గాని, తనకు గాని, జగనన్నకు చెబుదాం నెంబరుకు గాని ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. జిల్లా, మండల స్థాయి నుంచి పొందే సేవలు, సౌకర్యాలను సచివాలయాల ద్వారా పొందగలుగుతున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన గత 75 ఏళ్ళల్లో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా దేశంలో సచివాలయాల వ్యవస్థను రూపొందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. అంతే కాకుండా వలంటీర్ల ద్వారా గ్రామ సచివాలయాల నుంచి సేవలను వలంటీర్ల ద్వారా గృహాల వద్దకే వచ్చే విధంగా సచివాలయ వ్యవస్థను రూపొందించడం జరిగిందన్నారు. సచివాలయాల వల్ల అందరికీ మేలు జరుగుతుందని ఎమ్మెల్యే ఎలీజా అన్నారు. సభలో విమెన్ అండ్ వెల్ఫేర్ రీజియన్ ఛైర్‌పర్సన్ వందనపు సాయిబాలపద్మ, ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎమ్పీటీసీ కొయ్య రమారెడ్డి, సర్పంచ్ గుబ్బల సత్యవేణి తదితరులు ప్రసంగించారు. నూతన భవనంలోని వివిధ విభాగాలను ముఖ్య అతిథులు ప్రారంభించారు. తొలుత మద్ది ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు వేద మంత్రాలతో, మంగళ వాయిద్యాలతో ఎమ్మెల్యే ఎలీజాకు స్వాగతం పలికారు. సచివాలయ భవనంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్‌కుమార్, పంచాయతీ రాజ్ డీఈ ఎండి.తాజుద్దీన్ బాబా, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.లాల్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి జివి.శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ కె.రమేష్, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, కనుపర్తి వేణుమాధవ్, అక్కంపేట సర్పంచ్ నాగేంద్రబాబు, కనపర్తి రాజేష్, మల్నీడి బాబి, మద్ది ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# డేటా చౌర్యం అంటే ఏమిటో తెలియదా...?

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** డేటా చౌర్యం అంటే ఏమిటో మీకు తెలియదా ? అని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ను సూటిగా ప్రశ్నించారు. మండలంలోని గుర్వాయిగూడెంలో ఆదివారం ఎమ్మెల్యే ఎలీజా విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ డేటా చౌర్యంపై, వలంటీర్లపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. డేటా చౌర్యం అంటే అర్థం తెలుసుకోవాలని పవన్ కళ్యాణ్‌కు ఆయన హితవు పలికారు. డేటా చౌర్యం అంటే మనకు తెలియకుండా మనకు సంబంధించిన సమాచారాన్ని తీసుకోవడాన్ని డేటా చౌర్యం అంటారన్నారు. మన మొబైల్ నుంచి ఏదో విధంగా తీసుకుంటేనే డేటా చౌర్యం జరిగిందని చెప్పవచ్చన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు పెట్టిన సంస్థల నుంచి డేటా చౌర్యం జరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇక్కడ జరుగుతున్నది వలంటీర్లు ఇళ్లకు వెళ్ళి వారి పేరు, వయస్సు, సామాజికవర్గం ఇవన్నీ సేకరించి వారికి కావలసిన సేవలు అందిస్తున్నారన్నారు. వలంటీర్లు కూడా అన్ని ఇళ్లకు వెళ్ళడం లేదన్నారు. స్వచ్ఛందంగా ప్రజలే వారి సమాచారాన్ని అందిస్తున్నారని, దీనిని చౌర్యం అని



ఎలా అంటారని ప్రశ్నించారు. వలంటీర్లపై బురదజల్లకండి, వారి సేవలను గుర్తించండని సూచించారు. వలంటీర్లపై విషం కక్కవద్దన్నారు. సీఎంపైనో... ప్రభుత్వంపైనో బురదజల్లాలని, ప్రయత్నిస్తే ప్రజలే తిప్పికొడతారన్నారు. ప్రభుత్వం తప్పు చేస్తే సద్విమర్శ చేయండి... దయచేసి పవన్ కళ్యాణ్ డేటా చౌర్యం అనే పదాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఈ విసక్ష్మంలో ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని ఎమ్మెల్యే ఎలీజా అన్నారు. విలేఖర్ల సమావేశంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, సర్పంచ్ గుబ్బల సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

# పేరుపాలెం బీచ్ లో పర్యాటకులు సందడే సందడి

**మొగల్తూరు, జూలై23 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ ఆదివారం పర్యాటకులతోసందడి నెలకొంది ఆదివారం సెలవు దినం కావడంతో ఉద్యోగులస్తులు విద్యార్థులు, వ్యాపారస్తులు వివిధ జిల్లాల నుంచి కాకుండా వివిధ మండల్లాల నుండి భారీగా తరలివచ్చారు బీచ్ ప్రాగణంఅంత పర్యాటకలమైయింఅయింది పర్యాటకులు మందుగా సముద్ర స్నానం చేసి తమకు ఇష్టమైన దేవలయాలు అనగా మేరిమాత ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ పాండురంగ ఆలయం, శ్రీ అభయాఆంజనేయస్వామి ఆలయం,శ్రీ షిర్డీసాయి బాబా ఆలయం, శ్రీ మత్యనారాయణస్వామి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆటపాటలతో బీచ్ ఆవరణలో సరదాగా గడిపారు మధ్యాహ్నం బోజన సమయంలో కుటుంబ సభ్యులు , స్నేహితులతో కలిసి కొబ్బరితోటలోను.సర్వేతోటలోను ఆహారం భుజించారు అనంతరం యువత షెటిల్.వాలీబాల్, క్రికెట్ వంటి ఆటలు ఆడగా మహిళలు కోకో.కుర్చీ, తొక్కుడుబిల్లావంటి ఆటలతో సరదాగా గడిపుతే మగవారు కబుర్లు చెప్పుకొని కాలం గడిపారు సాయంత్రం ఐదు గంటల సమయం అయేసరికి ఎవరు ప్రాంతానికి వారు తిరిగి పయ్యనం అయ్యారు బీచ్ లో ఎటువంటి ఆసౌకర్యంకలకుండా రెవెన్యూ. పోలీసు పంచాయతీ .తగు ఏర్పాట్లు చేశారు**

# మీ వాలంటీరే మీ కుటుంబమునకు ఒక ఎం ఎల్ ఎ

## ఎమ్మెల్యే చెరుకువాడ

**పెనుమంట్ర, జూలై-22, ప్రభాతవార్త: నియోజకవర్గనికి నేను ఎమ్మెల్యే ను అయితే , స్థానికంగా మీ దగ్గర ఉండే వాలంటీర్లే మీకు ఎమ్మెల్యేలని ఎంఎల్ఏ చెరుకువాడ శ్రీ రంగనాథరాజు అన్నారు. శనివారం పెనుమంట్ర-01, మాముదూరు గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాథరాజు మాట్లాడుతూ సురక్ష కార్యక్రమం ద్వారా 2490 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందించడం జరిగింది అన్నారు. వాలంటీర్ల వ్యవస్థను మీ ఇంటి కోడలికో , కొడుకు , మనవడు , మనవరాలు లకు అర్హతను బట్టి ఎంపిక చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి నేను ఎలా ఎమ్మెల్యేనో, మీ గ్రామంలో ఉండి 50 నుండి 70 కుటుంబాలకు వాలంటీర్లే ఎమ్మెల్యేలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమంట్ర సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక, మాముదూరు సర్పంచ్ గూడూరు దేవేంద్రుడు, ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకటరమణ (మిస్సమ్మ),**



**జడ్పిటిసి కర్రి గౌరీ సుభాషిణి, వైసిపి గ్రామ అధ్యక్షుడు తేతలి సుధీర్ రెడ్డి, వైస్ ఎంపిపి వాసంశెట్టి కిరణ్, ఎంపిటిసి లు, వైయస్సార్ సిపి నాయకులు, తహశీల్దార్ దండు అశోక్ వర్మ , అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.**

# 25వ తేదీన విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు


కొయ్యలగూడెం, జులై-23, ప్రభాతవార్త: మండల కేంద్రం కొయ్యలగూడెంలో ఈనెల 25వ తేదీన విద్యాసంస్థల బంద్ జయప్రదం కోరుతూ వివిధ విద్యార్థి సంఘాల సమావేశం ఆదివారం జరిగింది. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కండెల్లి శివ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయా సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై సుమారు 50 రోజులవుతున్న ఇప్పటికీ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయలేని ఇంటర్మీడియట్ బోర్డు తీరును నిరసిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మరియు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77 రద్దు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజు దోపిడి అరికట్టాలని మరియు అనేక విద్య రంగ సమస్యలపై



ఈ నెల 25వ తేదీన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందుకు ప్రైవేటు మరియు ప్రభుత్వ కళాశాలలో యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమిరిశెట్టి దిలీప్, టి ఎన్ ఎస్ ఎఫ్ అధికార ప్రతినిధి పారేపల్లి పవన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె. శివ, మరియు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు రాకేష్, విజయ్, ఫణి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పశ్చిమ 4వ తరగతి ఉద్యోగుల నూతన అడహాక్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ప్రభాతవార్త-ఏలూరు : రాష్ట్ర ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంక్షేమానికి ఏపీజేఏసీ అమరావతి ఎల్లవేళలా అండగా ఉంటుందని జిల్లా చైర్మన్ కే రమేష్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం ఏలూరులోని రెవెన్యూ భవన్లో ఏపీ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమకు అడహాక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీజెఏసి అమరావతి చైర్మన్ మరియు ఏలూరు జిల్లా రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె .రమేష్ కుమార్ హాజరై నూతన అడ్ హాక్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సమావేశంలో నాలుగో తరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘ అధ్యక్షులు ఎస్. మల్లేశ్వరరావు, రాష్ట్ర సంఘ కోశాధికారి ఆర్.శ్రీనివాసరావు, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు సిఏఎస్.శ్రీనివాస్ లు పాల్గొని అడ్ హాక్ కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన హెడ్ హాక్ కమిటీ అధ్యక్షులుగా వీరవల్లి వీరాస్వామి,



కార్యదర్శిగా పి.ఆకాష్, సహ అధ్యక్షులుగా కె.కోసారావు, ఉపాధ్యక్షులుగా తుపాకుల సత్యనారాయణ, ఎం.నాగరాజులు, సంయుక్త కార్యదర్సులుగా పి. ఆదినారాయణ, వారణాసి మని, కార్యనిర్వాహక కార్యదర్శి కుమారి పి. వెంకట ఆదిలక్ష్మి, కోశాధికారి చింతగుంట సురేష్ కుమార్ లకు నూతన కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఏలూరు ఎం.పీ కోటగిరికి కృతజ్ఞతలు తెలిపిన వర్జీనియా రైతులు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు రైతులు ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్‌బాబుకు ఆదివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది ఏప్రియల్ నెలలో కురిసిన వడగండ్ల వర్షాలతో పొగాకు పంట ధ్వంసమైంది. రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. అదనంగా పంపించిన పొగాకు టుబాకో బోర్డు పెనాల్టీ విధించకుండా అమ్మకాలు జరిగేలా చూడాలని ఎం.పీ శ్రీధర్‌ను వర్జీనియా పొగాకు రైతు సంఘాలు విజ్ఞప్తి చేశాయి. వీరి విజ్ఞాపనల మేరకు ఎం.పీ శ్రీధర్ కేంద్ర వాణిజ్య శాఖ మంత్రితో పొగాకు రైతుల సమస్యలు చర్చించి, పరిష్కరించారు. దీంతో జిల్లాలోని దేవరపల్లి, గోపాలపురం, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం-1, 2 పొగాకు వేలం కేంద్రాల రైతులకు ఎంతో మేలు జరిగి, రూ.40కోట్లు ఆదాయాన్ని పొందగలిగారు. రైతులకు చేసిన మేలుకు రైతు సంఘాల నాయకులు ఎం.పీ శ్రీధర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎం.పీని అభినందించిన వారిలో ఐదు పొగాకు వేలం కేంద్రాల రైతు సంఘాల నాయకులు పరిమి



రాంబాబు, వామిశెట్టి హరిబాబు, కరాటం రెడ్డినాయుడు, సత్రం వెంకట్రావు, గడ్డమణుగు సత్యనారాయణ, కాకర్ల నంది, గద్దే శేషగిరిరావు, వీరభద్రరావు, వివిఎస్.ప్రకాశరావు, చంటిబాబు, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ సేవా కార్యక్రమాలకు కృషి చేస్తా...!



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** అంతర్జాతీయ రోటరీ నిర్దేశిత లక్ష్య సాధణకు జిల్లా గవర్నర్ రావూరి వెంకటసుబ్బారావు (దత్తా) మార్గనిర్దేశకత్వంలో శక్తివంచన లేకుండా సభ్యులు, దాతలు, ఆత్మీయులు సహాయ, సహకారాలతో కృషి చేస్తానని జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ అధ్యక్షుడు రొంగల దేవీప్రసాద్ అన్నారు. జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ సమావేశం ఆదివారం స్థానిక మల్లాది సీతారామలింగేశ్వరరావు రోటరీ కమ్యూనిటీ హాలులో అధ్యక్షుడు దేవీప్రసాద్ అధ్యక్షతన, కార్యదర్శి బవిరిశెట్టి హనుమాన్ తిలక్ నిర్వహణలో జరిగింది. అధ్యక్షుడు దేవీప్రసాద్ మాట్లాడుతూ తమ కార్యకలాపాల వివరాలను, భవిష్యత్ కార్యాచరణను సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో రోటరీ చార్టర్ సభ్యులు చామర్తి శ్రీరాములు, ఉపాధ్యక్షుడు ఊడా రాంగోపాల్ (గోపీ), కార్యదర్శి బవిరిశెట్టి హనుమాన్ తిలక్, సహాయ కార్యదర్శి కొమ్ముకూరి నాగేశ్వరరావు, సభ్యులు గణిత ఆనందప్రసాద్, పాలపర్తి శ్రీనివాస్, దాకారపు కృష్ణ, కేఎల్ఎన్.ధనకుమార్, చల్లారి మాణిక్యాలరావు, అయినపర్తి చంద్రశేఖర్, పడాల సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి తమ సూచనలు, సలహాలు, సహాయ, సహకారాలు ఎప్పుడు అవసరమైనా అందిస్తామని తెలిపారు. సమావేశంలో పాలపర్తి శ్రీనివాస్, దాకారపు కృష్ణ, కేఎల్ఎన్.ధనకుమార్‌లు మాట్లాడారు.

# అవినీతి కంపు కొడుతున్న ఏలూరు కార్పొరేషన్.?

**-డిసి రాధా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారంటూ టిడిపి నేత చంటి విమర్శ**

**-కార్పొరేషన్ అవినీతిపై విచారణకు కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేస్తాం**

**ప్రభాతవార్త-ఏలూరు :** అవినీతి కంపు కొడుతున్న ఏలూరు కార్పొరేషన్ ను మరింత అవినీతిమయం చేసేందుకు పొద్దుటూరులో ఒక హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాధా అనే మహిళ అధికారిని ఏలూరు డిప్యూటీ కమిషనర్ గా తీసుకువచ్చారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బడేటి చంటి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆమె బాధ్యతలు స్వీకరించిన తర్వాత కార్పొరేషన్ లో జరిగిన తాజా అవినీతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరనున్నట్లు ఆయన తెలిపారు. ఏలూరు పవర్ పేటలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు ఎమ్మెల్యే, కమిషనర్, డిప్యూటీ కమిషనర్లపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఎమ్మెల్యే సిఫార్సు లేఖ లేకుండా డిప్యూటీ కమిషనర్ రాధా ఇక్కడ బాధ్యతలు స్వీకరించారా అని ఆయన ప్రశ్నించారు. ఈ పోస్టింగ్ వెనుక కూడా భారీ ఎత్తున డబ్బులు చేతులు మారాయని ఆయన విమర్శించారు. డిప్యూటీ కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆమె తరపున ఆమె బంధువు చంద్రశేఖర్ మధ్యవ్యక్తిగా వ్యవహరిస్తూ కార్పొరేషన్ లోని ఏఈలు, డిఇలకు ఫోన్లు చేస్తూ వారిని బెదిరింపులకు గురి చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఈ విధంగా డిప్యూటీ కమిషనర్ వసూలు చేసిన డబ్బులు ఏలూరు ఎమ్మెల్యే లేదా కమిషనర్ కి వెళ్లాయనేది ఉన్నతాధికారులు తేల్చాల్సి ఉందని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే ఒత్తిడితో నగర మేయర్ ఈ విషయంలో మిన్న కుండిపోయారని బడేటి చంటి పేర్కొన్నారు. ఇప్పటివరకు డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన కర్రీ వెంకటేశ్వరరావుపై ఎటువంటి ఆరోపణలు లేకపోయినా సంవత్సరంలో రిటైర్ అయ్యే అధికారిని ఆకస్మాత్తుగా బదిలీ చేసి మనోవేదనకు గురిచేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ లో ఇంత అవినీతి జరుగుతున్నా తాము ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉండిపోయామని పలువురు సీనియర్ కార్పొరేటర్లు ఆవేదన చెందుతున్నారని ఆయన చెప్పారు. గతంలో ఏలూరు ఎమ్మెల్యేగా బడేటి బుజ్జి ఉన్నప్పుడు ఆర్థికంగా నష్టపోయిన ఒక కుటుంబానికి చేయూతనందించాలన్న లక్ష్యంతో సాయి బాలాజీ థియేటర్ సమీపంలో ఒక హోటల్ నిర్వహణకు స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. తదనంతర పరిస్థితుల్లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆగమేఘాల మీద ఆ హోటల్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారని పేర్కొంటూ కూల్చివేశారని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు 10 లక్షల రూపాయలు తీసుకుని ఆ స్థలాన్ని వేరే వారికి కట్టబెట్టేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని బడేటి చంటి ఆరోపించారు. ఇంత



జరుగుతున్నా నగర మేయర్ మాట్లాడలేని పరిస్థితుల్లో ఉన్నట్లు తమ వద్ద సమాచారం ఉందని చెప్పారు. అలాగే కార్పొరేషన్ సమీపంలోని బడేటి చౌక్ వద్ద గతంలో ఉన్న హోటల్ ను ఆక్రమణ స్థలమంటూ తొలగించిన పాలకులు నేడు ఒక కార్పొరేటర్ కు అదే స్థలంలో హోటల్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నట్లు తెలిసిందన్నారు. ఈ వ్యవహారంలో కూడా 10 లక్షల రూపాయలు చేతులు మారాయని ఆయన ఆరోపించారు. ఈ అక్రమ వసూళ్లు ఎమ్మెల్యే, కమిషనర్, డిప్యూటీ కమిషనర్ లలో ఎవరి ఖాతాకు వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఏలూరు కార్పొరేషన్ లో బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు, ఫ్యాక్షన్ రాజకీయాలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని బడేటి చంటి పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలో 17 మంది ఎన్ఎమ్ఆర్ లు కొత్తగా పనిచేస్తున్నారని చెబుతున్నారని, వాస్తవానికి విధులు నిర్వహిస్తున్నది ముగ్గురు మాత్రమేనని, మిగిలిన 14 మంది ఎక్కడ ఉన్నారో కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు. వీరందరికీ వారం రోజుల్లో జీతాలు ఇచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని, కౌన్సిల్ తీర్మానం లేకుండా వీరిని ఎవరు పనిలోకి తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారాలన్నింటిలో ఏలూరు ఎమ్మెల్యే పాత్ర ఎంత, కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు హస్తం ఏ మేరకు ఉంది తదితర అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరగాలని బడేటి చంటి డిమాండ్ చేశారు. గతంలో కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతిపై ఒక అధికార పార్టీ కార్పొరేటర్ ధ్వజమెత్తితే అతన్ని పార్టీ నుండి సస్పెండ్ చేసి మళ్లీ పార్టీలోకి తీసుకున్నారని, దీన్ని బట్టి అవినీతికి కొమ్ము కాస్తోంది ఎవరో తేలాల్సి ఉందన్నారు. కేవలం అవినీతి సొమ్మును చేతులకు మట్టి అంటకుండా మార్చుకునేందుకే ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళా అధికారిని ఇక్కడికి తీసుకువచ్చారని బడేటి చంటి ఆరోపించారు. ఈ వ్యవహారాలన్నింటిని జిల్లా కలెక్టర్ దృష్టికి సాక్ష్యదారాలతో తీసుకువెళ్లి విచారణ చేయించమని కోరతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చోడే వెంకటరత్నం, వందనాల శ్రీనివాసరావు, తంగిరాల సురేష్, పెద్దిబోయిన శివప్రసాద్, గూడవల్లి శ్రీనివాస్, బౌరోత్ బాలాజీ, రెడ్డి నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 25వ తేదీన వామపక్షాల రైతు సదస్సును జయప్రదం చేయండి

భీమవరం జులై 23 ప్రభాతవార్త : మోడీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా చట్టాలు చేసింది. కార్మిక చట్టాలను లేబర్ కోడ్లు పెట్టి వారి ఉద్యోగాలకు ఎసరు పెట్టింది. దీనికి వ్యతిరేకంగా ఈనెల 30వ తేదీన విజయవాడలో అఖిలపక్ష రైతు సంఘాల రాష్ట్ర సదస్సు జరుగుతుందని ఆ సదస్సుకు సన్నా హకంగా. భీమవరంలో ఈ నెల 25వ తేదీన ప్యాడి రైస్ భవనంలో మధ్యాహ్నం 2 గంటలకు సదస్సు జరుగుతుందని అఖిలభారత అగ్రగామి కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షుడు లంక. కృష్ణమూర్తి తెలిపారు గత సంవత్సరంలో ఈ దేశంలో ఉన్నటువంటి 500 రైతు సంఘాలు ఐక్యంగా పోరాటం ఢిల్లీలో చేసినవి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ఆధారంగా మద్దతు ధర ఇవ్వాలని, విద్యుత్ సంస్కరణలు ఆపాలని, కార్మిక లేబర్ కోడ్లను ఎత్తివేయాలని, పంటలకు రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించాలని ఢిల్లీలో రైతు సంఘాలు విరోచితంగా పోరాటం చేశారు. ఈ సందర్భంలో మోడీ ఆ హామీలను అమలు పరుస్తామని మాట ఇచ్చారు. ఇప్పటికి ఆ హామీలు అమలు పరచలేదు. అందువల్ల మళ్లీ ఉద్యమాలు చేస్తున్నామని కృష్ణమూర్తి అన్నారు.




# మొక్కలను నాటండి .. పర్యావరణాన్ని కాపాడండి



భీమవరం జులై 23 ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పర్యావరణ అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ నిర్వహించారు. హాస్టల్ వార్డెన్ జి శ్యామల మాట్లాడుతూ బాల్యం నుంచి మొక్కలు నాటే కార్యక్రమంపై అవగాహన కల్పించినప్పుడే సంపూర్ణంగా పర్యావరణన్ని కాపాడుకోవచ్చునని, మా హాస్టల్లో గత 4 ఏళ్లుగా దాతల సహకారంతో మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుతున్నామని అన్నారు. పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు కే ఇందిర, ఐ శిరీష, ఎండి సరోజినీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, గంటా సుందర కుమార్, ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ మొక్కలు దత్తత తీసుకున్న విద్యార్థులకు సంపూర్ణంగా పెంచితే బహుమతులను అందజేస్తామని అన్నారు. అనంతరం విలువైన మొక్కలను హాస్టల్ ప్రాంగణంలో నాటారు.

# పంట పొలాలకు నీరు విడుదల...



లింగపాలెం ప్రభాతవార్త జూలై 23: చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం ప్రాజెక్ట్ గత కొన్ని రోజులుగా ఎగువను కురుస్తున్న వర్షాలకు తమ్మిలేరు ప్రాజెక్ట్ లోకి కొంత వరద నీరు చేరుకోవడంతో దిగువ ఉన్న ఆ ఆ గ్రామాల ప్రజాప్రతినిధులచొరవతో ఈరోజు తమ్మిలేరు ప్రాజెక్ట్ ఎడమ కాలవ ఎర్రంపల్లి మరియు యడవల్లి మీదుగా వెళ్లే కాలువకు నీరు విడుదల చేసిన అధికారులు.

# శ్రీ బండి ముత్యాల అమ్మావారి ఆలయం వద్ద భక్తులతాకిడి

మొగల్తూరు జూలై 23 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం ముత్యాల పల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బండిముత్యాలమ్మ ఆవరణలో ఆదివారం భక్తులు తాకిడి నెలకొంది ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు వివిధ జిల్లా లనుండే కాకుండా వివిధ మండల్లాల నుండి భారీ గా తరలివచ్చి ముందుగా అమ్మవారికి పసుపు కుంకుమ పూల్లమాలతో అలంకరించి తమవెంటతీసుకొచ్చిన నైవేద్యం అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు తమతమ మొక్కలు తీర్చమని అమ్మవారి దర్శించుకున్నారు భక్తులకు ఎటువంటి ఆసౌకర్యంకలకుండా ఆలయ ఇఒ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈకార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కొల్లాటి రామారావు, ఆలయ ఇఒ డి కృష్ణంరాజు ఆలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మావుళ్ళమ్మ అభివృద్ధి పనులకు 5లక్షలు విరాళం



భీమవరం జులై 23 ప్రభాతవార్త :మెట్రోకెం హైదరాబాద్ సంస్థ నందుపు వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి విజయలక్ష్మి ఆదివారం అమ్మవారి దర్శన సందర్భంగా 5,00,000 /- లతో శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి అబివృద్ధి పనులు చేయుటకు ఆలయ సహాయ కమీషనర్మ, యర్రంశెట్టి భద్రాజీ కి ఆలయ ధర్మకర్త రామాయణం సత్యనారాయణ కి హామీఇచ్చారు . ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజాది కార్యక్రమములు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రసాదములు అందించారు.

# ఈశా పౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడల గ్రామోత్సవం



ప్రభాతవార్త-ఏలూరు : ఈ ఏడాది ఆగస్టు 12,13 తేదీల్లో జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడల గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వికాస్, పిఎస్ఆర్.చరణ్ లు తెలిపారు. ఈ మేరకు సంస్థ నిర్వాహకులు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఈ కార్యక్రమం నిర్వాహణకు సహకారం అందించాలని కోరగా అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి తమ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఆగస్టు 12,13 తేదీల్లో జంగారెడ్డిగూడెం లోని సిఎస్ టిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో వాలీబాల్ (పురుషులకు), త్రోబాల్ (స్త్రీలకు) జిల్లా స్థాయిలో మ్యాచ్ లను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్నట్లు వికాస్, చరణ్ లు జిల్లా కలెక్టర్ కి వివరించారు. విజేతలకు కేలో ఇండియా సర్టిఫికెట్ మరియు ప్రైజ్ మనీని అందజేస్తామన్నారు. జట్టు సభ్యులందరూ ఒకే గ్రామ పంచాయితీకి చెందినవారై ఉండటం ఈ కార్యక్రమం ప్రాముఖ్యత అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ఇతర నియమ నిబంధనలు తెలుసుకోవడానికి 8300030999 - 8050453299 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

అత్తిలి – ప్రభాత వార్త : ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన కూరగాయలను పండించుకోవచ్చని డిజిటల్ రామకృష్ణ అన్నారు .అత్తిలి మండలం వరిగేడు గ్రామంలో తానేటి మాణిక్యం స్థలంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సూర్య మండలాన్ని ఏర్పాటు చేసారు. ఈ పద్దతి ద్వారా ఏడు రోజులు కావలసిన ఆకు కూరలను పండించుకోవచ్చన్నారు .రోజుకు ఒక రకం ఆకు కూరలను , కూరగాయలను కోసుకోవచ్చన్నారు .ఈవిధానం ఆరోగ్యకరమని అన్నారు .వ్యవసాయాధికారి రామకృష్ణ వైఎ ఏ హారిక ఐసీ ఆర్పీ గంగాధర్ రైతులు పాల్గొన్నారు .

## మానవతా అవగాహన సదస్సు

తణుకు, అత్తిలి– ప్రభాత వార్త:తణుకులో గమని ఫంక్షన్ హాల్ లోమానవతా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లో 5,6,7,8 రీజియన్ల లోని 15 మండలాలకు అవగాహన సదస్సు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కమిటీ, జిల్లా నియంత్రణ కమిటీ సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహించారు. వివిధ మండలాల నుండి 80 మంది సభ్యులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు రామిశెట్టి గంగాధర్ రావు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులకు ఇలాంటి సదస్సులు అవసరమని, సభ్యత్వాలు ఎంత పెరిగితే యూనిట్లు అంత బలపడతాయని అన్నారు. కేంద్ర నియంత్రణ కమిటీ శాశ్వత చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ అన్ని కమిటీలలో మొట్టమొదటి స్థానంలో కేంద్ర నియంత్రణ కమిటీ ఉంటుందని బైలాను సవరించాలంటే కేంద్ర నియంత్రణ కమిటీ ఆమోదముద్ర వేయాలని అన్నారు. తర్వాత స్థానంలో నియంత్రణ కమిటీ ,ఆ తర్వాత స్థానంలో సర్వీస్ కమిటీలు ఉంటాయని అన్నారు. కేంద్ర నియంత్రణ కమిటీ డైరెక్టర్ గమిని రాంబాబు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో శాంతిరాలీలు అవసరం చాలా ఉందని ప్రపంచ శాంతి కోసం ఇట్లాంటి ర్యాలీలు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలలోనూ నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కోదూరి రాధా పుష్పవతి మాట్లాడుతూ 2004 సంవత్సరంలో రామచంద్రారెడ్డి స్థాపించిన ఈ సంస్థ మొత్తం 13 జిల్లాలలోనూ ఉందని 50 వేల మంది పైన సభ్యులు ఉన్నారని రాష్ట్రంలోని 98 మండలాలలో నిరంతరము సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర కన్వీనర్ విస్తరణ అభివృద్ధి కమిటీ సాగిరాజు జానకిరామరాజు జిల్లా కేంద్ర నియంత్రణ కమిటీ డైరెక్టర్ అయినాల రమణమూర్తి ,జిల్లా నియంత్రణ కమిటీ చైర్మన్ కండెపు సూర్యనారాయణ ,కెరీర్ గైడెన్స్ కమిటీ డైరెక్టర్ తాడేపల్లి మోహన్ రావు ,అత్తిలి మండలం ఉపాధ్యక్షురాలు రమణి తణుకు మండల చైర్మన్ బోయపాటి రామలక్ష్మి పాల్గొన్నారు.

## సాయిబాబాకు వెండి కిరీటం బహుకరణ



ఆగిరిపల్లి జూలై 23 ప్రభా త వార్త :ఆగిరిపల్లి సింగన్నగూడెం బస్ స్టాప్ వద్దగల శ్రీ సర్వ కార్యసిద్ధి శిరిడి సాయిబాబా వారి ఆలయంలో సాయిబాబా వారికి ఆదివారం వెండి కిరీటాన్ని అందజేశారు. మండల పరిధిలోని ఈదులగూడెం చెందిన నాయుడు శ్రీనివాసరావు దంపతులు వెండి కిరీటాని అందజేయగా ఆలయ అర్చకులు దేవులపల్లి నరసింహమూర్తి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## తరలి వెళ్లిన రేషన్ డీలర్లు

తణుకు , అత్తిలి – ప్రభాత వార్త : రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తణుకు మండలం నుండి 50 మంది రేషన్ డీలర్లు విజయవాడ తరలి వెళ్లినట్లు మండల సంఘ అధ్యక్షుడు టి. ఎన్. రవికుమార్ తెలిపారు .రేషన్ డీలర్లకు ఆర్థిక భద్రత , ఉద్యోగ భద్రత , పెండింగ్ బిల్లుల చెల్లింపు తదితర సమస్యలపై విజయవాడ వెళుతున్నట్లు చెప్పారు .

## మతోన్మాదుల నుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

తణుకు , అత్తిలి – ప్రభాత వార్త : మతోన్మాదులనుండి ప్రజాస్వామ్యాన్ని,ప్రజలు, మహిళలు ప్రాణాలు,హక్కులు కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీవీ. ప్రతాప్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబురావు, ఐలు జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో జరిగిన సదస్సు కు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి. దక్షిణా మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రతాప్, బాబురావు, మునిస్వామి లు మాట్లాడుతూ మణిపూర్ లో శాంతి భద్రతలు క్షీణించాయని ప్రకటించి మే 4 వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 355 ను అమలులోకి తెచ్చిందన్నారు. ఆ రోజునుండీ మణిపూర్ రాష్ట్ర శాంతి భద్రతల పరిరక్షణ అధికారం కేంద్రం చేతిలోకి వచ్చేసిందని తెలిపారు. ఆ రోజు నుండీ మణిపూర్ లో జరిగిన ప్రతి హింసాకాండ కూ, ప్రతి నేరానికీ ప్రత్యక్ష బాధ్యత కేంద్ర హెూమ్ శాఖా మంత్రి , దేశ ప్రధాన మంత్రిదే బాధ్యత అని పేర్కొన్నారు. మెయితీ, కుకి ల తెగలు మధ్య వివాదాన్ని సృష్టించినది బీజేపీయే నని విమర్శించారు. బీజేపీ అండదండలుతో మొయితీ మతోన్మాదులు ప్రభుత్వం అందిస్తున్న ఆయుధాలతో ఇష్టం వచ్చినట్టు కుకి తెగ వారిని చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ లో దాడులకు గురౌతున్న కుకి వారికీ సంఘీభావం ప్రతీ ఒక్కరూ తెలపాలని విజ్ఞప్తి చేశారు. మణిపూర్ ప్రజలకు మద్దత్తుగా కొవ్వొతులు తో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమం లో గుబ్బల గోపి, యన్ ఆదినారాయణ బాబు, గార రంగారావు, బి. గోపి తదితరులు పాల్గొన్నారు.

## మంచిలి రైల్వే స్టేషన్ వద్ద గుర్తుతెలియని మృతదేహం

అత్తిలి – ప్రభాత వార్త మంచిలి రైల్వే స్టేషన్ వద్ద రైలు పట్టాలపై ఒక వ్యక్తి పడి మృతి చెందాడు . నల్లని రెడీమెడ్ ఫాంట్ ధరించి ఉన్నాడు. కుడిచెయ్యి పై జి అని పచ్చ బొట్టు ఉంది. చేతికి రెండు పే టల నల్లని కాశీ త్రాడు, మెడలో రెండు పే టల నల్లని కాశీ త్రాడు ధరించి వున్నాడు .ఎడమ వైపు కాలర్ బోన్ వద్ద ఒక పుట్టు మచ్చ బొడ్డు మీద ఒక పుట్టు మచ్చ ఉన్నాయి. ఇతని పేరు తెలియదు వూరు తెలియదు ఆచూకీ తెలిస్తే తెలియజేయలను కేసు నమోదుచేసిన భీమవరం రైల్వే ఎస్ ఐ పిటి.వి రమణ కోరారు

## విద్యార్థులను బయటకు పంపే సమయంలో వార్డెన్లు జాగ్రత్తలు తీసుకోవాలి

కైకలూరు జూలై 23 (ప్రభాతవార్త) హాస్టల్లో చదువుకునే విద్యార్థిని,విద్యార్థులను బయటకు పంపే సమయాలలో హాస్టల్ వార్డెన్ లు నిబంధనలను పాటించాలని కైకలూరు టౌన్ సిఐ ఆకుల రఘు తెలిపారు. ఇటీవల సంక్షేమ హాస్టల్లో జరుగుతున్న దురదృష్టకర సంఘటనల రీత్యా ముందస్తుగా ఆదివారం ఆటపాక లోని సాంఘిక సంక్షేమ గాల్స్ హాస్టల్ ను కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు సందర్శించి హాస్టల్లో వార్డెన్లు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి ప్రతి ఒక్క విద్యార్థినిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థినిలు కష్ట పడి చదువుకోవాలని, ప్రతి ఒక్కరూ తల్లి తండ్రులు ఆశయాలకు అనుగుణంగా విద్యాభ్యాసం కొనసాగించాలని సూచించారు. హాస్టల్లో ఉంటున్న విద్యార్థినులను ఎప్పుడైనా బయటకు పంపించే సమయాలలో వారి యొక్క తల్లిదండ్రులు మరియు గార్డెన్స్ తప్పా ఎవరు వచ్చినా మాట్లాడించవద్దని, వారితో పంపించ వద్దని హాస్టల్



వార్డెన్ నాగమణికి సీఐ రఘు వివరించారు. హాస్టల్ కు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా పోలీసు వారు మీ వెంటే ఉంటారని విద్యార్థినులకు మరియు సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహము సిబ్బందికి కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ రఘు భరోసా కల్పించి వారి యొక్క ఫోన్ నెంబర్, డయల్ 100, 112 నెంబర్ లను విద్యార్థినిలకు అందించారు.కార్యక్రమంలో కైకలూరు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి వెంకటరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వేలేరుపాడు లో వరద పరిస్థితిపై సమీక్ష

### వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సబ్ కలెక్టర్,అసిస్టెంట్ కలెక్టర్,ఆర్డీవో



వేలేరుపాడు, జూలై,23: ప్రభాతవార్త :వరద ప్రభావిత వేలేరుపాడు మండలం లో ఆదివారం సబ్ కలెక్టర్ అదర్శ్ రాజేంద్రన్,,అసిస్టెంట్ కలెక్టర్ అపూర్వ భరత్,ఆర్డీవో ఝాన్సిరాణీ పర్యటించారు. ఏద్దువాగు వద్ద వరద పరిస్థితిని పరిశీలించారు. అక్కడ వున్న బోట్ల లో తప్పని సరిగా లైఫ్ జాకెట్స్ ఉంచాలని ఆదేశించారు.వరద ఉదృతి పూర్తిగా తగ్గేవరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.అనంతరం వడమటి మెట్ట,కొత్తూరు,తూర్పు మెట్ట ప్రాంతాల్లో పర్యటించారు.వరద సాధారణ జ పరిస్థికి వచ్చే వరకు ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శి,వి ఆర్ వో , ఏ ఎన్ ఎం లు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.


## ఆడిటర్ మూర్తికి విప్రవిభూషణ బిరుదు ప్రధానం.

ఆగిరిపల్లి జూలై 23 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు కొంపెల్ల వెంకట లక్ష్మి నరసింహ రామచంద్రమూర్తి ఆడిటర్ మూర్తి 70 సంవత్సరాల పూర్తి సందర్భముగా భీమరద శాంతి మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. ఆదివారం నూజివీడు టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆత్మీయుల అభినందన సభలో పలువురు ప్రముఖులు అభిమానులు మిత్రులు శిష్యులు బంధువులు ఆడిటర్ మూర్తి కృష్ణ కుమారి దంపతులకు అభినందనలు తెలియజేశారు. కనకాభిషేకం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం వారు ఆడిటర్ మూర్తికి విప్ర విభూషణ బిరుదును, సన్మాన పత్రమును అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్రాహ్మణ సంఘం నాయకులు, ప్రపంచ మానవ హక్కుల సంఘం జాతీయ చైర్మన్ కాసాల



కోనయ్య, పలువురు గ్రామ ప్రముఖులు అధిక సంఖ్యలో అభిమానులు, మిత్రులు, బంధువులు పాల్గొన్నారు.

## శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి సన్నిధిలో భక్తుల సందడి



నిడదవోలు జూలై 23 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట సత్తమ్మ అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో వేలాది మంది భక్తులు దర్శించి కున్నారు. ప్రధాన అర్చకులు అప్పారావు శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి సైతం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఆదాయం దర్శనం 37,920 అన్నదానం విరాళం 3,851 రూపాయలు ప్రసాదాల అమ్మకం ద్వారా 45,120 ఇతర టికెట్లు ద్వారా 99,230 రూపాయలు మొత్తం 1,86,121 ఆదాయం లభించినట్లు కార్యనిర్వహణాధికారి బల్ల నీలకంఠం ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ధర్మకర్తల మండలి చైర్మన్ దేవులపల్లి రామసుబ్బరాయ శాస్త్రి, ధర్మకర్తల మండలి సభ్యులు, గాజుల రంగారావు ఐనీడి వెంకటకృష్ణ, , రేలంగి మారుతి శివ భాస్కరరావు, తదితరులు పర్యవేక్షించారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవగాహన పై ర్యాలీ

గణపవరం జూలై 23 ప్రభాతవార్త: గణపవరం మండలంలో గల 25 గ్రామ పంచాయితీలలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023, జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమములలో భాగంగా ఆదివారం అన్ని గ్రామ పంచాయతీలు వద్ద ర్యాలీ నిర్వహించినట్లు ఈవో పి ఆర్ డి పల్లి వెంకటసత్యనారాయణ తెలిపారు. సెంట్రల్ టీమ్ వారిచే జిల్లాలోని అన్నీ మండలములలో రంధం చెకింగ్ రెండు లేదా మూడు రోజులలో చేయబడునని జిల్లా పంచాయితీ అధికారి జివికె మల్లిఖార్జునరావు ఆదేశాల మేరకు అన్నీ గ్రామంలు పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దుటకు ప్రజలందరికీ తడి – పొడి చెత్త ఇంటి వద్దపారిశుద్ధ్య కార్మికులకు వేరు చేసి ఇచ్చుటకు ,అందరు వ్యక్తి గత మరుగుదొడ్లను వినియోగించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గద్దల జ్యోతిర్మయి ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ హరినాథ్ రాజు సర్పంచులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో



సర్పంచ్ మూరా అలంకారం, వైసిపి మండల కన్వీనర్ దండు రాము, పంచాయతీ కార్యదర్శి డి శివ రామ ప్రసాద్ మరియు ఎంపిటిసి సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

ఉండి .జులై 23.ప్రభాతవార్త : ఈనెల 24వ తేదీన ఉండి ,గణపవరం రోడ్డులో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం( బి కే యం యు )25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలిశెట్టి వెంకట్రావు ,జిల్లా కార్యదర్శికళింగ లక్ష్మణరావు పిలుపునిచ్చారు . ఈ మేరకు ఆదివారం వారు విడుదల చేశారు . . ఉండి పెద్ద వంతెన సెంటర్ నుండి మార్కెట్ యార్డ్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహిస్తామన్నారు . అనంతరం యార్డులో ప్రతినిధులు మహా సభ జరుగుతుందన్నారు . ఈ సభలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి పలు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదించడం జరుగుతుందన్నారు . ఈ మహాసభలకు మాజీ ఎమ్మెల్సీ ,సంఘ రాష్ట్ర అధ్యక్షులు జల్లి విల్సన్,సంఘ కార్యదర్శి ఆవుల చంద్రశేఖర్ ,సంఘ ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు సంఘ నాయకులు సన్నపల శ్రీనివాసరావు తదితరులు పాల్గొంటారన్నారు .

## బాధితులకు జనసేన పరామర్శ

భీమవరం జులై 23 ప్రభాతవార్త :భీమవరం నియోజవర్గంలో ఆపదలు ఎదుర్కొన్న పలువ కుటుంబాలను పరామర్శించిన జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు, భీమవరం నియోజకవర్గం ఇంఛార్జి కొటికలపూడి గోవిందరావుఆదివారం పారరామర్శించారు. భీమవరం మండలం తుమ్మగుప్ప గ్రామంలో అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందిన పిట్ట ప్రేమనందం కుటుంబ సభ్యులను, వీరవాసరం గ్రామం ఎం పి టి సి గుల్లిపల్లి విజయ లక్ష్మి అత్తయ్య గుల్లిపల్లి అత్చాయమ్మ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను గోవిందరావు పరామర్శించారు. ఈయనతో పాటుగా పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్,వీరవాసరం మండలం అధ్యక్షులు పుప్పాల బాలాజి,భీమవరం మండల సెక్రెటరీ కత్తుల నీలేంద్ర, మండల ఉపాధ్యక్షులు పల్ల బొతు శ్రీను,ఎంపీటీసీ లు తాతపూడి రాంబాబు, అరేటి వాసు, తోలెరు సర్పంచ్ మెంద్ర లీలా కృష్ణ,నాయకులు భాస్కర్



రావు,కాళి శేఖర్, రామాయణం శ్రీను , అతికేల అంజనేయ ప్రసాద్, పాపోలు ఆంజనేయులు , చెన్ను రవి, గిరీష్,సుబ్రమణ్యాం , రాంజీ,%oo% గిరి, పెద్దేటి తేజ తదితరులు ఉన్నారు.

## పోతనపల్లి ప్రజలకు రుణపడి ఉంటా

చాట్రాయి, జులై 23, ప్రభాతవార్త : పోతనపల్లి ప్రజలకు ఆయుష్షు ఉన్నంతవరకు రుణపడి ఉంటానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవ రెడ్డి అన్నారు. శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో పోతనపల్లిలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పోతనపల్లి ప్రజలు 90% మంది తన మీద నమ్మకంతో 50 ఏళ్లుగా ఉంటున్నారని వారి రుణం తీర్చుకుంటానని చెప్పారు. పంచాయతీరాజ్ వ్యవస్థ 1959లో ఏర్పడిన నాటి నుంచి నాడు కాంగ్రెస్ కు నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్నారనిచెప్పారు. నాడు కాంగ్రెస్ పార్టీలో గడ్డం సత్యనారాయణ రెడ్డి నాయకత్వంలో పని చేయగా నేడు తన వెంట ఉన్నారని గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేశారు. మహానేత స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా 560 ఇల్లు పేదలకు కట్టించానని నేడు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గ్రామంలో ఆరు చోట్ల లేఅవుట్లు వేశామని ఇల్లు నిర్మాణాలు మొదలుపెట్టామని చెప్పారు. పోతనపల్లి గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని ఇంకా చేయాల్సింది చాలా ఉందని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అమల్లో ఇబ్బందులు ఎదురైతే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కారం చేసుకునేందుకు వీలుంటుందని చెప్పారు. నిత్యం తాను అందుబాటులో ఉంటానని సమస్యలు నేరుగా తన వద్దకు తీసుకువస్తే ఎమ్మెల్యే మేక ప్రతాప్



అప్పారావు ద్వారా పరిష్కారం చూసుకోవచ్చు అని చెప్పారు. మండల పరిషత్ అధ్యక్షురాలు లంక నిర్మల మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మీ అండదండలు అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మచారి, చాట్రాయి ఎస్సై స్వామి, ఏపీఎం శేఖర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కారంగుల శ్రీనివాసరావు(వాసు), అర్జున్ రావు, మిద్దె బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించండి

ప్రభాతవార్త, చాట్రాయి : రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ చెప్పారు. ప్రస్తుతం నాట్లు ముమ్మరంగా సాగుతున్న సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు రసాయనక ఎరువులు, పురుగు మందులు మరియు కలుపు మందులు అధిక ఎరువులను తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తే మేలని చెప్పారు. దీనికి తోడు వేసవికాలంలో దుక్కులు లోతుగా దున్నాలని దీనివల్ల భూమి లోపల ఉన్న లార్వాలు, గుడ్లు పైకి వచ్చి సూర్య రశ్మి ద్వారా నశించిపోతాయని చెప్పారు. అంతే కాకుండా మట్టి గడ్డలు మెత్తగా అవటంవల్ల నేలకు ఆక్సిజన్ అందడం ద్వారా చాలా స్వభావము మారుతుందని చెప్పారు. రైతులు పచ్చిరొట్టెరువులపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జీలుగ, జనుము, పిల్లి పెసర ద్వారా నేలకు సేంద్రియ పదార్థం అందటమే కాకుండా పంట బాగా దిగుబడి వచ్చేందుకు అవకాశం ఉందని చెప్పారు. నత్రజని,బాస్వరం పొటాషియం అంది భూములో మొక్కలు ఏపుగా ఎదుగుదలకు దోహదపడతాయన్నారు. రైతులు ముఖ్యంగా కాంప్లెక్స్ ఎరువులను వాడకూడదని దీనివల్ల భూమి స్వభావం మారి వాన పాములు చనిపోతాయని భూమిలోని



సహజత్వాన్ని హరింప చేస్తాయని చెప్పారు. రైతులు కచ్చితంగా సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం వల్ల జరిగే మేలును గుర్తించాలని కోరారు. రసాయనికి ఎరువులు ఆరోగ్యాన్ని దెబ్బ చేస్తాయని దేశవాళీ ఆవుల పేడ,మూత్రంతో పండించిన పంట మేలు చేస్తుందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం పై మండలంలో విస్తృత ప్రచారం జరుగుతోందని రైతులు గమనించి అటువైపు దృష్టి మళ్లించాలని కోరారు. వ్యవసాయ పద్ధతుల్లో ఏమైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రైతు భరోసా కేంద్రాల్లో తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు.

## నిడదవోలు ఘనంగా కొనసాగుతున్న చిన్నారుల సండే స్కూల్

నిడదవోలు జూలై 23 (ప్రభాతవార్త) : నిడదవోలు మదన గోపాల స్వామి దేవస్థానం నందు హిందూ సమైక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ ఆనందలహరి సండే స్కూల్ చిన్న పిల్లల కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. చిన్నపిల్లలకు బాల్యం నుండి కుటుంబం పట్ల ప్రేమ అనురాగాలు సమాజం పట్ల బాధ్యత దైవం పట్ల భక్తి కలిగి ఉండేలా సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవించే విధంగా బలమైన వ్యవస్థను తయారు చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు తోడ్పడతాయని నిర్వాహకు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు వివిధ ఆటల పోటీలు, కోలాటం, నృత్యం, చిత్రలేఖనం, యోగాసనాలు, తదితర అంశాలలో వారి అభిష్టానికి అనుగుణంగా నేర్పుతూ వారిని ఆయా రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేయడమే ఈ సండే స్కూల్ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సండే స్కూలుకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అంత కృష్ణ సురేష్ శాస్త్రి ,గూడూరు వెంకటరమణ,



బండి సూర్యనారాయణ, అందే కోటేశ్వరరావు, గంట గిరిధర సుబ్బారావు, కందవల్లి రాణి, బండి సూర్యకుమారి, ఏసు మని, కిషోర్ వర్మ ,కారింకి బేబీ, కుసుమప్రియ ,కాకి శివ కిషోర్, తదితరులు పాల్గొని వివిధ అంశాలపై చిన్నారులకు శిక్షణ ఇచ్చారు.

## మణిపూర్ సీఎం రాజీనామా చేయాలి

నిడదవోలు జూలై 23 (ప్రభాతవార్త) : మణిపూర్ మారిన హెూమంపై గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగింపు మానభంగం దారుణ ఘటనలను ఖండిస్తూ మణిపూర్ సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిడదవోలులో సిపిఎం ఆధ్వర్యంలో సంత మార్కెట్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అధికారంలో ఉన్న వైసీపీ అధికారం కోసం పాకులాడుతున్న టిడిపి జనసేన పార్టీలు ఈ సంఘటనపై స్పందించకపోవడం శోచనీయమని సిపిఎం నాయకులు జువ్వాల రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో గారపాటి ప్రసన్న కృష్ణ ,డొంకా రమేష్, కే గోపి, షాహి, టి



సర్వేశ్వరరావు, నాని, సుధాకర్, పి రాజు ,ఎల్లేపండు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకుల చేతులు మీదుగా జ్యోతిష రత్న అవార్డు అందుకున్న అముదాలపల్లి

మొగల్తూరు జూలై23 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రహ్మణ విశాఖపట్నం లో ఏర్పాటు చేసిన జ్యోతిష రత్న సన్మాన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి మొగల్తూరు మండలం మొగల్తూరు గ్రామానికి చెందిన సిద్ధాంతి అముదాలపల్లి వెంకటాచార్యలకు విశాఖపట్నం లో జ్యోతిష రత్న వాస్తు అవార్డు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రదాన అర్చకులు చేతులు మీదుగా అందుకొన్నారు వీరికి విశ్వబ్రహ్మణులు వివిధ రాజకీయపార్టీ నాయకులు అభినంధనలు తెలియజేశారు



## పలువురి కుటుంబాలను పరామర్శించిన ధర్మరాజు



నిడమర్రు, జులై 23, ప్రభాతవార్త : ఉంగుటూరు నియోజకవర్గంలోని పలువురి కుటుంబాలను ఆదివారం జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పరామర్శించారు. ఉంగుటూరు మండలం ఎర్రమల్ల వాసి వీర్ల కృష్ణ, భీమడోలు వాసి జల్లా రామకృష్ణారావు, మహాలక్ష్మి, చినవెల్లమిల్లి వాసి మారిశెట్టి వీరభద్రం ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను ధర్మరాజు అడిగి తెలుసుకున్నారు. తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జనసేన నాయకులు తాడిశెట్టి శివప్రసాద్, సూరత్తుల అయ్యప్ప, వీర్ల సత్యనారాయణ, కె.ప్రసాద్, గుండుగొలను నాగరాజు, చిన్నకంటి సత్యనారాయణ, భోగా రాంబాబు, ప్రత్తి మదన్, తాటిమళ్ల రామ్మూర్తి, అజయ్ తదితరులు ఉన్నారు.

## మణిపూర్ విద్వాంసకారులను అరెస్టు చేయాలి

నిడదవోలు జూలై 23 (ప్రభాతవార్త) :మణిపూర్ లో ఆదివాసులపై జరుగుతున్న మారణకాండపై మౌనం వీడుదాం మణిపూర్ విద్వాంసకారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో నిడదవోలు మండలం సమస్యల గూడెంలో ఉమ్మడి పశ్చిమ తూర్పుగోదావరి జిల్లాల ప్రధాన కార్యదర్శి గెడ్డం రవీంద్రబాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మణిపూర్ ఘటనలో నిజనిర్ధారణ కోసం వెళ్ళిన వామపక్ష పార్టీల నాయకులపై కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ముప్పిడి కుమార్, ఉండ్రాజవరపు వెంకటరావు, ఆరుగులను పండు, సతీష్, విజయ్, సుమలత, మంజు హేమ ఆదిలక్ష్మి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# చిన్న వయసులో మధుమేహం



**చిన్న వయసులోనే మధుమేహమా ?**

**ఆహార మార్పుల వల్లనో, వాతావరణం వల్లనో చిన్న వయసులోనే చాలామంది మహిళలు మధుమేహం పాలవుతున్నారు. దాంతో పాటు ఎన్నో ఇతర అనారోగ్య సమస్యలు కూడా వేధిస్తున్నాయి. వీటన్నిటినీ అదుపులో ఉంచేందుకు కొన్ని ఆహార పద్ధతులను పాటించాలంటున్నారు నిపుణులు అవేంటో తెలుసుకుందాం.**

**బీన్స్..** మధుమేహం ఉన్నవారికి ఎక్కువగా ఆకలి వేస్తుంటుంది. రిఫైన్డ్ పదార్థాలతో చేసిన ఏ వంటకాలు తిన్నా షుగర్ పెరుగుతుంది. భోజనంలో భాగంగా బీన్స్ తీసుకుంటే దీనిలో ఉన్న పీచువల్ల కడుపునిండినట్టుగా అనిపిస్తుంది. తొందరగా ఆకలి వేయదు.

**బచ్చలి కూర..** ఏ కాలంలోనైనా దొరుకుతుంది. డైటరీ ఫైబర్స్, విటమిన్లు, క్లోరోఫిల్, క్యాల్షియం, జింక్ వంటి పోషకాలు ఇందులో ఉంటాయి. బచ్చలికూర రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రిస్తుంది.

**గోధుమలు..** చపాతీలు తినమని వైద్యులు సలహా ఇస్తుంటారు. దాంట్లో కూడా ప్రాసెస్ చేసిన మైదా పదార్థాలు తినకూడదు. ఇవీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. కాబట్టి పూర్తి పొట్టుతో ఉన్న గోధుమ పిండితో చేసిన చపాతీలు, పుల్కాలు, రొట్టెలు తినొచ్చు.

**వెల్లుల్లి..** దాల్చినచెక్కను రోజూ ఉదయాన్నే టీలో వేసుకొని తాగడం వల్ల చాలా ప్రయోజనాలున్నాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ని పెంచుతుంది. నెలసరి సమయంలో వచ్చే సమస్యలను దూరం చేస్తుంది. అంతే కాక మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. వెల్లుల్లి ఉపయోగించడం వల్ల రక్తంలో ఇన్సులిన్ స్థాయి పెరుగుతుంది. అది రక్తంలో చెక్కర స్థాయిలను తగ్గిస్తుంది. ❑

# పనీర్ పరోటా



**కావలసినవి :** గోధుమ పిండి - మూడు కప్పులు, నెయ్యి-రెండు టేబుల్‌స్పూన్లు, బాదం పలుకులు - అరకప్పు, జీడి పప్పు-అరకప్పు, పనీర్-అరకప్పు, ఎండుద్రాక్ష- పావుకప్పు, బెల్లం-పావు కప్పు వాము-ఒక టీస్పూన్, యాల కుల పొడి - ఒక టీస్పూన్, దాల్చిన చెక్కపొడి - ఒక టీస్పూన్, ఉప్పు-తగినంత.

**తయారీ విధానం :** బాదం, జీడిపప్పు పలుకులను పొడి చేసుకోవాలి.

పనీర్‌ను చిన్నచిన్న ముక్కలుగా చేసుకోవాలి. ఒక బౌల్‌లోకి వాటిని తీసుకుని అందులో ఎండుద్రాక్ష, బెల్లం వాము, యాలకుల పొడి, దాల్చిన చెక్కపొడి వేసి కలుపుకోవాలి. మరొక బౌల్‌లో రెండు కప్పుల గోధుమపిండి తీసుకుని కొద్దిగా ఉప్పువేసి, కొద్దిగా నీళ్లుపోసి మెత్తటి మిశ్రమంల కలుపుకోవాలి. ఇప్పుడుపరోటాలు చేసుకోవడానికి మిశ్రమాన్ని చిన్న చిన్న భాగాలుగా చేసుకోవాలి. ఒక్కో భాగాన్ని పొడి పిండిలో అద్దుతూ పరోటా చేసుకోవాలి. దాని మధ్యలో ఒక చెంచా డ్రై ఫ్రూట్ పనీర్ మిశ్రమాన్ని పెట్టాలి. తరువాత పరోటా చివరలు దగ్గరకు ఒత్తాలి. చపాతీ కర్రతో మళ్లీ పరోటా తయారు చేసుకోవాలి. వీటిని పాన్‌పై నెయ్యి వేసుకుంటూ రెండు వైపులా కాల్చుకోవాలి. వేడి వేడిగా తింటే ఇవి చాలా రుచిగా ఉంటాయి. ❑

# ఉత్తమ మహిళా వ్యాపారవేత్తగా ప్రశంసలు ..



**పరాయి దేశంలో నిరూపించుకోవడం అంత సులభం కాదు.. అలాగని అసాధ్యమూ కాదని నమ్మిన యర్రంశెట్టి పద్మజా నాయుడు టెక్స్‌టైల్ నిపుణురాలిగా ఎదిగారు. మూడు సంస్థలను స్థాపించారు. సింగపూర్‌లని టాప్-50 మహిళా వ్యాపారవేత్తల్లో ఒకరిగా ప్రెసిడెంట్ ప్రశంసలు అందుకున్నారు. ఈ విజయానికి తన తల్లి ఇచ్చిన స్ఫూర్తే కారణం అంటారామె..**

మా అమ్మ సౌభాగ్య ప్రొఫెసర్, నాన్న డాక్టర్. మేం ముగ్గురం. అమ్మానాన్నలది అనంతపురం అయినా వాళ్లిద్దరి ఉద్యోగాలరీత్యా కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, తిరుపతి రాజమండ్రి, కర్నూలు ఇలా చాలా ప్రాంతాలు తిరిగాం. చివరికి అమ్మ కర్నూలు సిల్వర్ జూబ్లీ కాలేజీలో జువాలజీ హెడ్‌గా పనిచేసి అక్కడే స్థిరపడ్డారు. నేను పద్మావతి డిగ్రీ కాలేజీలో చదువుకున్నా ఆ రోజుల్లోనే అమ్మ పిహెచ్‌డి చేసింది. నేనూ బాగా చదువుకోవాలన్న పట్టుదలతో గుజరాత్‌లోనిఎమ్ఎస్ యూనివర్సిటీలో క్లోతింగ్, అండ్ టెక్స్‌టైల్స్‌లో మాస్టర్స్ చేశా. అక్కడే మంచి ఉద్యోగం వచ్చింది. అదే సమయంలో ఉమ్మడి ఎపిలో జ్యూట్ సర్వీస్ సెంటర్ పెడుతున్నారని తెలిసి దరఖాస్తు చేసుకున్నా. ఎగుమతుల విభాగంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ఉద్యోగం జనపనారని ఆధునిక అవసరాలకుతగినట్టుగా మార్చి ఉత్పత్తులు అందించడం, వాటి నాణ్యత, ఎగుమతులు నా పని. అక్కడ చేరిన ఏడాదికి నా వివాహమైంది. మావారు తోలేటి శంకర్ ఇంజినీర్. నా ఉద్యోగానికి రాజీనామా చేసి ఆయనతో సింగపూర్ వెళ్లిపోయా. అక్కడ అన్నిదేశాల వాళ్లూ ఉంటారు. మొదట్లో అన్ని భాషలు, సంస్కృతుల మధ్య గెలువగలనా అని భయపడ్డా. నా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడానికి రిటైల్ మేనేజ్‌మెంట్‌లో పిజి డిప్లొమా చేశాను కొన్ని రోజులకే ఓ బ్రిటన్ సంస్థలో డిజైనర్‌గా ఉద్యోగం వచ్చింది. అక్కడ ఏదో తెలియని విషయం అడిగితే విదేశీయురాలొకామె 'మాస్టర్స్ చేశానన్నావ్ ఆ మాత్రం తెలియదా' అంది. అప్పట్నుంచీ ప్రతి పనీ నేనే స్వయంగా నేర్చు కోవడం మొదలుపెట్టాను. ఆ పట్టుదల వల్లనేమో ఓ నగల దుకాణం మార్కెటింగ్ వ్యవహారాలు చూసే అవకాశం వచ్చింది. అలా డిజైనర్ నగల సంస్థ 'ఇష్టారా'లో చేరా. కొద్దికాలానికే మేనేజ్‌మెంట్ హోదాకి చేరుకున్నా. ఇండియా నుంచొచ్చే సినీ, సంగీత ప్రముఖుల కార్యక్రమాలు నిర్వహించడం వంటివీ చూసుకునేదాన్ని.

**చేనేతకు అందంగా..** జ్యూట్‌బోర్డ్‌లో నాతో కలిసి పనిచేసిన ఐఎఎస్ అధికారి ఒకరు 'చేనేత కార్మికుల కోసం సింగపూర్‌లో ఏమైనా చేయగలరా? అని అడిగారు. మనదేశంలో రాష్ట్రానికో ప్రత్యేకమైన నేత కళ ఉంటుంది. కదా వాటిని సింగపూర్‌లో పరిచయం చేయాలనుకున్నా. స్నేహితురాలు జెసికాతో కలిసి 'అక్ష వీవ్స్' ప్రారంభించా. దేశం మొత్తం తిరిగి వివిధ రాష్ట్రాల నేత కార్మికులతో మాట్లాడి ఆ చీరలను సింగపూర్ ప్రదర్శనకు ఉంచేవాళ్లం. ఆ క్రమంలోనే కొవిడ్ వచ్చింది. ఆ సమయంలో చాలా మంది చేతి పనివాళ్లు, కుటీర పరిశ్రమల వాళ్లు పనిలేక ఇబ్బంది పడ్డారు. గ్రాఫికర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జ్యోతితో కలిసి చిరువ్యాపారుల కోసం ఓ సంస్థను మొదలుపెట్టా. పేరు శిల్ప్, యూపి, ఉత్తరాఖండ్, హిమాచల్‌కు చెందిన మహిళలు స్థానికంగా లభించే తేనె, మైనం వంటి ఉత్పత్తులు ఇక్కడ ఉచితంగా అమ్ముకోవచ్చు. తగిన సదుపాయాలు కల్పిస్తాం. ప్రస్తుతం శిల్ప్ స్టాళ్లని జిమ్‌కార్బెట్, రాణీకేతీ, ముక్తేశ్వర్, అల్మోరా, ముస్సోరీల్లో ఉంచాం. 'టోయర్స్' పూర్తిగా నా ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థ. వ్యాపార ప్రకటనలని స్థానిక భాషల్లో అందించడం 'టోయర్స్' పని. ప్రస్తుతం సింగపూర్ లోని పదిహేను ఛానల్స్‌తో టైఅప్ అయ్యి వారికి ప్రకటనలు చేస్తున్నాం. రియాద్, బెంగళూరు సంస్థలతోనూ ఒప్పందాలు జరిగాయి. గత ఏడాది సింగపూర్ ప్రభుత్వం నుంచి ఉత్తమ మహిళా వ్యాపారవేత్తగా ప్రశంసలు అందుకున్నా.

**శారీ కనెక్షన్ సాయంతో...** లిటిల్ ఇండియా బిజినెస్ ఓనర్స్ అసోసియేషన్‌లో మహిళా విభాగంలో చురుగ్గాఉంటూ.. ఇక్కడ జరిగే దీపావళి వేడుకల లైటింగ్ బాధ్యతను చాలాసార్లు తీసుకున్నాను. ప్రభుత్వ అధ్వర్యంలోని బ్రెస్ట్ కేర్ ఫౌండేషన్‌కోసం.. శారీకనెక్షన్ పేరుతో ఒక గ్రూప్‌ని మొదలుపెట్టా. 3 వేలమంది సభ్యులం. మేమంతా కలిసి..చీరల్లో వాకథాన్ నిర్వహించి ఫండ్ రైజ్ చేసి ఆ మొత్తాన్ని ఈ ఫౌండేషన్‌కోసం ఇస్తున్నాం. నేను చిత్రకారణిని కూడా. చిత్రాల ద్వారా వచ్చిన ఆదాయాన్నీ ఈ సంస్థకే ఇస్తున్నా.

**పదేళ్లు పోరాడి....** అమ్మ సౌభాగ్య.. ఓ స్ఫూర్తిదాత. కర్నూలులో కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జాకాకుండా పదేళ్లపాటు పోరాడారు. 83 ఏళ్ల వయసులో ఆర్థరైటిస్‌తో బాధపడుతూ కూడా స్థానిక మహిళలని కూడగట్టి సంఘాన్ని స్థాపించి.. ఈ స్థలాన్ని అందమైన పార్క్‌గా మార్చారు. తన శిష్యుల్లో ఐఎఎస్‌లూ, ఐపిఎస్‌లూ ఎంతోమంది ఉన్నారు. వాళ్లందరినీ ఒక మొక్కనాటి గురుదక్షిణగా ఇమ్మంటారు. తన జీతంలో అధిక భాగాన్ని ఈ పార్క్ కోసమే కేటాయించారామె. ప్రభుత్వం నుంచి హరితమిత్ర అవార్డునీ అందుకున్నారు. ❑

# వారిని ఆడుకోనివ్వండి..



ఈ రోజుల్లో ఎక్కువమంది పిల్లలకు ఆటవిడుపు టివినే అవుతోంది. అపార్ట్‌మెంట్లు సంస్కృతి, స్కూళ్ల పనితీరు, మారిన జీవనశైలి వంటివన్నీ ఇందుకు కారణాలే. ఒంటరిగా గడిపే అలవాటు గ్యాడ్జెట్లతోనే కాలక్షేపం చేసే విధానం మనిషి, ఎదుగుదలపైనా, వ్యక్తిత్వ వ్యవహారాలపైనా తీవ్ర ప్రభావం చూపిస్తాయి. అందుకే రోజూ కుదరకపోయినా వారాంతాల్లోనైనా సరే. పిల్లలు తోటివారితో కలిసే ఏర్పాటు చేయండి. ఇలా ఇతర చిన్నారులతో కలిసి ఎగరడం, దూకడం, పరుగెత్తడం వంటివన్నీ వారికి సహజంగానే మోటార్ స్కిల్స్‌ని నేర్పిస్తాయి. మిగతా చిన్నారులతో సమన్వయాన్ని అలవాటుచేస్తాయి.

**విటమిన్ 'డి' :** నేటి పిల్లల్లో ఈ విటమిన్ లోపం ఎక్కువగానే కనిపిస్తోంది. సెలవు రోజుల్లో కనీసం అర్థగంటైనా సరే వాళ్లని ఆరుబయట ఎండకి ఆడుకోనివ్వడమే దీనికి పరిష్కారమంటున్నారు దీనివల్ల ఎముకలు, చర్మ ఆరోగ్యానికి ఢోకా ఉండదని చెబుతున్నారు.


**రోగ నిరోధక శక్తికి ...** మీ పిల్లలకి తరచూప జలుబు, జ్వరాలు వస్తున్నాయా? దానికీ ఆటలే విరుగుడు. మట్టిలో ఆడుకోవడం వల్ల అందులోని హాని చేయని సూక్ష్మక్రిములు వారిలో రోగ నిరోధకశక్తిని పెంచుతాయట. పైగా ఆరుబయట ఆటలవల్ల ఆకలీ పెరుగుతుంది. అప్పుడు సరైన సమయానికి తిండి, నిద్రా చేరువవుతాయి. అంతేకాదు ఈ క్రీడలన్నీ వారి చిట్టి బుర్రల్లో కొత్త ఆలోచనలు పుట్టించేందుకు సాయపడతాయి కూడా. కాకపోతే ఆటనుంచి వచ్చాక స్నానం చేయడం అలవాటు చేయాలి. ❑

**సామాజిక చొరవ:** బదులు ఉన్నాయి. 'ఇక ఆటలన్నీ బంద్' అనేయకండి. రోజూ కొంత సమయమైనా వారిని ఆడుకోనివ్వండి. అప్పుడే, వారిలో సృజనాత్మకత, సామాజిక చొరవ, మోటార్‌స్కిల్స్ వంటివి అలవడతా యంటారు మానసిక నిపుణులు.

# చినుకుల్లో మెరిసే గొడుగులు







గొడుగులంటే ఎప్పుడూ నలుపు.. అమ్మాయిలంటే మరికొన్ని రంగులు.. అంతేనా? అసలే ఎప్పు పిక్చర్ పర్‌ఫెక్ట్‌గా ఉండానలుకుంటారు. ఈ తరం అమ్మాయిలు. అలాంటివారిని సాదా గొడుగులేం మెప్పిస్తాయి చెప్పండి. అందుకోసమే వచ్చాయివి. పైకి సాదా వాటిలానే ఉంటాయి. తెరిస్తే పూలు, నక్షత్రాలు, పెయింటింగ్‌లతో కనువిందు చేస్తాయిలా. డబుల్ లేయర్‌తో తయారైన ఇవి ఎండ, వాన రెండి నుంచీ రక్షణ కల్పిస్తాయట. కావానలిపిస్తే మీరూ























# ధృతరాష్ట్ర కౌగిలి

**ప్రశాంతత అనేది** కొరుకంటే వచ్చేదీ కాదు. సాధన ద్వారా పొందాలి. ముందు అహంకారం పోవాలి. అప్పుడే ప్రశాంతత అలవడుతుంది. వ్యక్తికి ఎన్ని సమస్యలున్న ప్రశాంతంగా జీవించడం నేర్చుకోవాలి. మాటలు బాగా తగ్గించుకోవాలి. అనవసరమైన వాటి జోలికి వెళ్లక పోవడమే ఉత్తమం. ఏ సమస్య వచ్చినా తొనకకూడదు ధైర్యంతో అడుగువేయాలి. విగ్రహా శక్తి లేకనే రావణుడు అబాసుపాలయినాడు. ప్రశాంతతతో ఉన్నాడు కనుకనే ధర్మరాజుకు విజయం దక్కింది యుద్ధంలో అందరిని పోగొట్టుకున్నా ధృతరాష్ట్రుడు ప్రశాంతత అలవర్చుకోలేదు. పైగా పగతో రగిలిపోయాడు పాండవులు సజీవులుగా ఉండటంతో వాళ్లల్లో ఒకరినైనా అంతం చేయాలనే చెడు ఆలోచన కలిగింది. మహాభారత యుద్ధంలో భీముడే చాలా వరకు కౌరవ సమూహాన్ని సంహారించాడు. యుద్ధం అంతా అతని చుట్టే తిరిగింది. అది తెలిసే ధృతరాష్ట్రుడు భీముడి నే లక్ష్యం చేసుకున్నాడు. విజయం సిద్ధించిన తర్వాత పిన తండ్రి ఆశీస్తులు తీసుకోవడానికి పాండవులు తమ సమక్షానికి వస్తున్నారని తెలిసి ధృతరాష్ట్రుడు భీముడినే లక్ష్యం చేసుకున్నాడు విజయం సిద్ధించిన తర్వాత పిన తండ్రి ఆశీస్తులు తీసుకోవడానికి పాండవులు తమ సమక్షానికి వస్తున్నారని తెలిసి ధృతరాష్ట్రుడు భీముడిని ఆలింగనం చేసుకుని చంపాలని లోలోపల రగిలిపోతున్నాడు. పాండవులు వచ్చినారాని తెలియగానే 'నాయనా భీమా యుద్ధంలో నీదే పై చేయి అంట కదా, రా నాయనా నిన్ను మనస్ఫూర్తిగా అలింగనం చేసుకోవాలని ఉంది అనగానే, భీముడు విజయ గర్వంతో ముందుకు పోతుండగా, వెంటనే శ్రీ కృష్ణుడు ప్రత్యక్షమై సైగలతో భీముని వారించి కాంస్య భీముని విగ్రహం ధృతరాష్ట్రుని ముందు ఉంచాడు. ఎందుకంటే ధృత రాష్టునికి వేయి ఏనుగుల బలం ఉంది. తన కౌగిలిలో ఎవరైనా చిక్కుకుంటే అంతం అయిపోవాల్సిందే అందుకే ధృతరాష్ట్ర కౌగిలి అనే పేరు వచ్చింది. తన ముందు భీముడు ఉన్నాడు అని తెలియగానే ధృతరాష్టుడు భీమునిని (కాంస్య) విగ్రహాన్ని భీమా భీమా అంటూ గట్టిగా కౌగిలిలో బంధించాడు ఆశర్యపోయాడు. తను కౌగిలించుకున్నది విగ్రం అని తెలిసి బోరున విలపించాడు. అది చూసి శ్రీకృష్ణుడు 'మామా అందరిని పోగొట్టుకున్నా నీకు ప్రశాంతత లేదు పగతోనే ఉన్నావు. ముందు ప్రశాంతత అలవర్చుకో, తీర్థ యాత్రల ద్వారా హృదయ శుద్ధి చేసుకో ప్రశాంతత వస్తుంది. అని హతబోధ చేశాడు. కనుక ఆశతో, పగతో ఉండకు సాధ్యమైనంత వరకు మనం ప్రశాంతతంగా జీవించాలి.

**- కనుమ ఎల్లారెడ్డి**



ఆధ్యాత్మికం

# శుభ్రతకో పద్ధతి. .



వాటికీ పిల్లలకు వేసవి సెలవులు ముగి శాయి. తిరిగి అందరూ ఇళ్లకు చేరారు. తెచ్చిన దుస్తులు, వస్తువులన్నీ జాగ్రత్తగా ఆలమరలో సర్దేసుంటారు. మరి లగేజీ బ్యాగులు? మూసేసి పైన పడేశారా! అవి త్వరగా పాడవడమే కాదు వాటి మీద దుమ్ముతో మనకి ప్రమాదం కాబట్టి. సన్నటి బ్రష్‌తో పైన ఉన్న దుమ్మంతా దులిపేయాలి. ప్లాస్టిక్ లేదా మెటల్‌వి అయితే తడి స్పాంజితో తుడిచేయాలి. లోపలా శుభ్రత తప్పనిసరి. పిన్నీసులు, చిల్లర డబ్బులు సహా అన్నింటినీ తీసేసి, జిపిఉ్పలన్నీ తెరచి, గాలికి పూర్తిలా ఆరనివ్వండి. ఆ తర్వాతే లోపల పెట్టండి.

◆. దాచేప్పుడు వాటికి పాత వస్త్రమో, కవర్లో చుడితే ఇంకా మంచిది. ఎక్కువ కాలం వాడకుండా ఉండే ఒక్కోసారి వాసన వస్తుంటాయి. వాటిలో తర్వాత దుస్తులు పెట్టినా వాటికీ దుర్వాసన పట్టేస్తుంది. అలా కాకూడదంటే సిలికా ప్యాకెట్లో ఖాళీ సబ్బు కవర్లో.. నాఫ్తలీన్ గోళీలో ఉండడం మేలు.

◆. ఖాళీవే కదాని లోపల కుక్కేయొద్దు. లోపల వాడని, శుభ్రంగా ఉన్న వస్తువులతో నింపేయండి. ఒకదానిపై మరొకటి పెట్టినప్పుడు లోపలికి నొక్కుకొని పోవడం, చినగడం లాంటి సమస్యలుండవు. దీర్ఘకాలం మన్నుతాయి కూడా.

◆ భద్రపరిచే స్థలం తేమ లేకుండా ఉండాలి. అటక, దుమ్ము ఉండే ప్రదేశాల్లో కాకుండా అల మరలోనో, గదిలో అడ్డురాని ప్రదేశాల్లోనో ఉంచడం మేలు బ్యాగులను మడిచి పెట్టి సూట్‌కేసుల్లో దాయొచ్చు. జిప్‌లు పెట్టి ఉంచడం మాత్రం మర్చిపోవద్దు. ❑

## చెలి చిట్కా

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి. ❑



**ఉద్యోగం చేసే మహిళాలు లేచినప్పటి నుంచి ఎంత పరుగులు పెట్టినా పని ఆలస్యమవుతుంది. విధుల్లోనూ క్షణం కూడా వృథా చేయకపోయినా**

# సమయం మీ చేతిలోనే..



**సమయానికి బాధ్యతలను పూర్తి చేయలేదు. దీనికి పరిష్కారం సరైన స్వీయ నిర్వహణే అంటున్నారు నిపుణులు.**

సమయపాలన కొరవడితే ఇంటిపనులు, వ్యక్తిగతమైనవి కూడా వెనకబడతాయి. ముందుగా పని ఆధారంగా దానికెంత సమయం పడుతుందో అంచాన వేయగలగాలి. ఆఫీస్‌కు తొమ్మిది గంటలకు బయలుదేరాలంటే ఎన్ని గంటలకు మీరు నిద్రలేవాలి అనేది ప్రణాళిక మేసుకోవాలి. దానికి తగినట్లుగా అడుగులేయాలి. నాలుగైదు పనులను ఒకేసారి కాకుండా చిన్నచిన్న లక్ష్యాలుగా చేసుకొని విడివిడిగా పూర్తిచేయడానికి ప్రయత్నించాలి. లేదంటే అంతా అవకతవకలుగా మారుతుంది. స్వీయ నిర్వహణను పాటిస్తూ, సమయాన్ని వృథా చేయకుండా ఉంటే చాలు. అనుకున్నట్లుగా బాధ్యతలన్నీ పూర్తిచేయొచ్చు.

**సమస్య ...** ఎంత వేగంగా పనిచేస్తున్నా.. ప్రయోజనం లేదనిపించినప్పుడు సమస్య ఎక్కడ ఉందో గుర్తించాలి. ఎక్కడ మీ వేగం తగ్గుతుందో లేదా ఏ పని సమయాన్ని వృథా చేస్తుందో తెలుసుకోవాలి. ఆ పనిని అవసరం లేకపోతే సాయంత్రానికి బదిలీ చేసుకోవాలి. ప్రతి నిమిషమూ విలువైనదే అని తెలుసుకుంటే దాన్ని ఎలా వినియెగించాలో అర్థమవుతుంది. మొత్తం బాధ్యతలన్నీ మీరే పూర్తిచేయకుండా ఇంట్లో మరొకరికి కూడా కొన్నింటిని పంచితే ఆ సమయం మీకు మరొక పనికి ఉపయోగపడి పని సులువు అవుతుంది.

**ఉద్యోగ బాధ్యతల్లో...** ఇంట్లో మిగిలిన పనిని తర్వాత చేయొచ్చు. మరొకరికి అందించొచ్చు. ఆఫీస్‌లో ఇలా బదిలీ చేయడం వీలుకాదు. ఇటువంటి చోట్ల స్వీయ నిర్వాణ పాటించాలి. ఇందుకోసం మీ నైపుణ్యాలను పెంచుకోవాలి. అలాగే చేసే పనిలో నాణ్యత లోపించకూడదంటే ఒత్తిడి, ఆందోళనవంటివి దరికి చేరనివ్వకూడదు. వీటి కారణంగా పనిలో వేగం తగ్గడమే కాదు, నాణ్యత లోపిస్తుంది. సమయాన్ని ప్రణాళికాబద్ధంగా వినియోగించడంపై సాధన చేయాలి. అయితే దీనికి ఆరోగ్యం కూడా సహకరించాలి. నిండైన ఆరోగ్యం తోడైతేనే బాధ్యతన్నింటినీ సక్రమంగా పూర్తి చేయొచ్చు. అదీ.. అనుకున్న సమయలోపే. ❑

తయ్యబ్ తాహిర్ సెంచరీతో

# పాక్ జట్టుకు ధీమా

**కొలంబో:** ఎమర్జింగ్ ఆసియాకప్ ఫైనల్‌లో పాకిస్థాన్ ఏజట్టు ఎనిమిది వికెట్లనష్టానికి 352 పరుగులుచేసింది. ఓపెనర్ల శతక భాగస్వామ్యానికి తయ్యబ్ తాహిర్ మెరుపుసెంచరీ తోడు కావడంతో భారత్‌కు 353 పరుగుల భారీ లక్ష్యం విధించింది. టాస్ గెలిచిన టీమిండియా ఫీల్డింగ్ ఎంచుకోగా ఓపెనర్లు సైమ్ ఆయూబ్ 59, సాహిబ్జాదా ఫర్హాన్ 65



పరుగులతో పాక్‌కు బోణీచేసారు. ఇద్దరూ తొలివికెట్‌కు 121పరుగులుజోడించారు. సైమ్‌ను ఔట్‌చేయడంతో మానవ్‌సుధాకర్ ఎట్టకేలకు జోడీని విడదీశాడు. పాక్ ఒకప్పుడు 183/2తో పటిష్టంగా ఉంద.ఇ కానీ రియాన్‌పరాగ్ వరుసగా ఓమైర్ యూసుఫ్, ఖాసి అక్రమ్‌ను పెవిలియన్‌కు పంపించాడు. ఆ తర్వాత ఓవర్‌లోనే కెప్టెన్ మహ్మద్ హారిస్‌ను నిశాంత్ సంధూఔట్ చేసాడు. దీనితో పాక్ 187/5తో కష్టాల్లో పడింది. మరో వికెట్‌పడితే భారత్ మ్యాచ్‌పై పట్టు బిగించేదే. కానీ 30 ఏళ్ల తయ్యబ్ తాహిర్ భారత బౌలర్లపై ఎదురుదాడిచేసాడు. 66 బంతుల్లోనే సెంచరీపూర్తిచేసాడు. 12 ఫోర్లు, నాలుగు సిక్స్‌లు బాదిన తయ్యబ్ 108 పరుగులుచేసాడు. ఆరో వికెట్‌కు ముబసిర్‌ఖాన్ 35తో కలిసి ఆరోవికెట్‌కు 126 పరుగులు జోడించాడు. హంగర్గేకర్ బౌలింగ్‌లో తయ్యబ్ ఔట్ అయ్యే సమయానికి 44.5 ఓవర్లలో 313 పరుగులుచేసి ఆతర్వాత స్వల్ప వ్యవధిలోనే రెండు వికెట్లునష్టపోయింది. చివరిలో మహ్మద్ వసీం జూనియర్ పది బంతుల్లో 17 పరుగులుచేయడంతో 50 ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 352పరుగులు చేసింది. పాకిస్థాన్‌లోని పంజాబ్‌ప్రావిన్స్‌లో ఉన్న గుజరాత్ పట్టణవాసి అయిన తాహిర్ ఈ ఏడాది మార్చిలోనే టి20ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రంచేసాడు.



# విండీస్‌తో మిస్‌వరల్డ్ ఫోటోలు

## రెండోటెస్ట్ మూడోరోజు విండీస్ 225 పరుగులు


**ట్రినిడాడ్:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మూడోరోజు ఆట ప్రారంభానికి ముందు మిస్‌వరల్డ్ ఆఫ్‌ట్రినిడాడ్ అండ్ టొబాగో ఆచె అబ్రహాంమ్స్ టీమిండియా యంగ్‌స్టార్‌ప్లేయర్స్ శుభ్‌మన్‌గిల్; ఇషాన్‌కిషన్, యశస్వి జైస్వాల్‌లను కలిసింది.
ఈసందర్భంగా ఆమె వారితో మాటామంతి జరిపి అనంతరం ఫోటోలు దిగేందుకు ఆసక్తిచూపించింది. అంతటితో ఆగని మిస్‌వరల్డ్ టీమిండియా యంగ్‌గన్స్‌తో దిగిన ఫోటోలను తన సోషల్‌మీడియా అకౌంట్స్‌కు స్టేటస్‌గా పెట్టుకుంది. ఈఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. టీమిండియా యువస్టార్ల క్రేజ్ అలా ఉంటుందంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కాగా మిస్‌వరల్డ్‌ట్రినిడాడ్ అండ్ టోబాగో అచె అబ్రహామ్స్ వెస్టిండియన్ లెజెండరీ బ్యాటర్‌బ్రియాన్ లారా ఆహ్వానం మేరకు భారత్ విండీస్ మ్యాచ్‌చేసేందుకు క్వీన్‌పార్క్ ఓవల్ మైదానానికి వచ్చింది.

**మూడోరోజు విండీస్ 255 పరుగులు**

రెండోటెస్ట్‌లో మూడోరోజు ఆటముగిసే సమయానికి విండీస్‌జట్టు తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్ల నష్టానికి 255 పరుగులుచేసింది. దీనితో 183 పరుగులు భారత్ పైచేయిగా ఉంది. మ్యాచ్‌లో కెప్టెన్‌క్రెయిగ్ బ్రాత్‌వైట్ 75,తేజ్‌నరైన్‌చంద్రపాల్ 33, కిర్క్ మెకెంజీ 32, జెర్మైన్ బ్లాక్‌వుడ్ 20, జాషువా డిసిల్వా పది పరుగులతో ఔట్ కాగా ఆలిక్ అథనేజ్ 37, జేసన్ హోల్డర్ 11 క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో జడేజా రెండు,ముఖేస్‌ఖుమార్, పిరాజ్, అశ్విన్ తలో వికెట్ తీసారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 438 పరుగులకు ఔట్ అయింద.ఇ 500వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న కోహ్లీ 121 సెంచరీతో కదం తొక్కగా యశస్వి 57, రోహిత్ 80, జడేజా 61, అశ్విన్ 56 అర్ధసెంచరీలతో రాణించారు. విండీస్ బౌలర్లలో కీమర్‌రోచ్, వార్రికన్ చెరో మూడు వికెట్లు, హోల్డర్ రెండు, గాబ్రియేల్ ఒక వికెట్‌తీసారు.

# అంకుల్స్ క్లబ్‌లోచేరిన మార్క్‌క్రమ్

## చిరకాల ప్రేయసి నికోల్‌తో పెళ్లి



**సెంచూరియన్:** దక్షిణాఫ్రికా స్టార్‌ప్లేయర్ సన్‌రైజర్స్ కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ ఓ ఇంటివాడయ్యాడు. తన చిరకాల స్నేహితురాలు నికోల్ మార్క్రమ్‌ను వివాహంచేసుకున్నాడు. వీరి వివాహం సెంచూరియన్‌లోఘనంగా జరిగింది. ఈ వేడుకకు స్నేహితులు బంధువులు భారీ సంఖ్యలో వచ్చారు. పెళ్లి ఫోటోలను నికోల్ ఇన్‌స్టాలో పోస్టుచేసింది. గత పదేళ్లుగా సహజీవనంచేస్తున్న ఈ ఇద్దరూ గత ఏడాదే నిశ్చితార్థంచేసుకున్నారు. తాజాగా ఆటకు బ్రేకన ఇచ్చిన మార్క్‌రమ్ వివాహంచేసుకుని అంకుల్స్ క్లబ్‌లోచేరాడు. ఇక ఆతని సతీమణి నికోల్ చాలా అందంగా ఉందని, మామతోపాటు అత్తకూడా సూపర్ అంటూనెటిజన్లు జోకులు పేలుస్తున్నారు. ఆన్‌లైన్‌లో నికోల్ ఒక ఆభరణాలస్టోర్ నడుపుతోంది. టి20 లీగ్‌లోసన్‌రైజర్స్ కేప్‌టౌన్ జట్టుకు మార్‌క్రమ్ కెప్టెన్‌గా ఉన్నాడు.

# స్మృతి బర్త్‌డేలో మెరిసిన బాయ్‌ఫ్రెండ్



**న్యూఢిల్లీ:** భారత మహిళాక్రికెటర్ స్మృతి మంధాన కు సోషల్‌మీడియాలో మెగా ఫాలోయింగ్ ఉంది. మంచి ఆటతోపాటు కుర్రకారును కట్టిపడేసే అందం ఆమెసొంతం. ఆమె ఆటకు అందానికి ఫ్యాన్స్ ఫిదా అయిపోతారు. ఈనెల 18వ తేదీ స్మృతి తన 27వ బర్త్‌డే జరుపుకుంది. బంగ్లాదేశ్‌పర్యటనలో ఉండటంతో అక్కడే ఆమె పుట్టినరోజు వేడుకలు జరిగాయి. అయితే ఆమె బర్త్‌డే సందర్భంగా బాయ్‌ఫ్రెండ్ అని ప్రచారం జరుగుతున్న 28 ఏళ్ల పలాష్ ముచ్చల్‌కూడా ఢాకాలో ఉన్నాడు. ఇండోర్‌కు చెందిన మ్యూజిక్ కంపోజర్ అయిన పలాష్ ప్రముఖ సింగర్ పాలక్‌ముచ్చల్‌కు చిన్నతమ్ముడు. పలాష్‌కు ఇన్‌స్టాలో 1.3 మిలియన్లకు పైగా ఫాలోవ ర్లు ఉన్నారు. ఢాకా వెళ్లి స్మ1తిని సర్‌ప్రైజ్‌చేసిన పలాష్ ఆమెతోకలిసిన ఫోటోలను ఇన్‌స్టాలో పోస్టుచేసి క్రికెటర్‌కు బర్త్‌డే విషెస్ చెప్పాడు. కొంతకాలంగా ఒకరికొకరు తెలుసట. పలాష్ బర్త్‌డే సందర్భంగా ఆతడితో దిగిన ఫోటోలను స్మృతి సోషల్‌మీడియాలోపోస్ట్‌చేసింద.ఇ పలాష్‌చేతిపై ఎస్ఎం18 అనే అక్షరాలు టాటూవేయించుకోడంతో ఇద్దరూ ప్రేమలోపడినట్లు గుసగుసలు వచ్చాయి. మంధాన పుట్టినరోజున పలాష్ తన ఇన్‌స్టాలో తనకు తెలిసిన స్ట్రాంగెస్ట్ గర్ల్ అంటూ స్మృతిని ఆకాశానికెత్తేసాడు.

# కొరియా ఓపెన్ టోర్నీలో సాత్విక్ చిరాగ్‌దే టైటిల్




**యోసు(కొరియా):** దక్షిణకొరియాలోని యోసు నగరంలో జరుగుతున్న కొరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ ఫైనల్‌లోసాత్విక్‌సాయిరాజ్ చిరాగ డ్‌శెట్టి జోడీ గెలిచారు. ఫైనల్‌లో ప్రపంచ నంబర్‌వన్ ఇండోనేసియా జోడీ ఆర్ఫిఇయాన్ అర్దినాంటోపై 17-21, 21-13, 21-14తో విజయం సాధించారు. తొలిసెట్‌లో ఓటమి పాలయినప్పటికీ రెండోసెట్‌నుంచి మంచి దూకుడు ప్రదర్శించారు. ప్రత్యర్థిని వరుస సెట్లలో మట్టికరిపించి టైటిల్ కైవసంచేసుకున్నారు. సుమారు 60 నిమిషాలపాటు సాగిన ఫైనల్‌పోరులో రెండుజోడీలు హోరాహోరీగా తలపడ్డాయి. తొలి గేమ్‌లో ఇండోనేషియా షట్లర్లు ఆధిపత్యం చెలాయించడంతో భారత జోడీ కాస్త వెనకబడింది.
దాంతో తొలిగేమ్‌ను ఇండోనేసియా జంట సొంతంచేసుకుంది.ఆ స్థితిలో సాత్విక్‌సాయిరాజ్ జంట టైటిల్‌నెగ్గాలంటే తర్వాత రెండుగేమ్స్ సొంతంచేసుకోవాలి. ఈ స్థితిలోనే భారత ప్లేయర్లు అద్భుతంచేసారు. బలమైన స్మాష్ షాట్లతో ఇండోనేసియా జంటను బెంబేలెత్తించారు. ఈక్రమంలో 15-10తో లీడ్‌ను డబుల్‌చేసుకున్న భారత్ ద్వయం వరుసగా ఆరుపాయింట్లుసాధించి 21-11తేడాతోగేమ్ సొంతంచేసుకుంది. తుదిగేమ్‌ను కూడా సాత్విక్ చిరాగ్‌లు అద్భుతంగా ఆరంభించారు. ఈ ఏడాది ఇండోనేసియా 1000 సూపర్‌సిరీస్ టోర్నీతోపాటు స్విస్ ఓపెన్ 500టైటిల్‌ను కూడా సాత్విక్‌ద్వయం ఖాతాలో వేసుకున్నారు.

# హర్మన్‌ప్రీత్‌కు ఐసిసి ఝలక్



**మీర్పూర్:** టీమిండియా మహిళల జట్టుకెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌పై ఐసిసి కఠిన చర్యలు తీసుకుంది. మ్యాచ్‌ఫీజులో 75శాతం కోత విధించడంతోపాటు మూడు డీమెరిట్‌పాయింట్లను భారత కెప్టెన్ ఖాతాకు క్రెడిట్‌చేసింది. హర్మన్‌ప్రీత్ ఖాతాలో మూడు పాయింట్లుచేరడంద్వారా ఆమెపై సస్పెన్షన్ కత్తి వేలాడుతోంది. రాబోయే 24 నెలల్లో మరో డీమెరిట్ పాయింట్ హర్మన్ ఖాతాలోచేరితో ఒక టెస్టుమ్యాచ్ లేదా రెండు పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడకుండా ఆమెపై నిషేధం వేటుపడే ఛాన్స్ ఉంది. మూడో వన్డేలో హర్మన్ ఔట్ అయినట్లు అంపైర్‌ప్రకటించాడు. దీనితో కోపం పట్టలేకపోయిన ఆమె వికెట్లను బ్యాట్‌తో కూల్చేసింది. మ్యాచ్ అనంతరం అంపైరింగ్ తీరుపై బాహాటంగానే విమర్శలుచేసింది. వచ్చేసారి బంగ్లా పర్యటనకు వచ్చేటపుడు ఇలాంటి అంపైరింగ్ డీల్ చేసేందుకు సిద్ధం అవుతామని ప్రకటిం చింది. అంపైర్లనిర్ణయాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తూ ఈగేమ్‌నుంచి తామెంతో నేర్చుకున్నామని చెప్పింది. మ్యాచ్‌ముగిసాక కూడా బంగ్లా కెప్టెన్ నిగర్ సుల్తానాతోకూడా హర్మన్ తప్పుగా వ్యవహరించింది. ఫోటోలు దిగడానికి అం పైర్లను పిలవాలంటూ బంగ్లా కెప్టెన్‌కు హర్మన్ చెపిపంది. దీంతో ట్రోఫీని షేర్‌చేసుకున్న ఇరుజట్లసభ్యులుకలిసి ఫోటో దిగాల్సి ఉండగా బంగ్లా ఆటగాళ్లు డ్రెస్సింగ్‌రూమ్‌లోకి వెళ్లిపోయారు.

# ఆర్థిక మాంద్యం దిశగా యుఎస్ పయనం



**వాషింగ్టన్, జులై 23:** ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా దిగజారిన ఆర్థిక పరిస్థితులు, అధిక ద్రవ్యోల్బ ణం, ఉద్యోగాల కోత వంటి సమస్యలె ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కరోనాతో చిన్నాభిన్న మైన జీవితాలు కుదుటపడక ముందే మరో బాంబు లాంటి వార్త అందరికీ కునుకులేకుండా చేస్తోంది. మళ్లీ మాంద్యం దిశగా యుఎస్ పయనిస్తోందనే చేదు నిజం బయటపడింది. యుఎస్ బిజినెస్ సైకిల్స్ ట్రాక్ చేయడానికి రూపొందించబడిన సూచిక జూన్‌లో వరుసగా 15వ నెలలో కూడా పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. బలహీనపడుతున్న వినియోగదారుల దృక్పథం, పెరిగిన నిరుద్యోగ క్లెయిమ్‌ల కారణంగా 2007-2009 వరకు తగ్గుదల మాంద్యాన్ని సూచిస్తోందని ఆర్థిక నిపుణులు వెల్లడించారు. భవిష్యత్తు ఆర్థిక కార్యకలాపాలను అంచనా వేసే కొలత జూన్‌లో 0.7శాతం క్షీణించి 106.1కి పడిపోయింది. జూన్ డేటా ప్రకారం రానున్న నెలల్లో ఆర్థిక కార్యకలాపాలు మందగించడం కొనసాగుతుందని సూచిస్తున్నాయని కాన్ఫరెన్స్ బోర్డ్‌లోని సీనియర్ మేనేజర్ జస్టినా జబిన్స్కా-లా మోనికా తెలి పారు. ప్రస్తుత మూడవ త్రైమాసికం నుంచి 2024 మొదటి త్రైమాసికం వరకు యుఎస్ ఆర్థిక వ్యవస్థ మాం ద్యంలో ఉండవచ్చని కాన్ఫరెన్స్ బోర్డు పునరాద్ఘాటించింది. ఇదే జరిగితే ఇప్పటికే అధ్వాన్నంగా తయారైన పరిస్థి తులు మరింతగా దిగజారుతాయని ఆందోళనలు వెల్లు వెత్తుతున్నాయి. విపరీతంగా పెరిగిన ధరలు, కఠినమైన ద్రవ్య విధానం, కష్టతర మైన క్రెడిట్, ప్రభు త్వ వ్యయం తగ్గుదల వంటివి ఆర్థిక వృద్ధిని మరింత తగ్గించడానికి సిద్ధంగా ఉన్నాయని జబిన్స్కా-లా మోనికా పేర్కొన్నారు.
అలాగే జూన్-డిసెంబర్ 2022 మధ్యకాలంలోని 3.8శాతంతో పోలిస్తే ఎల్ఇఐలో సంక్షోభం గత ఆరు నెలల్లో 4.2 శాతం పడి పోయిందని కాన్ఫరెన్స్ బోర్డు తెలి పింది. మొత్తానికి అమెరికా మాంద్యంలోకి జారుకుంటుందనే భయాలు ఆసియా అంతటా వ్యాపించాయి. పరిస్థితులు చక్కబడతాయని రోజులు గడుపుతున్న సామా న్యులకు మరో సుదీర్ఘ ప్రయాణం తప్పదని తెలుస్తోంది. అంటే వడ్డీరేట్లు కూడా ఇప్పట్లో తగ్గే అవకాశమే లేదని నిపు ణులు నొక్కి చెబు తున్నారు.

## చైనాకు చెందిన 'బై' సంస్థ పెట్టుబడులకు కేంద్రం నో..

**చైనా, జులై 23:** చైనాకు చెందిన ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ బివైడి,ఇండియాలో భారీ పెట్టుబడుల ప్రణాళికలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. బివైడి సంస్థ దేశీయంగా ఎల క్ట్రిక్ వాహనాలతో పాటు, బ్యాటరీల తయారీ కోసం హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజినీ రింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌తో కలిసి దాదా పు 8,212 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు ఉంచింది. బివైడి సంస్థ డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి)కి చేసిన ప్రతిపాదనలో, సంవత్స రానికి 15వేల వరకు ఎలక్ట్రిక్ కార్లను తయారు చేయడానికి ప్రణాళికలను కలిగి ఉంది. అయితే చైనాతో జరుగుతున్న సరిహద్దు ఉద్రిక్తతలు, భద్రతాపరమైన ఆందోళనల కారణం గా కేంద్ర ప్రభుత్వం బివైడిని ఇండియాలోకి అనుమతించడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికే చైనాకు చెందిన కంపెనీలకు కేంద్రం ఎఫ్‌డిఐ నిబంధనలను కఠినతరం చేసిం ది. చైనా కంపెనీలు భారత్‌లో కొత్త కంపెనీలను ఏర్పాటు చేయడం, లేదా దేశీయ కంపెనీల భాగస్వామ్యంతో పెట్టుబడులు పెట్టడం లాంటివి చేసినప్పటికీ, వాటి నియంత్రణ మాత్రం చైనా నుంచి ఉంటుందని, దేశీయంగా భద్రతాపరమైన ఆందోళనల కారణంగా కేంద్రం చైనా కంపెనీల పట్ల కఠినంగా ఉంది. 'బై' ఇప్పటికే భారతదేశంలో ఉనికిని కలిగి ఉంది.

## ఎల్ఐసి నుంచి ధన్ వృద్ధి పాలసీ..




**ముంబై, జులై 23:** ఎల్ఐసి ధన్ వృద్ధి పథకం ఒకే ప్రీమియంతో ఇన్వెస్టర్లకు అనేక ప్రయోజనా లను అందచేస్తున్నందున ఈ సమయంలో ఆకర్షణగానిలిచింది. ఇది పదేళ్ల పాలసీ కాల పరిమితి కలిగిన సింగిల్ ప్రీమియం పాలసీ. ఈ కొత్త ప్లాన్‌ను ఎల్ఐటి ప్రారం భించింది. ఇది క్లోజ్ ఎండెడ్ ప్లాన్, మీరు ఈ ప్లాన్‌లో 10 నుంచి 18 సంవత్సరాల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ ప్లాన్‌ను జూన్ 23 నుంచి సెప్టెంబరు 30 వరకు పొందవచ్చు. ఇది నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్ వ్యక్తిగత పొదుపు ప్లాన్. ఇది జీవిత బీమా సింగిల్- ప్రీమియం పాలసీ. ఇది పాలసీ వ్యవధిలో పొదుపులు, రక్షణ కలయికను అందిస్తుంది. లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం, ఈ పాలసీ రూ.1000 హామీ మొత్తంపై రూ.75 వరకు అదనపు హామీని ఇస్తుంది. పాలసీదారు సెక్షన్ 80-సి కింద పన్ను మినహాయింపు పొందవచ్చు. అంటే పాలసీని కొనుగోలు చేసిన బీమాదారుడు రూ.1.5 లక్షల వరకు తగ్గింపు పొంద వచ్చు. ఎల్ఐసి ధన్ వృద్ధి పాలసీకి కనీసం హామీ మొత్తం రూ.1.25 లక్షలు. దీని తర్వాత రూ.5వేల వరకు పెంచుకునే వెసులుబాటు ఉంది. అయితేఇది సింగిల్ ప్రీమియం పాలసీ. పాలసీకి డెత్ బెనిఫిట్‌తో పాటు మెచ్యూరిటీ సమ యానికి గ్యారంటీతో కూడిన రాబడి అందుకోవచ్చు. వ్యక్తి మరణిస్తే, ఎల్ఐసి రెండు ఆప్షన్‌లను ఇస్తుంది. ఇందులో మొదటి ఎంపికలో పాలసీదారులు హామీ మొత్తం కంటే 1.25 రెట్లు లేదా రెండవ ఎంపికకు 10రెట్లు పొందుతారు. కనీసం 90రోజుల నుంచి ఎనిమిదేళ్ల వయస్సు గల వ్యక్తులు ధన్‌వృద్ధి పథకం తీసుకోవ డానికి అర్హులు. 32 యేళ్ల నుంచి 60 యేళ్ల వయస్సు గలవారు ఈపాలసీని తీసు కోవచ్చు. ఈపాలసీ పెట్టుబడి దారులు పాలసీ తీసుకున్న 3నెలలతర్వాత కూడా లోన్ సదుపాయాన్ని పొందవచ్చు.

## ట్విట్టర్‌లో డైరెక్ట్ మెసేజ్‌లపై పరిమితి!

**శాన్‌ఫ్రాన్సిస్కో, జులై 23:** సోషల్ మీడియా దిగ్గజం ట్విట్టర్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ట్విట్టర్ బ్లూటిక్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోని వారికి డైరెక్ట్ మెసేజ్ (డిఎం)ల విషయంలో పరిమితి విధించనున్నట్లు కంపెనీ ట్విట్టర్‌లో పేర్కొంది. బ్లూటిక్ కలిగిన యూజర్లకు మాత్రం ఎలాంటి పరిమితి లేదు. కానీ బ్లూటిక్ తీసుకోని వారు పరిమిత సంఖ్యలో డైరెక్ట్ మెసేజ్‌లను పంపే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. స్పామ్ మెసేజ్‌లను తగ్గించే చర్యలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రోజు వారి మెసేజ్ లిమిట్‌లు ఎంత వరకు ఉంటాయో కంపెనీ ఇంకా పేర్కొనలేదు. బ్లూటిక్ తీసుకోని వారికి డైరెక్ట్ మెసేజ్‌లలో పరిమితి విధించడం వల్ల వారు కూడా డబ్బులు చెల్లించి బ్లూటిక్ తీసుకుంటారని, దీని వల్ల కంపెనీకి ఆదాయం వస్తుందని భావిస్తుంది. గతంలో వినియోగదారులు ఖాతాకు లాగిన్ అయితే తప్ప వెబ్‌లో ట్వీట్‌లు లేదా కామెంట్స్‌ను చూసే అవకాశం ఇవ్వలేదు. అయితే జులై 5న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.